
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 03-4-2024
సంపుటి : 10 సంచిక : 93
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

హైకోర్టులో ఎన్నికల లబ్దికి యత్నిస్తే ఎలా?

- కాళేశ్వరం అవినీతిపై పిల్స్ విచారణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ లోక్‌సభ ఎన్నికల ప్రచారం తరహాలో వాదనలు వినిపిస్తే ఎలాగని పిటిషనర్లను హైకోర్టు ప్రశ్నించింది. అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ ఎన్నికల వేళ రాజకీయ వాదనలు వినిపించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. విచారణలో ఎన్నికలు ప్రసంగాలు చేయడానికి అనుమతించే ప్రసక్తే లేదంది. ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే తగిన ...6లో

పదేండ్ల పాలన.. వందేండ్ల విధ్వంసం



- ఎన్నికల్లో లబ్ది కోసమే పొలంబాట
- చనిపోయిన రైతుల వివరాలు ఇస్తే ఆదుకుంటాం
- కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం
- జూన్ 9న ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం
- 6న తుక్కుగూడలో జాతీయ కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల : సీఎం రేవంత్‌రెడ్డి

కేసీఆర్ సాధించింది ఇదే

నవతెలంగాణ-కందుకూరు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, జూన్ 9వ తేదీన ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈ నెల 6న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జాన జాతర సభ నిర్వహించనున్నట్టు సీఎం ప్రకటించారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి సభకు సంబంధించిన స్థలాన్ని సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడారు.. ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించే సభలో జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రత్యేకమన్నారు. సోనియమ్మ ...13లో



ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- బీజాపూర్ అడవుల్లో ఎదురుకాల్పులు
- మహిళతో సహా పదిమంది మావోయిస్టులు మృతి

నవతెలంగాణ-చర్ల

బీజాపూర్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. మంగళవారం ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని లెంద్రా గ్రామం అడవిలో ఉదయం 06:00 గంటల నుంచి పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది. డీఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా, సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో బీజాపూర్‌లోని గంగలూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులను గమనించిన మావోయిస్టులు వారిపైకి కాల్పులు జరపగా, ఆత్మరక్షణ కోసం పోలీసులూ కాల్పులు జరిపారు. అనంతరం సంఘటనా స్థలంలో ఒక మహిళా మావోయిస్టుతో సహా మొత్తం 10 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. హతమైన మావోయిస్టుల్లో ఎక్కువ మంది పీఎల్‌జీఏ కంపెనీ రెండో నెంబర్‌కు చెందిన వారిని పోలీసులు ధ్రువీకరించారు. వారిలో ఇద్దరు.. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఘటనల్లో నిందితురాలుగా ఉండి రూ.29 లక్షలు రివార్డ్ గల డీవీసీఎం సజంతి అలియాస్ క్రాంతి, 14 లక్షల రివార్డుతో మావోయిస్టు రఘు అలియాస్ షేర్ సింగ్ ఏసీఎంగా గుర్తించారు. అలాగే ఘటనాస్థలంలో ఒక ఎల్ఎంజీ ఆటోమేటిక్ ఆయుధం, 303 రైఫిల్, 12 బోర్ రైఫిల్స్, పెద్ద మొత్తంలో బీజీఎల్ సెల్స్, లాంచర్లు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, రోజువారీ ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ వెల్లడించారు.

బస్తర్ ప్రాంతంలోని బీజపూర్‌లో మావోయిస్టుల కార్యకలాపాలు అధికంగా ఉంటాయి. ఈ ఏడాది బస్తర్ ప్రాంతంలో ...13లో

బియ్యం సేకరణకు కేంద్రం కోత

తెలుగు రాష్ట్రాల పట్ల వివక్ష



తెలంగాణాలో బియ్యం సేకరణ బాగా పడిపోయింది. 436 లక్షల టన్నులు నుంచి 317 లక్షల టన్నులకి పడిపోయింది. ఒడిశాలో కూడా బియ్యం ఉత్పత్తి బాగా తగ్గింది. గతేడాది 4.42 మిలియన్ టన్నుల సేకరణ జరుగగా, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 3.95 మిలియన్ టన్నులు మాత్రమే సేకరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. కేంద్ర బియ్యం సేకరణ ముగిసేనాటికి ఏపీలో దాదాపు 36 శాతం తగ్గింది. గతేడాది 2.1 మిలియన్ టన్నులు సేకరించగా, ఈ ఏడాది 1.34 మిలియన్ టన్నులకి పడిపోయింది.

- రెండు రాష్ట్రాల్లో తగ్గిన బియ్యం కొనుగోళ్లు
- తెలంగాణలో 28 , ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం తగ్గుదల
- దేశవ్యాప్తంగా ఏడుశాతం



న్యూఢిల్లీ: వాతావరణ అననుకూల పరిస్థితుల రీత్యా బియ్యం ఉత్పత్తి ఏటికేడు తగ్గుతోంది. దేశవ్యాప్తంగా బియ్యం ఉత్పత్తిలోనే వివిధ రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంటే.. పండిన ధాన్యాన్ని సేకరించడంలో కూడా కేంద్రం ఉత్తరాది రాష్ట్రాలకు, దక్షిణాది రాష్ట్రాలకు మధ్య వివక్ష చూపుతోంది. ప్రత్యేకించి తెలంగాణ, ఆంధ్రా రెండు తెలుగు రాష్ట్రాల్లో బియ్యం సేకరణకు కేంద్రం భారీగా కోత విధిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో బియ్యం కొనుగోళ్లలో కూడా భారీ వ్యత్యాసముంది. ఈ ఏడాదిలో తెలంగాణాలో 28 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం మేర కొనుగోలు పడి పోయిందని స్వయానా ఎఫ్‌సీఐ నివేదికే వెల్లడిచింది. తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందనడానికి ఈ నివేదికే సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ ఏడాది బియ్యం సేకరణ విషయాలకొస్తే.. (2023-24 ఖరీఫ్ మార్కెట్ సీజన్ ప్రారంభమైన అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31కి) 454 లక్షల టన్నులు మాత్రమే ...13లో

పంటలు ఎండనివ్వం.. ప్రతి గింజా కొంటాం

- 'పంటల బీమా'కు క్యాబినెట్ ఆమోదం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు నెరవేరుస్తాం
- కేసీఆర్‌వి వేల అబద్ధాలు..
- అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నవతెలంగాణ-ఇల్లందు

గతంలో పంట బీమా ఇన్సూరెన్స్ పథకం ఉండేదని మళ్ళీ ఈ పథకాన్ని పునర్ ప్రవేశపెట్టడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబా బాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జీ, ...13లో

రైతాంగాన్ని ఆదుకోండి

ఎకరాకు రూ.25 వేల పరిహారమివ్వాలి :ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని మాజీ మంత్రులు జి జగదీష్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కె.పి వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మధుసూదనాచారి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎల్పీ ఆఫీస్ కార్యదర్శి రమేశ్‌రెడ్డి తదితరులు కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎన్నడూ పంటలెండిపోలేదనీ, కాంగ్రెస్ అధికారం చేపట్టిన వంద రోజుల్లో నీరు లేక రైతులు తమ పంటలను నష్ట పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ బీఆర్ఎస్, కేసీఆర్‌పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నదే తప్ప రైతులు, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన రైతు బంధు రూ. 15 వేలతో పాటు రూ. 2 లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్, పంట నష్ట పోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 25,000 పరిహారం ఇవ్వాలని కోరారు. కాలువలు, చెరువుల కింద ఉన్న పంటలకు వెంటనే నీటిని విడుదల చేయాలనీ, వ్యవసాయానికి నాణ్యమైన మూడు ఫేజుల విద్యుత్‌ను అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలను అవసరం మేరకు ఏర్పాటు చేసి ప్రతీ గింజను కొనాలని వారు సీఎస్‌కు విజ్ఞప్తి చేశారు.



బీజేపీలో చేరకుంటే నాతో పాటు నలుగురు అరెస్టు

- ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీలో చేరకుంటే తనతో పాటు సౌరభ్ భరద్వాజ్, దుర్గేష్ పాఠక్, రాఘవ్ చద్దాలను అరెస్టు చేసే అవకాశం ఉందని ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషి అన్నారు. ఆమె వ్యాఖ్యలు ఢిల్లీలో సంచలనంగా మారాయి. మంగళవారం నాడిక్కడ ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ నివాసాల్లో త్వరలోనే ఈడీ దాడులు జరుగుతాయని, అనంతరం తమను అదుపులోకి తీసుకుంటారని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను బీజేపీ టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. "అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తరువాత ఆప్ పడిపోతుందని బీజేపీ ఊహించింది. కానీ రాంలీలా మైదాన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలు ...13లో

ఫోన్ ట్యాపింగ్ హార్డ్‌డిస్క్‌లు ధ్వంసం

నాగోల్ మూసీలో కంప్యూటర్ల పరికరాల ముక్కలు రికవరీ

- ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే.. ఫోన్‌ట్యాపింగ్ చేశామన్న భుజంగరావు, తిరుపతన్న
- వారిద్దరి కస్టడీ పూర్తి.. 6 వరకు రిమాండ్
- రాధాకిషన్‌రావు కస్టడీపై నేడు న్యాయమూర్తి నిర్ణయం
- మరో అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావుకు నోటీసులివ్వనున్న స్పెషల్ టీం



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న ఉప ఎన్నికల సమయంలో ప్రభాకర్‌రావు ఇచ్చిన విపక్షాలకు సంబంధించిన ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్టు అంగీకరించారు. ఈ మారు బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి వస్తుందనుకున్నామనీ, కానీ రాకపోవటంతో ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు గతేడాది డిసెంబర్ 4న ఫోన్‌ట్యాపింగ్‌కు ఉపయోగించిన కంప్యూటర్ల హార్డ్‌డిస్క్‌లను ముక్కలు చేసి, వాటిని నాగోల్ వద్ద మూసీ నదిలో పడేశామని భుజంగరావు, తిరుపతన్న ఒప్పుకున్నారు. ఈ మేరకు నాగోల్ మూసీ నది ఒడ్డు నుంచి ఐదు కంప్యూటర్ హార్డ్ డిస్క్ కవర్లను, ఆరు హార్డ్‌డిస్క్ ముక్కలను



తాము స్వాధీనపర్చుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో దర్యాప్తు అధికారులు వివరించారు.

అలాగే, ఎస్ఐబీలోని ప్రణీత్‌రావు ఏర్పర్చుకున్న లాగ్‌రూంలో ధ్వంసం చేసిన కంప్యూటర్ అవశేషాలను ఆ పరిసరాల్లోనే సగం కాలిన డాక్యుమెంట్లను ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించినవి తాము స్వాధీనపర్చుకున్నట్టు కూడా ఇందులో పేర్కొన్నారు. విపక్షాలకు చెందిన ఫోన్ నెంబర్లేగాక పలువురు ప్రయివేటు వ్యాపారులు, ప్రముఖ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు కూడా నరేశ్ అనే ఎస్ఐబీ కానిస్టేబుల్‌ను విచారించగా బయటపెట్టినట్టు ఈ రిపోర్ట్‌లో వివరించారు. తనతో పాటు మరికొందరు కానిస్టేబుళ్లు పైఅధికారుల ఆదేశాల మేరకు ఫోన్‌ట్యాపింగ్ స్పెషల్ టీంలో పని చేసినట్టు నరేశ్ తెలిపాడు. అలాగే, ఈ టీంలో వరంగల్ రేంజ్‌కు చెందిన మరొక అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావు కూడా పాల్గొని ఫోన్‌ట్యాపింగ్‌ల వ్యవహారాన్ని ముందుకు నడిపించాడని భుజంగరావు, తిరుపతన్న అధికారులకు వివరించారు. దీంతో, వేణుగోపాల్‌రావుతో పాటు మరికొందరు అధికారులకు విచారణకు హాజరుకావాలని కోరుతూ 41 సీఆర్పీసీ కింద దర్యాప్తు అధికారులు ...5లో



యోగా బాబా ఒప్పుకున్నాడు


తప్పుడు ప్రకటనలిచ్చామని వెల్లడి

- క్షమించమని వేడుకోలు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- కేంద్ర ప్రభుత్వంపైనా విమర్శలు

వివరాలు 13లో

గోస వినేదెవరు..?

సమస్యల్ని పట్టించుకునే నాథుడేడి?



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర ఆరోపణలు, వ్యక్తిగత దూషణలకే పరిమితం
- విమర్శల్లో కానరాని సహేతుకత
- మతం, సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడం పైనే బీజేపీ గురి



ప్రజల సమస్యలను గాలికొదిలేసి .... ఎన్నికలే ఎజెండాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. నిర్దిష్టమైన, సహేతుక విమర్శలను పక్కన పెట్టి ఆయా పార్టీల నేతలు వ్యక్తిగత దూషణలకే పరిమితమవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాలు, నిధులు, ప్రాజెక్టులకు జాతీయ హోదా, విభజన హామీల విషయంలో కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న వివక్షతను రెండు పార్టీలు ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లలేక పోయాయి. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కీచులాడుకుంటుంటే.. మతాన్ని, భావోద్వేగాలను, సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి బీజేపీ బలపడేందకు ప్రయత్నిస్తోంది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మధ్య నెలకొన్న వైరం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. చేసిన పనులు, చేస్తున్న పనులు, చేయాల్సిన పనుల గురించి కాకుండా వ్యక్తిగత విమర్శలకు ఆ రెండు పార్టీల నేతలు పదును పెడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లీడర్ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సూటిపోటి మాటలు, ఘాటైన విమర్శల నేపథ్యంలో ఉద్వేగ భరితమైన వాతావరణం నెలకొంది. కొందరైతే ఏకంగా బూతుపురాణం అందుకుంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పీసీసీ అధ్యక్షులు కూడా అయిన సీఎం రేవంత్ రెడ్డిలు ఒకరి పై ఒకరు మాటలతో దాడి చేసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అని వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. రెండు పార్టీలకు చెందిన ప్రధాన నాయకులే పదునైన పరుష ...13లో

దశాబ్దకాలంలో దిగజారాయ్



కార్మికుల నిజ వేతనాల దుస్థితి

- ఐఎల్‌వో, ఐహెచ్‌డీ సంయుక్త నివేదిక

న్యూఢిల్లీ : దశాబ్దకాలంలో సాధారణ జీతం పొందే కార్మికుల నెలవారీ నిజ వేతనాలు ప్రతి ఏడాది ఒక శాతం మేర తగ్గుతున్నాయి. 2022 వరకు ఇదే పరిస్థితి కొనసాగినట్లు ఓ సర్వే తెలిపింది. నాణ్యమైన ఉపాధి అవకాశాలు లేకపోవడం, మహమ్మారి ప్రతికూల ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడినట్టు ఆ సర్వే వెల్లడించింది. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ)లు సంయుక్తం గా ఈ నివేదికను రూపొందించాయి.

సాధారణ వేతన కార్మికుని సగటు నెలవారీ నిజ వేతనం 2012లో రూ.12,100గా ఉండగా, 2022 నాటికి రూ.10,925కి పడిపోయింది. ప్రభుత్వం నుండి సేకరించిన అధికారిక సమాచారాన్ని విశ్లేషించి ఐఎల్‌వో ఈ నివేదికను రూపొందించింది.

గత నెలలో విడుదల చేసిన ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో కన్నా పట్టణ ప్రాంతాల్లో నిజ వేతనాలు వేగంగా పడిపోయాయని, 2012లో రూ.13,616గా ఉండగా 2022లో రూ.12,616కి పడిపోయాయి. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.8,623 నుంచి రూ.8,966కి పెరిగాయి.



సాధారణ వేతనం లేదా జీతం పొందే కార్మికులు అంటే ఎక్కువ కాలం కొనసాగే కార్మికులు. వీరికి నెలవారీ లేదా వారానికి జీతాలు లేదా వేతనాలు చెల్లించవచ్చు. ఈ కేటగిరీ కింద ఆశావర్కర్లు, ఇంటి పనివారు, గార్డ్స్, ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేసే కార్మికులు ఉంటారు.

ప్రభుత్వ ఉద్యోగులు సాధారణ కార్మికులలో చాలా తక్కువ నిష్పత్తిలో ఉన్నారని, వారి జీతాలు పెరిగినప్పటికీ వారి నిజ వేతనాలలో స్తబ్దతను ఎదుర్కొంటున్నది మాత్రం అధికంగా ప్రైవేట్ రంగ ఉద్యోగులేనని ఐహెచ్‌డీ డైరెక్టర్ ...13లో

కేబుల్ బ్రిడ్జి వేసి అభివృద్ధి అంటున్నారు

- దానం నాగేందర్‌ను గెలిపించుకుంటాం
- కిషన్ రెడ్డి ఏనాడూ సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ సీఎం కేసీఆర్ కేబుల్ బ్రిడ్జి వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నారని మంత్రి, కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో సికింద్రాబాద్ నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించే విధంగా ముందుకు సాగుతున్నామన్నారు. తుక్కుగూడ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించామని, 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉందని.. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ కుటుంబ పాలనకు కాంగ్రెస్ చరమగీతం పాడిందన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా సికింద్రాబాద్‌ను ఏనాడూ పట్టించుకోలేదని, అభివృద్ధి పనులు పక్కనపెట్టి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తామని.. రాష్ట్రంలో మొత్తం కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.40వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. హరీశ్‌రావు మాటలకు అర్థం లేదని.. కేటీఆర్ అంటే కల్వకుంట్ల ట్యాపింగ్ రావు అని ఎద్దేవా చేశారు. వాళ్లది ట్యాపింగ్ ఫ్యామిలీ అని విమర్శించారు. కేసీఆర్ చేసిన పాపాల వల్లే వర్షాలు పడలేదని వ్యాఖ్యానించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరి సహకారంతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తుక్కుగూడ సభను విజయవంతం చేయాలన్న లక్ష్యంతో సమావేశమయ్యామని తెలిపారు.

పెండింగ్ పాల బిల్లులు చెల్లించండి

- సీఎంకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాల ఉత్పత్తి సహకార సంఘాల పెండింగ్ బకాయిలు రూ.80 కోట్లను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారంనాడాయన బహిరంగ లేఖ రాసారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు బిల్లులు చెల్లించేవారమనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.80 కోట్ల విలువైన 45 రోజుల పాల బిల్లులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. పాడి రైతులు అప్పులు చేసి పశువుల్ని కొనుగోలు చేశారనీ, బ్యాంకు కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

శ్రామిక రాజ్య స్థాపనే సర్వాయి పాపన్నకు నివాళి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ



నవతెలంగాణ - ముషీరాబాద్

శ్రామిక రాజ్య స్థాపనే సర్వాయి పాపన్నకు నివాళి అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సభను మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి రమణ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల రాజ్యస్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. శ్రామిక రాజ్య స్థాపన లక్ష్యంగా పని చేసిన యోధుడని కొనియాడారు. పెద్దల నుంచి తీసుకుని పేదలకు పంచిన మహనీయుడని.. ఆయన ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. నేడు కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న ధనవంతులు, కోటీశ్వరులు రాజ్యం ఏలుతున్నారని, అవినీతి, అక్రమాలు పెరిగిపోయి రాజకీయ నాయకులు కలుషితమవుతున్నారని తెలిపారు. అలాంటి వారిని ఛీ కొట్టాల్సిన రాజకీయ పార్టీలు అక్కున చేర్చుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలు మారుతున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. "పోరాడే వాడే పరిపాలనకు అర్హుడు" అని పోరాడి నిరూపించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని చెప్పారు. సకలజన సైన్యాన్ని కలుపుకొని శ్రామిక రాజ్యం కోసం పోరుసల్పి వీర మరణం పొందారని.. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్, టీపీఎస్‌కే రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి.రాములు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, స్వాతంత్ర్య సమరయోధుల సంఘం సీనియర్ నాయకులు అబ్బగాని భిక్షం, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, ఎం.కృష్ణ స్వామి, ప్రభాకర్, పొన్నం రాజయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గతేడాది రైల్వే లైన్ల ప్రగతి ఇదీ...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రైల్వే లైన్ల నిర్మాణంలో అత్యధిక పురోగతి సాధించినట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జోన్ పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో 39 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ల నిర్మాణం, 54 కి.మీ.గేజ్ మార్పిడి, 133 కి.మీ., రెండవ రైల్వే లైన్, 190.కి.మీ., మూడవ రైల్వే లైన్ పనులు పూర్తి చేశామని తెలిపారు. రైలు వ్యవస్థను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో దక్షిణ మధ్య రైల్వే నిబద్ధతతో వ్యవహరిస్తుందన్నారు.

కేరళ మంత్రి సాజి చెరియన్‌కి తప్పిన ప్రమాదం

అలప్పుజ : కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి సాజి చెరియన్ కారు ప్రమాదానికి గురైంది. మంగళవారం ఉదయం అలప్పుజ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మంత్రి ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారు. మంత్రి సాజి చెరియన్ కాయంకులం నుండి అలప్పుజ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని కాయంకులం పోలీస్ స్టేషన్ అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉండేదెవరో..? పోయేదెవరో...?

- అంతుచిక్కని బీఆర్ఎస్ నేతల అంతరంగం
- అసెంబ్లీ ఫలితాల తర్వాత ముఖం చాటేసిన సీనియర్లు
- పార్టీ వైపే చూడని కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు
- గోడ దూకేందుకు రెడీగా ఉన్న గ్రేటర్ ఎమ్మెల్యేలు
- వారిలో నలుగురు కాంగ్రెస్‌కు, ఒకరు బీజేపీకి?
- తాజాగా చర్చనీయాంశమైన భద్రాచలం ఎమ్మెల్యే వ్యవహారం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఒకరిని బుజ్జగించే సరికి...నలుగురు జారుకుంటున్న దుస్థితి...' ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను వెంటాడుతున్న సమస్య ఇది. ఉద్యమ సమయంలోనూ, అటు తర్వాత పదేండ్ల ఏలుబడిలో గులాబీ బాస్ కేసీఆర్ వేసిన ఎత్తుగడలు, పన్నిన వ్యూహాలు ఇప్పుడు పని చేయటం లేదనే వాదనలు వినబడుతున్నాయి. ఆ జిల్లా, ఈ జిల్లా అనే తేడా లేకుండా నేతలందరూ బీఆర్ఎస్‌కు బై..బై...చెబుతుండటంతో పార్టీలో ఎవరుంటారో..? ఎవరు పోతారో...? తెలియని అయోమయం నెలకొందని మొదటి నుంచి ఉద్యమ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాయకులు వాపోతున్నారు. గతంలో టిక్కెట్ ఇవ్వకపోతేనో లేక తనకు నచ్చిన వారికి, పార్టీలోని ప్రత్యర్థులకు టిక్కెట్ ఇస్తేనో అలగటం, కార్యక్రమాలకు రాకుండా ఉండటం లేదంటే రాజీనామా చేయటం లాంటి నిరసన కార్యక్రమాలు లీడర్ల నుంచి ఎదురయ్యేవి. ప్రతీ పార్టీలోనూ ఇవి సహజం. కానీ ఇందుకు భిన్నంగా ఇప్పుడు కారు పార్టీలో ప్రజా ప్రతినిధిగా గెలిచినా, టిక్కెట్ ఇచ్చినా ఉండని పరిస్థితి. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉదంతాలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలు. మరోవైపు మొన్నటిదాకా ప్రగతి భవన్ చుట్టూ ప్రదక్షిణలు చేసిన సీనియర్లలో చాలా మంది ఇప్పుడు పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవటం గమనార్హం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేషన్ చైర్మెన్లుగా ఉన్న వారిలో అత్యధిక మంది ఇప్పుడు పార్టీకి ముఖం చాటేస్తున్న పరిస్థితి నెలకొంది. వీరిలో పలువురు ఇప్పటికే అధికార కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారని వినికిడి.

రంజిత్‌రెడ్డి, కడియం ఉదంతాలతో అప్రమత్తమైన కేసీఆర్... క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యాన్ని పోగొట్టి, వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు 'ఎండిపోయిన పొలాల' బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా జనంలోకి వెళ్లేందుకు, పనిలో పనిగా లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని కూడా షురూ చేసేందుకు ఆయన నిర్ణయించుకుని, దాన్ని అమలు చేస్తున్నారు. అయినా నాయకులు, ప్రజా ప్రతినిధుల గోడ దూకుడుకు ఆయన అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీకి అత్యధిక స్థానాలు కట్టబెట్టింది గ్రేటర్ హైదరాబాదే. కానీ ఇప్పుడదే గ్రేటర్ నేతలు బీఆర్ఎస్‌కు తీవ్ర నష్టం చేకూర్చబోతున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే హస్తం గూటికి చేరి, సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తుండగా, అదే దారిలో మరికొందరు ఎమ్మెల్యేలు గోడ దూకేందుకు రెడీ అయినట్టు తెలిసింది.

అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం...మాజీ మంత్రి, సీనియర్ నేత అయిన తలసాని శ్రీనివాస యాదవ్ బీజేపీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అంతా ఓకే అయితే ఆయన త్వరలోనే కాషాయ కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. ఇక అంబర్‌పేట, ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి... అధికార కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్టు సమాచారం. వీరు ఎప్పుడైనా పార్టీ మారే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ నేతలే చెబుతుండటం గమనార్హం.

మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడైన భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తాజాగా మహబూబాబాద్ లోక్‌సభ స్థానంపై కాంగ్రెస్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొనటం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఎమ్మెల్యే...అధికార పార్టీకి చెందిన సమావేశంలో పాల్గొనటం, దాంతో ఆగకుండా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించటంతో ఆయన కూడా అతి తొందరలోనే 'కారు దిగనున్నారనే' వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కార్యకర్తలు, నాయకుల గోడ దూకుళ్లను ఆపేందుకు ఎలాంటి వ్యూహాలు రచిస్తారో వేచి చూడాలి.



ఉర్దూ అకాడమి కాంట్రాక్టు ఉద్యోగుల అవస్థ

- ఏడు నెలలుగా జీతాల్లేక ఇబ్బంది
- ప్రభుత్వం కనికరం చూపాలంటూ వేడుకోలు
- రంజాన్ పండుగలోపు ఇవ్వాలంటూ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం ఏడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. దీంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రతినెలా జీతాలు రాకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ కోసం అప్పులపాలవుతున్నారు. ఇంటి అద్దె, ఖర్చులు, వైద్యం కోసం, మందులు, పిల్లల ఫీజులు, నిత్యావసర వస్తువుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కనికరం చూపలేదనీ, బడ్జెట్ లేదంటూ సమాధానం చెప్పేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ కంప్యూటర్ సెంటర్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 142 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారు 15 నుంచి 30 ఏండ్లుగా పనిచేస్తున్నారు. వారికి రూ.ఐదు వేల నుంచి రూ.8,500 చాలీచాలని జీతం మాత్రమే వస్తున్నది. అవి కూడా ప్రతినెలా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 11న రంజాన్ పండుగ ఉన్నది. ఇంకా ఎనిమిది రోజులే సమయమున్నది. కుటుంబ అవసరాలు, బట్టలు, నిత్యావసర వస్తువులు కొనేందుకు డబ్బుల్లేవని ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో కనీస వేతనాలు ఇవ్వకుండా అన్యాయం చేశారంటూ విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది : అసోసియేషన్

కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందంటూ తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమి కంప్యూటర్ కం లైబ్రరీస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అఫ్సాన్ అబ్రార్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఖీల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రభుత్వంలో అయినా తమ బతుకులు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పూర్తి నమ్మకంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు మొత్తం రంజాన్ పండుగలోపు అందరికీ చెల్లించాలని కోరారు. వారి కుటుంబాల్లో సంతోషం నింపాలని తెలిపారు. కనీస వేతనాలను అమలతు చేయాలని సూచించారు.

కాంగ్రెస్ తలుపులు బార్లా తెరుస్తాం

- పాలకుర్తిలో బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తాం
- ఊరూరా కాంగ్రెస్ కండువాలు కప్పుతాం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరంగల్‌లో కాంగ్రెస్ తలుపులు బార్లా తెరుస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పారు. పాలకుర్తిలో బీఆర్ఎస్‌ను ఖాళీ చేయిస్తామన్నారు. ఊరూరా కాంగ్రెస్ కండువాలు కప్పడాన్ని పండుగలా నిర్వహిస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు వెయ్యి మంది ఎర్రబెల్లి అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. పాత వాళ్లు ఎవరు అనవసరంగా ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు. 'మీరు పడిన కష్టం మాకు తెలుసు.మీ వెంట మేము ఉంటాం. పార్టీ కోసం కష్టపడండి. ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి లక్ష మెజార్టీ అందించాలి' అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా నుంచి ఇండియాకు వచ్చినప్పుడు

కేటీఆర్ ఆస్తులెన్ని?

- ఇప్పుడు మీ సంపద ఎంత..? దీనిపై చర్చకు సిద్ధమా.? : కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అమెరికా నుంచి ఇండియకొచ్చినప్పుడు మీ ఆస్తులెన్నీ..? దానిపై చర్చకు సిద్ధం..మీరు చర్చకు సిద్ధమా? సవాల్ స్వీకరిస్తావా? అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. మహబూబ్ నగర్ తెలంగాణ ఉద్యమం కంటే ముందు మీ ఆస్తులెన్ని, ప్రస్తుత ఆస్తులెన్ని? కేటీఆర్ లీగల్‌గా ఫైట్ చేద్దామా? అని సవాల్ విసిరారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టెలిగ్రాఫ్ యాక్టు ప్రకారం ఫోన్ ట్యాపింగ్ చేయడం దేశ ద్రోహం అన్నారు.

మీ ప్రవర్తన వల్ల రాష్ట్ర పరువు పోయిందని విమర్శించారు. కేటీఆర్ మీకు పరువుందా? పరువు నష్ట దావా వేసే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు రాజరిక దర్బారును తలపిస్తున్నాయని విమర్శించారు. ఆ దర్బార్ మాటలు విని తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టినా వారికి సిగ్గు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ రూపంలో ప్రయివేటు సైన్యాన్ని కేసీఆర్ పెంచి పోషించారని విమర్శించారు. ఆ సైన్యంతోనే ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఎద్దేవా చేశారు. ఆ సైన్యమే ఒక్కొక్కటిగా బయట పెడుతున్నా...కేటీఆర్ ఇంకా ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని విమర్శించారు.

బక్క జడ్సన్‌పై కాంగ్రెస్ వేటు


- ఆరేండ్లపాటు పార్టీ నుంచి బహిష్కరణ: టీపీసీసీ క్రమశిక్షణ విభాగం చైర్మెన్ చిన్నారెడ్డి ప్రకటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్‌పై కాంగ్రెస్ వేటు వేసింది. ఆరేండ్లపాటు ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది.

టీపీసీసీ క్రమశిక్షణ విభాగం చైర్మెన్ జి చిన్నారెడ్డి ఈమేరకు మంగళవారం ఒక ప్రకటనవిడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందు వల్ల నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల ఆయనకు నోటీసు జారీ చేశామనీ, ఆ నోటీసుకు ఆయన చెప్పిన సమాధానాలపై క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందలేదని పేర్కొన్నారు. అందుకే ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించామని తెలిపారు.

మన దేశం బానిసత్వ మనస్తత్వాన్ని కలిగి ఉన్నదని, ఇప్పటికీ విదేశీ రేటింగుల పైనే ఆధారపడుతున్నామని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఇటీవల ఓ బడా మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో చెప్పుకొచ్చారు. దేశంలో నిరుద్యోగంపై ఢిల్లీకి చెందిన స్వతంత్ర సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ) ఇచ్చిన నివేదిక ఆయన వ్యాఖ్యకు కారణమై ఉండొచ్చు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే ఐహెచ్‌డీ కూడా దేశ ప్రాధాన్యత కలిగిన పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహిస్తోంది. దీనికి ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ ఆర్థిక సాయం అందించింది. అయినప్పటికీ భారత ప్రభుత్వం అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని భారతీయులే ఈ నివేదికను రూపొందించారు. నివేదిక రూపకర్తలు ఈ రంగంలో నిపుణులు, నిష్ణాతులు. కాబట్టి దాని విశ్వసనీయతను ప్రశ్నించలేము. అయినా ఈ విషయాన్ని విస్మరించిన కేంద్ర మంత్రి రేటింగ్స్‌పై అక్కసు వెళ్లగక్కారు.



అంతా మాయా...!

ఉద్యోగ కల్పనపై సర్కారు కాకి లెక్కలు

పాత ఉద్యోగులనూ కలిపేసి గొప్పలు • కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఉద్యోగులేనట

తుమ్మితే ఊడే ఉద్యోగాలు చేస్తున్న వారు సైతం...

వ్యవసాయంలో ఉపాధి పొందుతున్న వారినీ చేర్చారు

న్యూఢిల్లీ : దేశంలో ఉద్యోగ సంక్షోభం ఏమీ లేదని కేంద్ర మంత్రితో పాటు ప్రభుత్వానికి వంత పాడే నిపుణులు చెబుతుంటారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ గణాంకాల కార్యాలయం ప్రచురించిన ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) సమాచారాన్ని వారు ఉటంకిస్తున్నారు. దేశంలో ఈపీఎఫ్ఓ రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయని ఆ నివేదిక చెబుతోంది. అంటే కొత్తగా ఉద్యోగాలు పొందే వారి సంఖ్య పెరుగుతోందని దాని అర్థం. ఈపీఎఫ్ఓలో 6.4 కోట్ల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఠాకూర్ చెప్పారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా పలు దేశాల జనాభా కంటే ఈ సంఖ్య ఎక్కువేనని ఆయన గొప్పలు పోయారు.

నాలుగేండ్లలో 2.58 కోట్ల మందికే ఉపాధి

2019-20, 2022-23 మధ్యకాలంలో కొత్తగా 5.2 కోట్ల మంది ఉద్యోగాలు పొందారని ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐ, జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పీఎస్) వద్ద ఉన్న సమాచారం చెబుతోంది. అయితే ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదు. అసలు ఈపీఎఫ్ఓ గణాంకాలే తప్పుల తడకలు. ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసీ, ఎన్‌పీఎస్ వద్ద ఉన్న పేరోల్ సమాచారాన్ని ప్రభుత్వం 2018 నుండి విడుదల చేస్తోంది. ఈపీఎఫ్ఓ వద్ద ఉన్న సమాచారం ప్రకారం 2019-2023 మధ్యకాలంలో కొత్తగా 4.86 కోట్ల మంది చందాదారులు (ఉద్యోగులు) తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వాస్తవంగా ఈ నాలుగు సంవత్సరాలలో నికర నూతన పేరోల్ సమాచారం (తొలి ఉద్యోగం/తాజా ఉద్యోగం)తో పోలిస్తే కొత్తగా ఉద్యోగాలు పొందింది 2.27 కోట్ల మందే.

ఇక ఎన్‌పీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని పరిశీలిద్దాం. దీని ప్రకారం 2022-23లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కొత్తగా ఉద్యోగాలు పొందింది 8.24 లక్షల మంది. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌పీఎస్‌లో 31 లక్షల మంది చేరారు. ఈపీఎఫ్ఓ, ఎన్‌పీఎస్...ఈ రెండు సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని కలిపినప్పటికీ గత నాలుగు సంవత్సరాలలో కొత్తగా ఉద్యోగాలు పొందింది 2.58 కోట్ల మందే. ప్రభుత్వం మాత్రం ఈ సంస్థల సమా చారాన్నే ఉటంకిస్తూ 5.2 కోట్ల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పుకుంటోంది. మరి ప్రభుత్వం వాస్త వాలను కప్పిపుచ్చి ఎందుకు అతిగా చెప్పుకుంటోంది?

కాంట్రాక్ట్ కార్మికులనూ చేర్చి...

ఈపీఎస్ఓ సమాచారాన్ని నిశితంగా పరిశీలిస్తే 2019-23 సంవత్సరాల మధ్య నికరంగా ఈపీఎఫ్‌లో చేరిన కొత్త సభ్యుల సంఖ్య 4.86 కోట్లు. కానీ సవరణల అనంతరం వాస్తవంగా ఈపీఎఫ్‌లో చేరిన వారు 2.27 కోట్ల మందే. ఈ నూతన ఉద్యోగాల సృష్టిపై చేస్తున్న వాదనలు కూడా తప్పుల తడకలే. ఎందుకంటే కొత్తగా ఉద్యోగాలలో చేరే వారిలో అత్యధికులు కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులే. ఈపీఎఫ్ఓ సభ్యులకు వర్తించే సౌకర్యాలు కాంట్రాక్ట్ లేదా క్యాజువల్ కార్మికులకు కూడా వర్తింపజే యడంతో భవిష్య నిధి సంస్థ సభ్యుల సంఖ్య పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 20 దాటితే వారంతా ఈపీఎఫ్ఓలో చేరాల్సి ఉంటుంది. ఆ విధంగా కూడా సభ్యుల సంఖ్య పెరుగుతుంది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే కొత్తగా ఉద్యోగాల కల్పన ఏమీ జరగలేదు.

నిబంధనలు సరళతరం చేయడంతో...

పేరోల్ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ఉద్యోగాలు కల్పించామని చెప్పుకోవడం సరికాదు. అసలు అది ఉద్యోగుల జాబితా కాదు. ఈపీఎఫ్ఓలో సభ్యుడుగా చేరడం చాలా తేలిక. ఇటీవలే దీనికి సంబంధించిన నిబంధనలను సడలించారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. వీటిని ఉచితంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు. ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లాల్సిన పనే లేదు. ఈ కారణంగా కొత్త రిజిస్ట్రేషన్లు పెరిగాయి. అదీకాక ఉద్యోగి ఒక సంస్థ నుండి మరో సంస్థకు మారినప్పటికీ ఎన్‌రోల్‌మెంట్ నెంబరు అదే ఉంటుంది. ఈపీఎఫ్ఓ సభ్యులు ఉద్యోగాలు మారేటప్పుడు పాత పీఎఫ్ ఖాతాలోని నిధులను ప్రస్తుత ఖాతాలో కలుపుకోవచ్చు. ఇలాంటి చర్యల కారణంగా ఈపీఎఫ్ఓ సభ్యులుగా చేరే వారి సంఖ్య పెరుగుతోందే తప్ప కొత్తగా ఉద్యోగాలు వచ్చినందుకు కాదు.

అసంఘటితర రంగంలో ఉద్యోగులను కూడా...

ఏదేమైనా నాలుగు సంవత్సరాలలో 5.2 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించామని ప్రభుత్వం చేస్తున్న వాదనలో ఎంత మాత్రం వాస్తవం లేదు. ఎందుకంటే ఇందులో తిరిగి ఉద్యోగంలో చేరిన వారు, తిరిగి ఈపీఎఫ్‌లో సభ్యత్వం తీసుకున్న వారు కూడా ఉన్నారు. ఒకవేళ 2.27 కోట్ల మందికి నికరంగా ఉద్యోగాలు ఇచ్చారని అనుకున్నా ఆ సంఖ్య కూడా తప్పే. ఎందుకంటే అప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారు నిబంధనల మేరకు ఈపీఎఫ్ సభ్యులుగా చేరి ఉండవచ్చు. అదీకాక 90శాతం మంది కార్మికులు, ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారే. వారి ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే వారికి ఉద్యోగ భద్రత అనేదే ఉండదు. అలాంటప్పుడు వారిని కూడా ఉద్యోగులుగా పరిగణించడం సబబు కాదు కదా!.

వీరు కూడా ఉద్యోగులేనట

జీతం భత్యం ఏమీ లేకుండా కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ పనిచేస్తున్న వారిని కూడా ఉద్యోగులుగా ఎన్ఎస్ఓ పరిగణిస్తోంది. ప్రపంచంలోని సుమారు 100 దేశాలు ఇలాంటి వారిని ఉద్యోగులుగా చూడడం లేదు. అయినప్పటికీ ఎన్ఎస్ఓ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఎన్ఎస్ఓ లెక్కల ప్రకారం గత ఆరు సంవత్సరాల కాలంలో ఇలాంటి వారి సంఖ్య ఐదు కోట్లు పెరిగింది. ఇలా ఎలాంటి ప్రతిఫలం పొందకుండా కుటుంబానికి సాయపడుతున్న వారిని ఉద్యోగులుగా చూపుతూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. ఇక దారుణమైన విషయమేమంటే కోవిడ్ కారణంగా 2019-20, 2022-23 మధ్యకాలంలో ఆరు కోట్ల మంది ప్రజలు పట్టణాలు, నగరాలను వీడి పల్లె బాట పట్టి వ్యవసాయ రంగంలో ఉపాధి పొందారు. వ్యవసాయ రంగంలో చేరిన వారి సంఖ్య పెరగడంతో స్వయం ఉపాధి పొందిన వారి వాటా కూడా ఇదే కాలంలో 53 శాతం నుంచి 58 శాతానికి పెరిగింది. మహిళలు కూడా ఎలాంటి వేతనం పొందకుండా తమ కుటుంబాలకు వ్యవసాయంలో సాయపడ్డారు. వీరందరికీ తానే కొత్తగా ఉద్యోగాలు కల్పించానని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది.

పాత ఉద్యోగులనూ కలిపేసి...

ఇక్కడ మరో విషయాన్ని కూడా గమనించాలి. 20 మంది కంటే తక్కువ ఉద్యోగులు ఉన్న సంస్థ ఈపీఎఫ్ఓ పరిధిలోకి రాదు. ఆ సంఖ్య 20కి చేరితే చాలు...వారందరూ భవిష్య నిధి సంస్థ సభ్యులు అవుతారు. అంటే 19 మంది ఉద్యోగులు ఉన్న సంస్థలో పనిచేసే వారు ఈపీఎఫ్ చందాదారులు కాలేరు. ఆ సంఖ్య 20కి చేరితే వారంతా ఈపీఎఫ్ సభ్యులు అవుతారు. కొత్తగా ఉద్యోగంలో చేరింది ఒకరే అయినా ఆ 20 మందినీ కొత్త ఉద్యోగులుగా ప్రభుత్వం పరిగణిస్తోంది. ఎన్‌పీఎస్ లెక్కల్లో కూడా ఇదే తర్కం కన్పిస్తుంది. ఇప్పటికే ఉద్యోగులుగా ఉన్న వారు ఎన్‌పీఎస్‌లో చేరవచ్చు. వారిని కూడా కొత్త ఉద్యోగులుగా చెప్పుకుంటే ఎలా?

ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ లేనట్టే!

- విద్యాశాఖ స్పష్టీకరణ
- కొన్ని అంశాలపై ఎన్‌సీటీఈ వివరణ కోరిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంటూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించే అవకాశం లేదు. ఇదే విషయాన్ని ఉపాధ్యాయులు, ఆయా సంఘాలకు విద్యాశాఖ అధికారులు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఉపాధ్యాయ అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న టెట్‌లోనే ఉపాధ్యాయులు కూడా రాయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1.04 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో నాలుగు వేల మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (జీహెచ్‌ఎం) ఉన్నారు. మిగిలిన లక్షలో సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణులయ్యారు. ఇంకా 70 వేల మంది ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత కాలేదు. పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) స్పష్టం చేసింది. దీంతో వారు టెట్ ఉత్తీర్ణత కావాల్సి ఉన్నది. గతంలో విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్లలో 2010, ఆగస్టు 23కు ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ నిబంధనను విద్యాశాఖ తొలగించింది. అయితే ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ఎవరు ఏ పేపర్ రాయాలో కొంత అస్పష్టత ఉన్నది. దీంతో వారు గందరగోళానికి గురవుతున్నారు. జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ), విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) 2009 ప్రకారం ఒక స్థాయి నుంచి మరో స్థాయికి పదోన్నతి పొందా లంటే ఆ స్థాయికి సంబంధించిన పూర్తి అర్హతలు కలిగి ఉండాలని అవి పేర్కొన్నాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందే ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత కావాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకే టెట్ అవసరమని ఎన్‌సీటీఈ స్పష్టం చేసింది. దీంతో ఉపాధ్యాయుల్లో కొన్ని సందేహాలున్నాయి. వాటిని నివృత్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులకు ఇటీవలే విన తిపత్రం సమర్పి ంచారు. ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు (పీఎస్‌హెచ్‌ఎం (ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం)) పోస్టులు రెండూ ఒకే స్థాయికి చెందినవి. 2010, ఆగస్టు 23కు ముందే ఎస్జీటీగా నియామకమైన ఉపాధ్యాయులు పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతి పొందాలంటే టెట్ పేపర్-1 ఉత్తీర్ణత కావాలా? వద్దా? స్పష్టత ఇవ్వా లని కోరుతున్నారు. స్కూల్ అసిస్టెంట్లు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధిస్తారు. ఆర్టీఈ చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధించే టీచర్లకే టెట్ అవసరం. తొమ్మిది, పది తరగతులకు టెట్ నిబంధన వర్తించదు. దీంతో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు జీహెచ్‌ఎం పదోన్నతి కోసం టెట్ పేపర్-2 ఉత్తీర్ణత కావాల్సిన అవసరం లేదు. దీనిపైనా స్పష్టత కావాలంటున్నారు. భాషా పండితులు (ఎల్పీలు) ప్రాథమికోన్నత (6,7,8 తరగతులు) పాఠశాలల్లో నియమించబడ్డారు. వారికి స్కూల్ అసిస్టెంట్ (భాషలు)గా ఉన్నత పాఠశాల స్థాయికి పదోన్నతి కావాలంటే ఆర్టీఈ చట్టం ప్రకారం టెట్ నిబంధన వర్తించదు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కోసం టెట్ పేపర్-2 ఉత్తీర్ణత కావాల్సిన అవసరం లేదు. దీనిపై స్పష్టత ఇవ్వాలంటున్నారు. ఉపాధ్యాయులు అడిగిన పలు అంశాలపై ఎన్‌సీటీఈని వివరణకోసం విద్యాశాఖ అధికారులు నెలరోజుల క్రితమే లేఖ రాశారు. ఇప్పటి వరకు అందుకు సంబంధించి ఎలాంటి వివరణ అక్కడి నుంచి రాలేదు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.ఎన్‌సీటీఈ అధికారులను కూడా కలిసి టెట్‌కు సంబం ధించిన పలు అంశాలపై వివరణల గురించి అడిగే అవకాశ మున్నట్టు తెలిసింది. ఆ తర్వాతే ఉపాధ్యాయులకు స్పష్టత రానుంది.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ

- దమ్మీ అభ్యర్థిని పెట్టిన కాంగ్రెస్
- రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదు
- ఈటల రాజేందర్ కేంద్రం నుంచి రూపాయి తేలేదు:

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ -శామీర్ పేట

"సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గానికి చేసిందేమీ లేదు.. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కేంద్రం నుంచి రూపాయి తేలేదు.. కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని పోటీలో పెట్టారు. అందువల్ల ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుంది" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలపర్చిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. 25 ఏండ్లుగా రాగిడి లక్ష్మారెడ్డి అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేశారని, కేసీఆర్ గుర్తించి ఆయనకు ఎంపీ టికెట్ ఇచ్చారని చెప్పారు. గతంలో ఈ ప్రాంతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధే లక్ష్మారెడ్డిని గెలిపిస్తుందని చెప్పారు. పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఏం చేసిందో చెప్పి ఈటల రాజేందర్ ఓట్లు అడగాలన్నారు. రుణమాఫీ చేయలేదని ఈటల రాజేందర్ మాట్లాడుతున్నారని.. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే కేసీఆర్ రూ.16 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. తూంకుంట నుంచి జేబీఎస్ వరకు, గుండ్ల పోచంపల్లి నుంచి ప్యారడైస్ వరకు స్కైవే కోసం అనేక సంవత్సరాలుగా బీఆర్ఎస్ కృషి చేసిందని, ఆ ఫలితమే ఇటీవల దానికి ఆర్డర్ కాపీ వచ్చిందని తెలిపారు. అయితే, దానిని తానే సాధించినట్టు సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లక్షా 62,283 మందికి ఉద్యోగాలు ఇచ్చామని.. ఇన్ని ఉద్యోగాలు ఏ రాష్ట్రంలోనూ ఇవ్వలేదని చెప్పారు. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయామన్నారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అసలు మీరు ఎప్పుడు నోటిఫికేషన్ వేశారని ప్రశ్నించారు. మొదటి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న మాట నిలుపుకోవాలని సూచించారు. అలాగే రూ.2 లక్షల రైతు రుణమాఫీ, నెల నెలా మహిళలకు ఇస్తానన్న రూ.2,500 ఏమయ్యాయని ప్రశ్నించారు. రుణమాఫీ అయినవాళ్లు కాంగ్రెస్‌కు ఓటు వెయ్యాలని.. మిగతా వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సూచించారు.మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. దమ్మున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీకి క్యాడర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక ఇండ్లు, ఫంక్షన్ హాళ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి రావాలని.. లేదా మీరు కట్టుకున్న బిల్డింగ్‌లు కూలగొడతామని కాంగ్రెస్ వారు బెదిరిస్తున్నారని తెలిపారు. లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను 25 ఏండ్లుగా చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి కేసీఆర్ తనకు ఎంపీ టికెట్ ఇచ్చారని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ రంగం అభివృద్ధి ఘనత కేటీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలకు వారంటీ లేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మెన్ వెంకటేష్, ఎంపీపీ ఎల్లుభాయిబాబు, జెడ్పీటీసీ అనితలాలయ్య, బీఆర్ఎస్ పార్టీ మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల కన్నారావు అరెస్టు

- భూ కబ్జా కేసులో ఏ1 నిందితుడు
- కొద్దిరోజులుగా పరారీలో
- అదుపులోకి తీసుకున్న

ఆదిభట్ల పోలీసులు

నవతెలంగాణ-ఆదిభట్ల

భూ కబ్జా కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ అన్న కొడుకు కల్వకుంట్ల కన్నారావును ఆదిభట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అతన్ని ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 32లో రెండెకరాల పది గుంటల భూమిని కన్నారావు కబ్జా చేశారని బాధితులు గతంలో ఆదిభట్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కన్నారావుతోపాటు మరో 30 మందిపై కేసు నమోదు చేశారు. గతంలో ఈ కేసులో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఇన్నిరోజులు కన్నారావు పరారీలో ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం కన్నారావు కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించింది. మంగళవారం ఉదయం బాలాపూర్‌లోని ప్రముఖ అడ్వకేట్ వద్దకు కన్నారావు వచ్చారు. పక్కా సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరు పరిచారు.

కోర్టు కన్నారావుకు 14రోజులు రిమాండ్ విధించింది. దాంతో కన్నారావును చర్లపల్లి జైలుకె తరలించినట్టు సీఐ తెలిపారు.

ఎన్నికలబాండ్ల రహస్యాన్ని చెప్పలేం

ఆర్టీఐ కార్యకర్తకు ఎస్‌బీఐ స్పష్టీకరణ

- రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్నా..అధికారుల నిర్లక్ష్యతీరు



న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల విక్రయాలు, బాండ్లను నగదు రూపంలోకి మార్చుకోవడానికి అనుసరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ), పద్ధతులను వెల్లడించడానికి ఎస్‌బీఐ తిరస్కరించింది. వాణిజ్యపరమైన రహస్యాల కిందకు ఈ సమాచారం వస్తుందంటూ దాన్ని బహిర్గతం చేయడానికి నిరాకరించిందని ఆర్టీఐ సమాచారం తెలియచేసింది. బాండ్లకు సంబంధించి ఎస్‌బీఐ అధికారిక శాఖలకు జారీ చేసిన ఆదేశాలు, పద్ధతుల వివరాలను తెలియచేయాల్సిందిగా కోరుతూ సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద పారదర్శకత కోసం పోరాడే కార్యకర్త అంజలి భరద్వాజ్ దరఖాస్తు పెట్టుకున్నారు. దానిపై ఎస్‌బీఐ పై సమాధానం ఇచ్చింది.

2018 నుంచి ప్రతీసారీ బాండ్లకు సంబంధించి జారీ చేసిన ఆదేశాలన్నీ అంతర్గత ఆదేశాలని వాటిని కేవలం అంతర్గత పంపిణీ కోసమే ఉపయోగిస్తామని అంతేకానీ వాటిని వెల్లడించలేమని తెలిపింది. ఆర్టీఐ సెక్షన్ 8(1) (డి) కింద వాటికి మినహాయింపు వుంటుందని ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి కన్నబాబు చెప్పారు. దీనిపై అంజలి భరద్వాజ్ స్పందిస్తూ, ఈ పథకమే రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ అన్ని వివరాలను వెల్లడించాలని సుప్రీం ఆదేశించినప్పటికీ ఇంకా కీలక సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బీఐ తిరస్కరించడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.

ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు బెయిల్

- ఆయన స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనొచ్చు
- లిక్కర్ కేసుపై వ్యాఖ్యలు చేయొద్దని షరతు
- ఆరు నెలల తరువాత తీహార్ జైలు నుంచి బయటకు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆప్ నేత, ఎంపీ సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనవచ్చని స్పష్టం చేసింది. ఇదే కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను తీహార్ జైలుకు తరలించిన 24 గంటల్లోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. అయితే ట్రయల్ కోర్టు ఇచ్చిన షరతులు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఎంపీ సంజయ్‌సింగ్ రాజకీయ సభలు, సమావేశాల్లో పాల్గొనవచ్చని, లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని పేర్కొంది. అలాగే ఈడీ అరెస్ట్, రిమాండ్‌కు సంబంధించి సంజయ్ సింగ్ దాఖలు చేసిన రెండో పిటిషన్‌ను కొట్టివేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో సహ నిందితుడు (అప్రూవర్‌గా మారిన) దినేశ్ అరోరా, ఎంపీ సంజయ్ సింగ్‌కు రూ. 2 కోట్లు ఇచ్చినట్టు ఈడీకి స్టేట్మెంట్ ఇచ్చారు. ఈ స్టేట్మెంట్ ఆధారంగా గతేడాది అక్టోబర్ 4న ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ తరువాత ఆయనను అరెస్ట్ చేసింది. అనంతరం ఈడీ కస్టడీ ముగిసిన తరువాత జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా సంజయ్ సింగ్‌ను తీహార్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో తన అరెస్ట్, రిమాండ్‌ను సవాల్ చేస్తూ, బెయిల్ పిటిషన్‌పై రెండు వేరు వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సంజయ్ దాఖలు చేసిన పిటిషన్లను గతేడాది డిసెంబర్ 22న ట్రయల్ కోర్టు, ఈ ఏడాది ఫిబ్రవరి 9న ఢిల్లీ హైకోర్టులు తిరస్కరించగా ... సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ ప్రసన్న బి వరలేలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈడీ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, సంజయ్ సింగ్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీలు వాదనలు వినిపించారు.

ఈరోజు కోసం ఎదురుచూపు : సంజయ్ సింగ్ తల్లి రాధికా సింగ్

మద్యం కుంభకోణం కేసులో ఆప్ నేత సంజయ్ సింగ్‌కు బెయిల్ మంజూరు కావడంపై ఆయన తల్లి రాధికా సింగ్ స్పందించారు. కోర్టు నిర్ణయంతో తాము సంతోషంగా ఉన్నామని, దీని కోసం తాము ఎప్పటినుంచో వేచి చూస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తన కుమారుడు అమాయకుడని, ఆయనను అరెస్ట్ చేయకూడదని, అయినా తనకు బెయిల్ రావడంతో తాము సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇక సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఆప్ స్వాగతించింది. సత్యం గెలిచిందని ఆప్ జాతీయ ప్రతినిధి ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తాము మొదటి నుంచి ఇదే చెబుతున్నామని, ఈ కేసు మొత్తం బూటకమని, బీజేపీ కార్యాలయంలో ఈ కేసుపై కట్టుకథ అల్లారని ఆమె విమర్శించారు. మరో 500 సార్లు దాడులు చేసినా ఒక్క పైసా కూడా స్వాధీనం చేసుకోలేరని స్పష్టం చేశారు. విచారణలో డబ్బు పట్టుబడనప్పుడు ఆయనను ఎందుకు కస్టడీలో ఉంచాలని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించిందని ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు.

ఈడీది ప్రతీకార చర్య: సింఘ్వీ

లిక్కర్ స్కాంలో సంజయ్ సింగ్‌పై ఈడీ చేస్తోన్న ఆరోపణలు మొత్తం అప్రూవర్‌గా మారిన దినేశ్ అరోరా స్టేట్మెంట్‌తో ముడిపడి ఉన్నాయని సింఘ్వీ కోర్టుకు నివేదించారు. అరోరా ముందు ఇచ్చిన 9 వాంగ్మూలాలలో సంజయ్ సింగ్ పేరు లేదని, తరువాత ఆయన పేరు చేర్చినట్లు చెప్పారు. అనంతరం ఈడి 'నో అబ్జక్షన్' స్టేట్మెంట్‌తో అప్రూవర్‌గా మారిన దినేశ్ అరోరాకు బెయిల్ వచ్చిందని వాదించారు. అయితే సెక్షన్ 50 ప్రకారం అరోరా స్టేట్మెంట్ పై తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ సంజయ్ సింగ్ అరెస్ట్ జరిగిన రోజు నిర్వహించిన ప్రెస్ మీట్ తరువాత, ఈడీ ప్రతీకార చర్యను ప్రారంభించిందని ఆరోపించారు. ఆ వెంటనే దర్యాప్తు ఏజెన్సీ అధికారులు సంజయ్ సింగ్ నివాసానికి వెళ్లారని వివరించారు.

సంజయ్ సింగ్ అరెస్ట్ ఆవశ్యకత, ఆధారాలు లేని అరోరా స్టేట్మెంట్స్, సింగ్‌కు సంబంధంలేని అంశాలను ప్రస్తావించారు. అందువల్ల న్యాయాన్ని అపహాస్యం చేసే ఈ విధానాలను నిలిపివేయాలని కోర్టును అభ్యర్థించారు. ఈ అంశాలతో ఏకీభవించిన ధర్మాసనం, సంజయ్ సింగ్ నుంచి ఎలాంటి డబ్బు రికవరీ కానందున తదుపరి కస్టడీ అవసరమా? లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని ఎఎస్జీ ఎస్వీ రాజును ధర్మాసనం కోరింది. ఎలాంటి సూచనలు లేకుంటే మెరిట్ పై వాదనలు కొనసాగించాలని స్పష్టం చేసింది. లంచ్ బ్రేక్ తరువాత ఎస్వీ రాజు ఈడీ అభిప్రాయాలను కోర్టుకు నివేదించారు. ఈడీ కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని తెలిపారు. పీఎంఎల్ ఏ సెక్షన్ 45 ప్రకారం... మెరిట్స్ సంజయ్ సింగ్‌కు అనుకూలంగా ఉంటే బెయిల్ ఇవ్వవచ్చని కోర్టుకు నివేదించారు. అయితే నిందితుడు నేరానికి పాల్పడలేదని నమ్మడానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయని, బెయిల్ పై ఉన్న సమయంలో నిందితుడు ఎలాంటి నేరం చేసే అవకాశం లేదని కోర్టు సంతృప్తి చెందితేనే, పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం నిందితుడిని కోర్టు విడుదల చేసే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని జస్టిస్ ఖన్నా స్పష్టం చేశారు.

సంపాదకీయం

పదేండ్ల ట్రైలర్..!



మోడీ 'వికసిత్ భారత్' పర్యటన మూడు రోజుల కిందట ఉత్తరప్రదేశ్ చేరుకుంది. మీరట్‌లో జరిగిన సభలో 'ఇప్పటి వరకు దేశ ప్రజలు చూసిన అభివృద్ధి కేవలం ట్రైలరే. రాబోయే ఐదేండ్లలో మొత్తం సినిమా చూపిస్తా' అంటూ వ్యాఖ్యానించారు. మరో సారి అధికారం ఇస్తే ఈ పదేండ్లలో సాధించిన దానికంటే దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా చేస్తానని ఇంకాస్త విపులంగా చెప్పుకొచ్చారు. దాని కోసం తన ప్రభుత్వం ఓ రోడ్ మ్యాప్ కూడా సిద్ధం చేసుకుందని చెప్పారు. ఈ పదేండ్ల ట్రైలర్‌కే సామన్యులు విలవిల్లాడుతున్నారు. విద్వేష విధ్వంసమూ సాగుతోంది. ఇక సినిమా మొత్తం చూపిస్తే ఏమవుతుందో ఆందోళన కలిగించే అంశమే.

> కార్మికులు, కర్షకులు, మహిళలు, యువత, విద్యార్థులు ఇలా అందరూ గత పదేండ్ల నుంచి పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. ముఖ్యంగా లౌకిక రాజ్యమని చెప్పకుంటున్న మన దేశంలో మైనార్టీలు అభద్రతా భావంలో బతుకుతున్నారు. దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షు అన్నట్టు కాలం వెళ్లదీస్తున్నారు. మతం ఆధారంగా పౌరసత్వాన్ని రుజువు చేసుకొమ్మంటున్నారు. ట్రయలర్‌లోనే తమ బతుకులు ఇలా ఉంటే ఇక మొత్తం సినిమా మొదలైతే తమ పరిస్థితి ఇంకెంతగా దిగజారిపోతుందో అనే సందేహం రావడం సహజం.

మోడీ వెలగబెట్టిన ఈ పదేండ్ల పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందనేది పచ్చినిజం. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి పూట కూడా గడవని స్థితికి ప్రజలు చేరుకున్నారని, పేదరికాన్ని మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని చెబుతున్న లెక్కలు సత్యం. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానంటూ యువతను బుట్టలో వేసుకున్న మోడీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు కూడా ఊడబీకారనేది వాస్తవం. ఒకే దేశం ఒకే పన్ను అంటూ జీఎస్టీ తెచ్చి సామాన్యులపై మోయలేని భారం మోపారు. అలాగే నల్లధనాన్ని రూపుమాడమే తన లక్ష్యంగా చెప్పుకుంటూ పెద్ద నోట్లను హడావుడిగా రద్దు చేసి కార్పొరేట్లకు లాభం చేకూర్చారు. ఇదే విషయాన్ని నిన్నకాక మొన్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న కూడా గుర్తుచేశారు. గవర్నర్లను ఉపయోగించుకొని రాష్ట్రాల హక్కులను కాలరాయచూశారు. ప్రతిపక్ష సభ్యులకు ఎరవేసి ప్రభుత్వాలనూ మార్చేసారు. తమ మతోన్మాద విధానాలను యథేచ్ఛగా అమలు చేసుకునేందుకు రాజ్యాంగాన్నే తిరగరాస్తామంటున్నారు. ఇదంతా ఈ పదేండ్ల ట్రైలర్‌లో మోడీ సాధించిన ఘన చరిత్ర కాదా!

ఇక తనది రైతు రాజ్యమంటూ గొప్పలు చెబుతూ వ్యవసాయరంగంలో కార్పొరేట్లకు రెడ్‌కార్పెట్ పరిచేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చిన మోడీ మోసాన్ని కర్షకులు ఎప్పటికీ మర్చిపోరు. వాటికి వ్యతిరేకంగా ఉద్యమించిన రైతుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న గొప్ప చరిత్రా ఈ ట్రయలర్ కాలంలోదే. అన్నదాతల పోరాట పటిమకు చివరకు దిగిరాక తప్పలేదు. అలాగే కార్మిక చట్టాలను కాలరాస్తూ నిర్ణయాలు తీసుకుంటే వారూ తిరగబడ్డారు. నూతన విద్యావిధానం తెచ్చి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు పన్నితే విద్యార్థులు ఎలా మర్చిపోతారు?

'బేటీ బచావో - బేటీ పడావో' నినాదం మన ప్రధానికి కొట్టిన పిండైపోయింది. అయితే చిన్నారి ఆసిఫాపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గులకు ఆయన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలే అండగా నిలిచిన విషయం మహిళా లోకం ఇంకా మర్చిపోలేదు. దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన రెజ్లర్లు నడిరోడ్డుపై బోరున విలపించిన దృశ్యం ఇంకా ప్రజల కండ్లల్లో మెదులుతూనే ఉంది. బిల్కిస్ బానోపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన నేరస్తులను స్వేచ్ఛగా వదిలేస్తే కోర్టు మొట్టికాయలు వేసిన సంగతి దేశం ఎలా మర్చిపోతుంది? ఇవన్నీ మోడీ ట్రైలర్‌లో జరిగిన దుర్మార్గాలు కాదా..! ఇక మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసిన ఘటనను ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. ఇవన్నీ ఆయనగారి పదేండ్ల ట్రైలర్ పాలనలో జరిగిన నీచమైన చర్యలే కదా!

కార్మికులు, కర్షకులు, మహిళలు, యువత, విద్యార్థులు ఇలా అందరూ గత పదేండ్ల నుంచి పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. ముఖ్యంగా లౌకిక రాజ్యమని చెప్పకుంటున్న మన దేశంలో మైనార్టీలు అభద్రతా భావంలో బతుకుతున్నారు. దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షు అన్నట్టు కాలం వెళ్లదీస్తున్నారు. మతం ఆధారంగా పౌరసత్వాన్ని రుజువు చేసుకొమ్మంటున్నారు. ట్రైలర్‌లోనే తమ బతుకులు ఇలా ఉంటే ఇక మొత్తం సినిమా మొదలైతే తమ పరిస్థితి ఇంకెంతగా దిగజారి పోతుందో అనే సందేహం రావడం సహజం.

ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో మోడీ గుండెల్లో గుబులు మొదలైంది. తన దుర్మార్గపు ట్రైలర్ పాలన నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు ఎత్తులు వేస్తున్నారు. ప్రతిపక్ష నేతలు అవినీతికి పాల్పడ్డారంటూ దాడులకు తెగబడ్డారు. ఈడీని అడ్డుపెట్టుకొని తన ప్రతాపాన్ని చూపిస్తున్నారు. తనకు అడ్డు లేకుండా చేసుకునేందుకు ప్రతిపక్ష నేతలను జైళ్ళకు పంపిస్తున్నారు. అవినీతికి పాల్పడింది ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకునేందుకు తన ప్రభుత్వం వెనకాడే ప్రసక్తే లేదని ఢంకా బజాయించి మరీ చెబుతున్నారు. మరి ఆ అవినీతిపరులే తన కమలం గూటికి చేరితే మాత్రం విచిత్రంగా శుద్ధపూసలైపోతున్నారు. అందుకే మోడీ ట్రైలర్ పాలనలో జరిగిన పాపాల చిట్టాను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే తాము స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే హక్కును కూడా కోల్పోతామనే నిజాన్ని గ్రహిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీని ఓడించి అసలు ప్రజా సినిమా చూపించేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు.

ఐరోపా రైతాంగ ఆందోళనకు కారణాలేమిటి!

వ్యవసాయ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది.ప్రపంచమంతటా పొలాల్లో పనిచేసేందుకు యువత ముందుకు రావటం లేదు.వ్యవసాయమే వృత్తిగా ఉన్న వారిని వివాహం చేసుకొనేందుకు కొన్ని చోట్ల యువతులు సుముఖత చూపటం లేదు. పర్యావరణం పేరుతో అనేక నిబంధనలు, సబ్సిడీల కోతలతో పాటు, చౌకగా ఉత్పత్తుల దిగుమతులతో సాగు గిట్టుబాటు కావటం లేదు. అనేక దేశాలు, ఐరోపా పార్లమెంట్‌కు ఎన్నికల సంవత్సరమిది. 'మమ్మల్ని నానా కష్టాలు పెడుతున్న మీరు మమ్మల్ని ఎలా ఓటు అడుగుతారో, మా జీవితాలను ఫణంగా పెట్టి పాలన ఎలా సాగిస్తారో చూస్తామంటూ' అనేక దేశాల్లో గ్రామీణులు ఆందోళన బాట పట్టారు. ఎక్కడైనా వ్యవసాయం ఒక్కటే, అందరూ రైతులే. అయితే ఒక్కో దేశంలో ఒక్కో సమస్య ముందుకు వస్తున్నది. రైతులను ఉద్యమాల్లోకి ముందుకు తెస్తున్నది. మార్కెట్ యార్డులతో నిమిత్తం లేకుండా ఎక్కడబడితే అక్కడ అమ్ముకొనేందుకు, నేరుగా ఎగుమతులు చేసుకొని భారీ మొత్తంలో రాబడి పొందేందుకు మూడు సాగుచట్టాలను తీసుకువచ్చినట్లు గతంలో నరేంద్రమోడీ రైతాంగాన్ని నమ్మించేందుకు చూసి, భంగపడి క్షమాపణలు చెప్పి మరీ వెనక్కు తగ్గారు.ప్రభుత్వం బాధ్యతలనుంచి తప్పుకొని ప్రయివేటు శక్తులకు అప్పగిస్తే ఏం జరుగుతుంది?

స్పెయిన్ అనుభవమే తీసుకుందాం. అక్కడ మార్కెట్ యార్డులు లేవు. ప్రభుత్వం కొనుగోలు చేయదు. ఐరోపాలో జరుగుతున్న ఆందోళనలో స్పెయిన్ రైతులు ముందున్నారని పత్రికల్లో విశ్లేషణలొచ్చాయి. టోకు సూపర్‌మార్కెట్ల యజమానులు రైతాంగానికి సరసమైన చెల్లించి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అక్కడ చట్టం ఉంది. దాన్ని అమలు జరిపే నాధుడు లేకపోవటంతో రైతులు పోరుబాట పట్టారు. మనదేశంలో కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళన సాగుతున్న సంగతి తెలిసిందే. వినియోగదారులకు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి, తమ ఉత్పత్తులకు ధర రావటం లేదని, ఇతర దేశాల నుంచి పోటీ, 2012 నుంచి 2022 మధ్య కాలంలో దిగుమతులు ఎనభైశాతం పెరిగినట్లు స్పెయిన్ రైతులు చెబుతున్నారు. 2023 జూన్-సెప్టెంబరు మాసాల మధ్య అంతకు ముందు ఏడాది వచ్చిన సగటు ధరలకంటే రైతుల ఉత్పత్తుల ధరలు తొమ్మిదిశాతం తగ్గినట్లు తేలింది.మరోవైపున సాగు ఖర్చుల పెరుగుదల, పర్యావరణ పరిరక్షణ పేరుతో అమలు జరుపుతున్న నిబంధనలు, నియంత్రణ, చౌకధరలకు దిగుమతులతో తీవ్రమైన విదేశీ పోటీని అక్కడి వ్యవసాయ రంగం



ఎం కోటేశ్వరరావు
8331013288



ఎదుర్కొంటున్నది.దేశీయ రైతుల మీద నిబంధనలను గట్టిగా అమలు జరుపుతున్న పాలకులు కార్పొరేట్ కంపెనీల దిగుమతుల మీద ఉన్నవాటిని చూసీ చూడనట్లు వదలివేస్తున్నారు.

ఐరోపా పారిశ్రామిక, సేవారంగ కార్పొరేట్ల నుంచి వస్తున్న ఒత్తిడిని తక్కువ అంచనా వేయకూడదు. ఐరోపా సమాఖ్య దేశాల జీడీపీలో వ్యవసాయ రంగం నుంచి వస్తున్నది కేవలం 1.4శాతం, ఉపాధి కల్పిస్తున్నది 4.2శాతం మందికి మాత్రమే కాగా సమాఖ్య బడ్జెట్‌లో వ్యవసాయ రంగం 30శాతం పొందుతున్నదని కొందరు లెక్కలు చెబుతున్నారు. దీన్ని మరో విధంగా చెప్పాలంటే అంతకంటే తక్కువ ఖర్చుతో దిగుమతులు చేసుకొని కడుపునింపుకోవచ్చు, ఇక్కడ సాగు ఎందుకని ప్రశ్నించటమే. 1960లో స్పెయిన్ జీడీపీలో వ్యవసాయ వాటా 23.5శాతం కాగా 2022 నాటికి 2.6శాతానికి, ఉపాధి 39 నుంచి 3.6శాతానికి తగ్గింది. నియంత ఫ్రాంకో పాలనలో మార్కెట్ ఎకానమీకి మారిన తరువాత జరిగిన పరిణామమిది.పారిశ్రామిక రంగ జీడీపీ వాటా కూడా ఇదే కాలంలో .30.8 నుంచి 17.4శాతానికి తగ్గగా సేవారంగం 41.7 నుంచి 74.6శాతానికి పెరిగింది.ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో 11.3శాతం మందికి ఉపాధి దొరుకుతుండగా సేవారంగంలో 78.2శాతం ఉన్నారు. దేశంలో తొమ్మిది లక్షల కమతాలుండగా 6.6లక్షల యజమానులు ఏదో ఒక రూపంలో ఐరోపా సమాఖ్య సాయం పొందుతున్నారు. గతేడాది నలభైశాతం ప్రాంతంలో తీవ్రమైన కరవు ఏర్పడింది. తొంభైలక్షల మంది జనాభా మీద ఏదో ఒక నియంత్రణ అమల్లో ఉంది. తెలుగు ప్రాంతాల్లో వేరుశనగ నూనె వంటలకు వాడినట్లుగా స్పెయిన్‌లో ఆలివ్ నూనె వినియోగిస్తారు. గడచిన నాలుగేండ్లలో ఉత్పత్తి గణనీయంగా తగ్గి లీటరు ధర ఐదు నుంచి 14యూరోలకు పెరిగింది. దుకాణాల్లో దొంగతనాలు చేసే వస్తువుగా మారింది.

రైతుల ఆందోళన కారణంగా స్థానిక ప్రభుత్వాలు, ఐరోపా సమాఖ్య కొన్ని నిబంధనలను సడలించింది, మరికొన్నింటిని వాయిదా వేసినప్పటికీ మెడమీద కత్తిలా వేలాడుతూనే ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి పర్యావరణానికి హానికలిగించే వాయువుల విడుదలను 2040 నాటికి తగ్గించేందుకు ఒక ప్రణాళికను రూపొందించారు. మీథేన్, నైట్రోజన్ తదితర వాయువులను 30శాతం తగ్గించాలన్నది ఒకటి. ఓజోన్ పొరను దెబ్బతీసే వాయువులు వ్యవసాయ రంగం నుంచి 14.2శాతం వెలువడుతున్నాయని 2050 నాటికి వాటిని సున్నాకు తగ్గించాలన్నది మరొక లక్ష్యం. ఇందుకోసం నిబంధనల జారీ, వాటి అమలుతో రైతాంగం ఆందోళనబాట పట్టారు. మనమీద కూడా దాని ప్రభావం కనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఐదు పంటలకు ఐదేండ్ల పాటు కనీస మద్దతు ధరకు హామీ ఇస్తామని చెబుతూ పంటల మార్పిడి విధానం అనుసరించిన రైతులకే అది వర్తిస్తుందనే షరతు పెట్టిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ మీద రష్యా దాడులు జరుపుతోంది గనుక అక్కడి నుంచి ఎలాంటి దిగుమతి పన్నులు లేకుండా 2025 జూన్ వరకు వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవచ్చని ఐరోపా సమాఖ్య అనుమతి ఇచ్చింది. రష్యాను త్వరలోనే ఓడిస్తామని మా ఆర్థిక మంత్రి చెబితే నిజమే అని నమ్మాం, ఇప్పుడు అలాంటి సూచనలేమీ కనిపించటం లేదు, అదే యుద్ధం ఇప్పుడు మమ్మల్ని నాశనం చేస్తోందని ఫ్రెంచి రైతులు చెబుతున్నారు.

ఐరోపా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ఆధారం చేసుకొని అనేక దేశాల్లో మితవాద శక్తులు జనాల్లో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకుంటున్నాయి. జూన్‌లో జరిగే ఐరోపా యూనియన్ పార్లమెంటు ఎన్నికల్లో ఈ శక్తులు బలం పుంజుకుంటాయనే విశ్లేష ణలు వెలువడుతున్నాయి. అనేక చోట్ల స్థానిక ఎన్నికల్లో అలాంటి ధోరణి వెల్లడైంది. పోర్చుగల్ ఎన్నికల్లో చెగా అనే మితవాద పార్టీ గతంలో ఉన్న 7.2శాతం ఓట్లను 18.1కి పెంచుకుంది.

స్పెయిన్ రైతుల్లో ఉన్న అసంతృప్తి కారణంగా ఓక్స్ అనే మితవాద పార్టీ గతంలో ఉన్న 24 పార్లమెంటు సీట్లను గతేడాది 33కు పెంచుకుంది. అనేక రాష్ట్రాలలో రైతుల ఓట్లు పార్టీల తలరాతలను మార్చి వేస్తున్నాయి. అనేక దేశాల్లో లాటిన్ అమెరికా దేశాలతో స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందాల కోసం ప్రధాన పార్టీలన్నీ ముందుకు వచ్చాయి. రైతుల ఆందోళన కారణంగా ఇప్పుడు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. జూన్‌లో జరిగే ఎన్నికలను గమనంలో ఉంచుకొని ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ డిసెంబరులో సంతకం చేయాల్సిన ఒక ఒప్పందాన్ని వాయిదా వేయటానికి కారణం అక్కడి రైతుల ఆందోళనే. అదే విధంగా రసాయన పురుగుమందులు, ఎరువుల వాడకంపై ఆంక్షలు విధించే బిల్లును కూడా వెనక్కు తీసుకున్నాడు. ఇలా తాత్కాలికంగా వెనక్కు తగ్గినా ఎన్నికల తరువాత ముందుకు పోతారని భావిస్తున్నారు. తమకు నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని కర్నాటక బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే ప్రకటించిన సంగతి తెలిసిందే. నరేంద్రమోడీ మరోసారి అధికారానికి వస్తే గతంలో వెనక్కు తీసుకున్న మూడు సాగుచట్టాలను మరో రూపంలో తిరిగి ప్రవేశపెడతారనే భావం కార్పొరేట్లలో ఆశలు రేపుతోంది. అందుకే మద్దతిస్తున్నారు. అనేక దేశాల్లో జరుగుతున్న రైతు ఉద్యమాల నుంచి మనదేశంలో జరుగుతున్న దానిని వేరుచేసి చూడలేము.ప్రపంచీకరణ యుగంలో ప్రతి రంగంలోనూ విడదీయరాని బంధం ఉంటుంది.

లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ ప్రచారానికి అనుమతి లేదంటూ పంజాబ్‌లోని అనేక గ్రామాలలో పోస్టర్లు వెలువడినట్లు జాతీయ పత్రికలు వెల్లడించాయి. "మీరు మమ్మల్ని ఢిల్లీలో ప్రవేశించ నివ్వలేదు గనుక మీ నేతలను గ్రామాల్లోకి రానివ్వం " అని పోస్టర్లలో హెచ్చరించారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రద్దు చేసిన సాగుచట్టాలను మరో రూపంలో ప్రవేశపెడతారని పంజాబ్‌లో జరుగుతున్న రైతుల సభల్లో హెచ్చరిస్తున్నారు. ఇటీవలనే కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన సునీల్ జక్కర్ మార్చినెల 24న భటిండాలో తలపెట్టిన బీజేపీ మహోత్సవ్ సభ రైతుల నిరసన కారణంగా రద్దు చేసుకున్నట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొన్నది.

ఇలాంటి నిరసనలే అనేక గ్రామాల్లో వెల్లడవుతున్నాయి. రైతుల ఆందోళన పట్ల బీజేపీ వైఖరికి నిరసనగా కేంద్ర మంత్రివర్గం, ఎన్‌డిఏ నుంచి అకాలీదళ్ వైదొలిగిన సంగతి తెలిసిందే. వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీతో సర్దుబాటు చేసుకొనేందుకు చూసిన బీజేపీ భంగపడింది. రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరి కారణంగానే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆ పార్టీ భయపడిందని చెప్పవచ్చు." బీజేపీ బండారాన్ని బయటపెట్టండి, బీజేపీని వ్యతిరేకించండి, బీజేపీని శిక్షించండి " అంటూ సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) ప్రచారం చేస్తున్నది. ■

> రైతుల ఆందోళన కారణంగా స్థానిక ప్రభుత్వాలు, ఐరోపా సమాఖ్య కొన్ని నిబంధనలను సడలించింది, మరికొన్నింటిని వాయిదా వేసినప్పటికీ మెడమీద కత్తిలా వేలాడుతూనే ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి పర్యావరణానికి హానికలిగించే వాయువుల విడుదలను 2040 నాటికి తగ్గించేందుకు ఒక ప్రణాళికను రూపొందించారు. మీథేన్, నైట్రోజన్ తదితర వాయువులను 30శాతం తగ్గించాలన్నది ఒకటి. ఓజోన్ పొరను దెబ్బతీసే వాయువులు వ్యవసాయ రంగం నుంచి 14.2శాతం వెలువడుతున్నాయని 2050 నాటికి వాటిని సున్నాకు తగ్గించాలన్నది మరొక లక్ష్యం. ఇందుకోసం నిబంధనల జారీ, వాటి అమలుతో రైతాంగం ఆందోళనబాట పట్టారు. మనమీద కూడా దాని ప్రభావం కనిపిస్తున్నది.

> జూన్‌లో జరిగే ఎన్నికలను గమనంలో ఉంచుకొని ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ డిసెంబరులో సంతకం చేయాల్సిన ఒక ఒప్పందాన్ని వాయిదా వేయటానికి కారణం అక్కడి రైతుల ఆందోళనే. అదే విధంగా రసాయన పురుగుమందులు, ఎరువుల వాడకంపై ఆంక్షలు విధించే బిల్లును కూడా వెనక్కు తీసుకున్నాడు. ఇలా తాత్కాలికంగా వెనక్కు తగ్గినా ఎన్నికల తరువాత ముందుకు పోతారని భావిస్తున్నారు. తమకు నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని కర్నాటక బీజేపీ ఎంపీఅనంతకుమార్ హెగ్డే ప్రకటించిన సంగతి తెలిసిందే. నరేంద్రమోడీ మరోసారి అధికారానికి వస్తే గతంలో వెనక్కు తీసుకున్న మూడు సాగుచట్టాలను మరో రూపంలో తిరిగి ప్రవేశపెడతారనే భావం కార్పొరేట్లలో ఆశలు రేపుతోంది. అందుకే మద్దతిస్తున్నారు.

రిపోర్టర్స్ డైరీ

గుర్తుకొస్తున్నాయి..!

ఎక్కడ పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలనేది సామెత. ఇప్పుడు ఈ సామెత 'కారు...సారు' పార్టోళ్లకు బాగా అతికినట్టు ఉంటుంది. ఎందుకంటే, తెలంగాణ ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న ఉద్యమ ఆకాంక్షల నేపథ్యంలో కారు రయ్‌న పదేండ్లు పరుగెత్తింది. ఆ సమయంలో స్పీడ్ బ్రేకులు కూడా చూసుకోలేదు. బండిని స్లో చేయలేదు. ఎన్నో ఆక్సిడెంట్లు చేసింది. రాంగ్‌రూట్‌లో వెళ్లిన కారు బయటకు రాకుండా నేరుగా సర్వీసింగ్‌కు వెళ్లింది. అప్పుడు గానీ గుర్తుకు లేదు. ప్రజలు, వారి బాధలు, కష్టాలు, కన్నీళ్లు.... కారు సర్వీసుకు పోయిన తర్వాత ఆటోలు, బస్సుల్లో తిరుగుతూ ప్రజల దగ్గరకు వెళుతున్నారు నాయకులు. వరిపొలాల్లో తిరుగుతూ ఎండిపోయిన పొలాలను పరిశీలిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పంట నష్టపరిహారమివ్వలేదు. రైతులకు సంకెళ్ళ వేశారు. చంటిపిల్ల తల్లులను కూడా జైళ్లకు పంపించారు. రైతుబంధు ఇస్తున్నామనే పేరుతో రైతులను పురుగుల్లా చూసింది. గడీలకు గడియ లోపల రాజభోగాలు అనుభవిస్తూ... ఎవర్ని లోపలకు రాన్వికుండా చేసితిరి. ప్రజలను కలవకపోతిరి. అధికార మత్తు దిగగానే అన్ని గుర్తుకొస్తున్నాయి మన కారు పార్టీ నేతలకు. ప్రజల శక్తి ముందు ఎవరైనా తలవంచాల్సిందే...

- గుడిగ రఘు

పాపం..శాపం...

జానపద బ్రహ్మ విఠలాచార్య సినిమాల్లో ఒంటికన్ను రాక్షసుడు... 'ఘూ మంతర్‌కాళీ...' అంటూ కమండలంలోని నీటిని చల్లుతూ శపించగానే, హీరోనో లేక హీరోయినో బండరాయిలాగో, ఎలుగుబంటిలాగో మారిపోవ టాన్ని మనం చూసి ఉంటాం. ఇప్పుడు అదే తరహాలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్... మీడియా సంస్థలకు శాపాల మీద శాపాలు పెడుతున్నారు. 'మీ పాపాలు పండే రోజు దగ్గరకొచ్చింది, చూస్కోండి నా ప్రతాపం...' అంటూ ఆయన మూడో నేత్రం తెరుస్తూ ఆగ్రహోదగ్రుడవుతున్నారు. ఇంతకీ పాల్ గారికి పత్రికలు, ఛానళ్ల మీద కోపం ఎందుకొచ్చిం దంటే... అంతర్జాతీయ స్థాయిలో ఫేమస్ అయిన ఆయన్ను ఏ పేపర్‌గానీ, ఏ టీవీగానీ పట్టించు కోవటం లేదంట. 'పనికిరాని వార్తలన్నీ వేస్తున్నారు.. కానీ నా వార్తలు మాత్రం ఒక్కసారి కూడా వేయటం లేదు... మీ అంతు తేలుస్తా... ఇప్పటికైనా ఒళ్లుదగ్గర పెట్టుకోండి, నేను మాట్లాడిన మాటలన్నింటినీ లైవ్‌లో ఇవ్వండి, పేపర్లలో రాయండి, లేకపోతే ఇబ్బందులు తప్పవు...' అంటూ పాల్ సాబ్ హెచ్చరించారు. మీడియా సంస్థల యజమానులూ.. గమనిస్తున్నారా మరి....?

- కె.నరహరి

కలవరపెట్టే పోకడలు!



"ఉపాధి కల్పనతో సహా సాంఘిక సమస్యలన్నిటికీ పరిష్కారాన్ని వెతకడం ప్రభుత్వాలకు సాధ్యమయ్యే పని కాదు" అంటూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ ఒక బహిరంగ వేదికపై అభిప్రాయపడ్డారు. విచిత్రమేమంటే భారతదేశ ఉపాధి కల్పనలపై రూపొందించిన రిపోర్టును విడుదల చేస్తూ ఈ అభిప్రాయాలని ఆయన వ్యక్తం చేశారు. ఈ సమావేశాన్ని ఇంటర్ నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నిర్వహించింది. ఉపాధి కల్పన సాంఘిక సమస్యలకు పరిష్కారాన్ని ఎన్నుకోబడిన ప్రభుత్వాలు కాకపోతే మరెవరు పరిష్కరించాలి?అధికారులే ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించే సిద్ధాంతాలు వల్లిస్తే ఇక ప్రభుత్వాల పరిస్థితేమిటి. 'ప్రజల ఆర్థిక,సాంఘిక, సామాజిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాన్ని ఇవ్వడమే' కదా ప్రభుత్వాల బాధ్యత. ఈ అంశాన్ని అత్యున్నత స్థాయి అధికారులే మరిచిపోతే ఎలా? ఉపాధి కల్పనంటే అపాయింట్మెంట్ లెటర్లను ప్రభుత్వాలు ఇవ్వమని కాదు. అంతేకాకుండా ఎక్కడో ఒకచోట కల్పించ బడిన ఉద్యోగాలకు సంబంధించిన అపాయింట్మెంట్ లెటర్లను మోడీ తామే ఇస్తున్నట్టు ప్రకటించు కోవడమూ కాదు.ఉపాధి కల్పన అంటే వివిధ రంగాలలో మెరుగైన అవకాశాలు ఏర్పడేలా విధివిధానాలు రూపొందించాలిగా. అది విద్యా విధానం నుండి మొదలుకొని, వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాల అభివృద్ధి వరకు ప్రతి చోట ప్రభుత్వ ప్రమేయం ఉంటేనే అన్ని రకాల మానవ వనరులకి తగిన విధమైన అవకాశాలు దొరుకుతాయి. ఏయే ప్రాంతంలో ఏయే రకమైన మానవ వనరు ఉన్నది. దానిని ఎలా ఉపయోగించు కోవాలనే ధ్యాస నిరంతరం ఉండాల్సింది ప్రభుత్వానికేగా! అన్ని ప్రజలే కల్పించుకునేదే అయితే ఇక ప్రభుత్వాలు ఎందుకు? ఈ రకమైన ఆటవిక సమాధానాన్ని సూచించడానికి అనేకమంది ఊవ్విళ్ళూరు తారు. విపరీతమైన పరోక్షపన్నులు విధిస్తు ంటే, కార్పోరేట్లకు రాయితీలిస్తుంటే బాధ కలగదు గానీ సామాన్య ప్రజలకు విదిలిం చే పథకాలపై అక్కసు వెళ్లగక్కు తారు.



జి.తిరుపతయ్య
9951300016

అధికారికంగా ఆర్థిక సలహాదారే విడుదల చేసిన భారత దేశ ఉపాధి కల్పన రిపోర్ట్ ప్రకారం దేశంలో ఉపాధి రహిత అభివృద్ధి చోటుచేసుకుంటున్నదని సదర్ రిపోర్టు ముక్తాయించింది. అంతేకాకుండా ఈ పదేండ్లలో వేత నాలు చాలా రంగాల్లో స్తంభించాయని, కొన్నిచోట్ల తిరోగమన వృద్ధి కనిపిస్తున్నదని కూడా వెలువడింది. ఇదే రిపోర్టు ప్రకారం దేశంలోని మొత్తం అన్‌స్కిల్డ్ వర్కర్లు పెరిగిపోతున్నారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న మొత్తం మందిలో 62శాతం అన్‌స్కిల్డ్ ఉంటే నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మొత్తం వర్కర్లలో 70 శాతం మంది నైపుణ్యం లేని వాళ్లే ఉన్నారు. ఇలా నైపుణ్యం లేని వర్కర్ల వేతనాల్లో కనీస వేతనాలు ఎవరికి అందడం లేదని ఇదే రిపోర్టు సూచిస్తుంది. అకస్మాత్తుగా దినదినాభివృద్ధి చెందిన ఇండస్ట్రీ 'గిగ్ వర్కర్ల' (జొమాటో, స్విగ్గి, బ్లింకిట్ మొద..) ఇం డస్ట్రీలో పనిచేస్తున్న వారి పరిస్థితి డోలాయమానంగా ఉంది. అనగా చేస్తున్న ఉపాధికి పొందుతున్న వేతనాలకు ఏ రకమైనటువంటి నిర్దిష్టత లేదు. అంతేకాకుండా సాంఘిక భద్రత కూడా కల్పించబడటం లేదు.

అందరికీ ఉపాధి కల్పించలేని అనుభవం అనేక దశాబ్దాలుగా ప్రభుత్వాల ముందున్నది. అందుకే దానికి పరిష్కారం మార్గం గానీ వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టాలని నాలుగు దశాబ్దాల క్రితమే నిర్ణయించారు. ప్రస్తుత పరిస్థితి ఏమంటే దాదాపు వత్తి నైపుణ్య కోర్సులన్నీ కనుమరుగైపోయి కేవలం ఇంజనీర్లను ఉత్పత్తి చేయడంలో దేశం పరిగెడు తోంది. ఇలా ప్రొడ్యూస్ చేయబడిన ఇంజనీర్లలో అత్యంత తక్కువ శాతం మందికి మాత్రమే మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నవి. పైన పేర్కొన్న నివేదిక ప్రకారం ఉపాధికై వేచి చూస్తున్న వారిలో 83శాతం యువత ఉన్నది. 2000 సంవత్సరంలో మొత్తం ఉపాధిదారులలో 35.2శాతం యువత ఉంటే 2022 నాటికి 65.7 శాతానికి పెరి గింది. ఒకవైపు నిరుద్యోగ యువత పెరుగుతుంటే ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలలో పరిష్కరించవలసింది పోయి కేవలం రాజకీయంగా ఓట్లు సీట్లకే ప్రయత్నిస్తుంటే కనీసం ఆర్థిక సలహాదారులు కూడా సరైన సూచనలు చేయకుండా ప్రభుత్వాలకు వంత పాడితే జరిగే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. కలవరపెట్టే మరో అంశమేమిటంటే ప్రభుత్వమూ కొందరు న్యాయవాదులను ఎగదోసింది. న్యాయ మూర్తులను ఎవరో ప్రభావితం చేస్తున్నారంటూ ఎన్నికలబాండ్లను బహిరంగ పరచకూడదని సుప్రీం లో పిటిషన్ వేసిన 'ఒక న్యాయకోవిదుడి'తో సహా 600మంది న్యాయవాదులు సిజెఐకి లేఖ రాశారు.

> ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బెయిల్ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కాకుండా కిందిస్థాయి న్యాయస్థానాలు పరిశీలిస్తున్నందుకు దానిపై ఉన్న ప్రభావితాన్ని ప్రశ్నించాలి. ఒక రాష్ట్రంలో హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వ్యక్తి ఉన్నఫలంగా రాజీనామా చేసి ఒక రాజకీయ పార్టీలో చేరి పార్లమెంటు స్థానానికి పోటీకి దిగుతున్నారంటే, ఒక తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌ను తన విధులు నిర్వర్తించమని సుప్రీంకోర్టు కోరాల్సి వస్తుందంటే వారు ఎవరి ప్రభావానికి గురవుతున్నట్లు? గతంలో మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో ప్రభుత్వాల మార్పిడుల్లో అర్ధరాత్రి పూట నిద్రలేచి మరీ సుప్రీంకోర్టు విధులను నిర్వర్తించింది. ఎవరి ప్రభావంతో అలా చేయాల్సి వచ్చిందో ప్రశ్నించట్లేదు!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ఎలక్టోరల్ బాండ్ల వివరాలనివ్వడానికి కోరినప్పుడు ఆ బాండ్ల వివరా లను ఇవ్వడానికి సమయం సరిపోదు అన్న ఎస్‌బిఐ సుప్రీంకోర్టు మొట్టికాయలతో వారం రోజుల్లోనే కావాల్సిన మొత్తం సమాచారాన్ని ఇచ్చింది. ఇక్కడ ఎవరు ఎవరిని ప్రభావితం చేశారు? ఎస్‌బిఐకి వకాల్త పుచ్చుకున్నది హరి సాల్వే గారే! ఇందులో సూటిగా ప్రశ్నించిన సుప్రీం కోర్టుది తప్పా? దాత వివ రాలను బహిర్గతపరిస్తే ఆదిష్ అగర్వాలకు వచ్చిన ఇబ్బందేమిటి?. ఎలక్టోరల్ బాండ్ల బాగోతం బయట పడ్డప్పటి నుంచీ ఇట్లాంటి వారంతా తెగ బాధపడిపో తున్నారేంటో? నిజానికి భారతదేశంలో న్యాయ వ్యవస్థలే కాదు అనేక దర్యాప్తు సంస్థలు ప్రభావితానికి గురవుతున్నాయి. ఈ న్యాయ వాదులు నిజంగా కోరుకుంటే ఒక టీవీ యాంకర్ అర్నాబ్ గోస్వామికి బెయిల్ ఇవ్వడానికి హాలిడే రోజు కూడా సుప్రీంకోర్టు పనిచేయడంపై ఉన్న ప్రభావి తాన్ని ప్రశ్నించాలి? అక్రమ కేసును బనాయించి పదేండ్లు జైల్లో పడేసి జీవితాన్ని నాశనం చేస్తుంటే ఇలాంటి విజ్ఞులు ఏమైనట్లు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బెయిల్ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కాకుండా కింది స్థాయి న్యాయస్థానాలు పరిశీలిస్తున్నందుకు దానిపై ఉన్న ప్రభావితాన్ని ప్రశ్నించాలి. ఒక రాష్ట్రంలో హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వ్యక్తి ఉన్నఫలంగా రాజీనామా చేసి ఒక రాజకీయ పార్టీలో చేరి పార్లమెంటు స్థానానికి పోటీకి దిగుతున్నారంటే, ఒక తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌ను తన విధులు నిర్వర్తించమని సుప్రీంకోర్టు కోరాల్సి వస్తుందంటే వారు ఎవరి ప్రభావానికి గురవుతున్నట్లు? గతంలో మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో ప్రభుత్వాల మార్పిడుల్లో అర్ధరాత్రి పూట నిద్రలేచి మరీ సుప్రీం కోర్టు విధులను నిర్వర్తించింది. ఎవరి ప్రభావంతో అలా చేయాల్సి వచ్చిందో ప్రశ్నించట్లేదు! ఒక ప్రధాన ప్రతిపక్షాన్ని, ఇతర రాజకీయ పార్టీలను దశాబ్దాల క్రిందటి ఇన్‌కంటాక్స్ కేసులను తవ్వి తీసి వారి అకౌంట్లను సీజ్ చేయడం, వేల కోట్ల రూపాయలు ఇన్‌కంటాక్స్ పెనాల్టీలు వేయడం వంటివన్నీ ఆ డిపార్ట్మెంట్ చేస్తుంటే అది ఎవరి ప్రభావం చేత జరుగుతున్నట్లు!

ఈ న్యాయవాదుల సమూహం నిజంగా స్పందించాలనుకుంటే నిర్మలా సీతారామన్ తన దగ్గర డబ్బు లేదు కాబట్టి ఎన్నికలలో పోటీ చేయలేదు అని చెప్పిన మాటని సుమోటోగా స్వీకరించి డబ్బుకు ఎన్నికలలో పోటీకి సంబంధం ఏముందో వెలికి తీయమని అభ్యర్థించాలి. అలా కాకుండా కేవలం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే నిర్ణయాలను తప్పుబడితే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది. ప్రతీ పౌరుడూ, ప్రతీ వ్యవస్థా ప్రభుత్వాన్ని నిశితంగా గమనించాలి, దాని ప్రతి అడుగునూ విమర్శనాత్మకంగా చూడకపోతే అధికార మత్తులో ఆశ్రిత పక్షపాతానికి తెర లేస్తూనే వుంటుంది. దానికి మంచి ఉదాహరణనే ఎలక్టోరల్ బాండ్ల బాగోతం.

రూ.ఐదు లక్షల మూలధనమున్న సంస్థ యాభై కోట్లు విరాళమిస్తున్నది, దేశంలోని ఫార్మాసూటికల్ కంపెనీలన్నీ కోట్ల రూపాయల్ని విరాళాలుగా ఇస్తున్నాయి! కానీ సమాజంలో నెలకొంటున్న కొత్త పోకడేమంటే విమర్శనాత్మకంగా కాకుండా ప్రభుత్వాన్ని పొగుడుతూ, సమస్యలకు తమను తామే నిందించుకునే ధోరణి పెరుగుతోంది! నిరంతరం ప్రభుత్వాలను ప్రశ్నించి ప్రజల పక్షాన, ముఖ్యంగా కార్మికుల పక్షాన నిలబడే కమ్యూనిస్టులకు ఆదరణ అందుకే తగ్గుతుందేమో! ■





ప్రశ్నించే గొంతు పార్లమెంటులో ఉండాలి

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోన్న మోడీ
- మతోన్మాద బీజేపీని గద్దె దించాలి
- కార్మిక, రైతాంగ సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం)
- భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి : సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్ర సమస్యలపై ప్రశ్నించే గొంతు పార్లమెంటులో ఉండాలని, అందుకు సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్‌లో వుల్లంపల్లి సాయిలు అధ్యక్షతన జరిగిన పార్టీ శాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి హిందుత్వం పేరుతో పబ్బం గడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే విధంగా మోడీ విధానాలున్నాయని వివరించారు. గడిచిన పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ, కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ కార్మికుల, రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించిందని తెలిపారు. ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం)ని పార్లమెంట్‌కు పంపితేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా బడుగు బలహీన, కార్మిక, రైతాంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల నాయకులు తేలు ఇస్తారి, వుల్లంపల్లి నరసవ్వ, కానుగుల రాజు, సున్నం యాదగిరి, దయ్యాల పోశయ్య, కర్రోళ్ల ఎల్లయ్య, దండు రవి, తేలు నవనీత, మంజుల, కనుకవ్వ, లింగవ్వ, ఇందిరా, బీడీ, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



రైతుల పట్ల

బీజేపీ, బీఆర్‌ఎస్‌ది మొసలి కన్నీరు

- ఐదేండ్లు ఎక్కడున్నావ్ బండి సంజయ్..
- విభజన హామీల అమలు ఏమైంది..! : రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రంలో పదేండ్ల కాలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఏనాడు ఆదుకోని బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఉదయం మార్నింగ్ వాక్ చేశారు. వార్డుల్లోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న బండి సంజయ్.. ఎప్పుడూ ప్రజా సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఎన్నికలు రావడంతో బీజేపీ, బీఆర్‌ఎస్‌కు రైతుల బాధలు గుర్తుకొస్తున్నాయని ఆరోపించారు. బండి సంజయ్ రాష్ట్రంలో దీక్ష చేయడం కంటే రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఢిల్లీ వెళ్లి నరేంద్ర మోడీ దగ్గర దీక్ష చేయాలని సూచించారు. వర్షాకాలంలో వర్షాలు పడలేదని, గ్రౌండ్ లెవెల్ వాటర్ పడిపోతున్నాయని, అందుకే నీటి ఎద్దడి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్ వల్లే కరువు వచ్చిందన్న వ్యక్తులు కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఓట్ల కోసం మొన్నటి దాక రాముడి ఫొటో పెట్టుకుని నరేంద్ర మోడీ ఫొటో బంద్ చేశారన్నారు. కాళేశ్వరం మునిగితే, కుంగితే సలహాలు ఇవ్వని కేసీఆర్.. పొలాల బాట పట్టారన్నారు. కరువును రాజకీయం చేస్తూ రైతులను రెచ్చగొడుతూ రైతుల పొలాల దగ్గర రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్‌తో కలిసొస్తే ప్రధానమంత్రి దగ్గర ప్రకృతి వైపరీత్యం సహకారం తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వానికి సహకరించి కేంద్రంపై ఒత్తిడి తెద్దామని తెలిపారు. అనంతరం హుస్నాబాద్ పట్టణం ఆరేపల్లిలో ఇటీవల మరణించిన కాశబోయిన ప్రభాకర్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, మండల అధ్యక్షులు బంక చందు, మడప జైపాల్ రెడ్డి, చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బాధితుల నుంచి వివరాలను తీసుకుంటున్న డీఎస్పీ, ఎస్పై

కల్తీ కల్లు తాగి

ఆరుగురికి అస్వస్థత

- ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ - వేములవాడ రూరల్

కల్తీ కల్లు తాగి ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మంగళవారం జరిగింది. అస్వస్థతకు గురైన సురేష్, ప్రకాష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, రాజును గ్రామస్తులు వేములవాడలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. డీఎస్పీ నాగేంద్రాచారి, రూరల్ ఎస్ఐ మారుతి ఆస్పత్రికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అవకాశవాదులను చిత్తుగా ఓడించాలి



బీజేపీలో ఉంటే నీతిపరులు.. లేదంటే అవినీతిపరులా ?

- భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి : రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఎండి. జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, బండ శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. దేశంలో పదేండ్ల నరేంద్రమోడీ పాలనలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించారని చెప్పారు. ధరల మీద ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. 50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వరంగ కంపెనీలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టడం, ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా అమలు చేసేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ప్రశ్నించిన వారిని దేశ ద్రోహులుగా ముద్ర వేస్తూ.. ప్రతిపక్ష పార్టీల నాయకులపై సీబీఐ, ఈడీ, ఐటీ దాడులు చేయిస్తోందన్నారు. బీజేపీలో ఉన్నంత అవినీతిపరులు మరే పార్టీలో లేరని చెప్పారు. బీజేపీలోకి పోతే నీతిపరులవుతారు.. లేకుంటే అవినీతిపరులా అని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్ల అవినీతికి పాల్పడింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. బీజేపీకి ఓటు వేయాలని వస్తే ఊరి బయటి నుండే వెళ్లగొట్టాలని పిలుపునిచ్చారు.

భువనగిరి పార్లమెంట్ స్థానంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ ప్రతిష్టను పెంచేందుకు సైనికుల్లా పనిచేయాలన్నారు. జహంగీర్‌కు అత్యధికంగా ఓట్లు వేయించి నైతిక విజయం సాధించాలన్నారు. అమరవీరుల ఫొటోల సాక్షిగా కమ్యూనిస్టుల ఓట్లు కమ్యూనిస్టులకే వేసుకుందామని ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

భువనగిరి కమ్యూనిస్టుల ఉద్యమాలకు పుట్టినిల్లు : సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్

భువనగిరి కమ్యూనిస్టు ఉద్యమాలకు పుట్టినిల్లు అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఏ చెట్టును, ఏ గుట్టను కదిలించినా దానికో పోరాట చరిత్ర ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో ఎర్రజెండా కనబడుతుందని చెప్పారు. మునుగోడులో కందాల రంగారెడ్డి, నకిరేకల్‌లో నర్రా రాఘవరెడ్డి, తుంగతుర్తిలో భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, జనగామలో ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, ఆలేరులో ఆరుట్ల రామచంద్రారెడ్డి, సుశీల, దుంపల మల్లారెడ్డి, భువనగిరిలో రావి నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నంలో కొండిగాని రాములు, ముస్కు నర్సింహా ప్రజల మనసులో చెరగని ముద్ర వేశారన్నారు. మహోన్నతులను కన్న ఈ నేలపై సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. తనను గెలిపిస్తే సాగునీటి కోసం పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం, బస్వాపురం, గంధమల్ల, దేవాదుల ప్రాజెక్టులను పూర్తిచేసే విధంగా పనిచేస్తానన్నారు. విద్య, వైద్యం సమస్యలతో సతమతమవుతున్న ఈ ప్రాంత ప్రజల కోసం పోరాడుతానన్నారు. కమ్యూనిస్టులది ఉద్యమ చరిత్ర అన్నారు. మిగతా పార్టీలది బతుకు చరిత్ర అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్, బట్టుపల్లి అనురాధ, నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, పీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కట్ల నర్సింహా, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, చౌటుప్పల్ మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ హార్డ్‌డిస్క్‌లు ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణ కోసం మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును తమ కస్టడీకి ఇవ్వాలంటూ దర్యాప్తు అధికారులు పెట్టుకున్న పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును బుధవారానికి వాయిదా వేశారు. మొత్తమ్మీద, ఒకవైపు పోలీసు అధికారుల నేరాన్ని ఈ కేసులో నిరూపించటానికి అవసరమైన ఆధారాలను సేకరిస్తున్న స్పెషల్ టీం అధికారులు.. మరోవైపు, ఫోన్‌ట్యాపింగ్‌లకు ప్రధాన సూత్రధారులుగా వ్యవహరించిన అప్పటి బీఆర్‌ఎస్ నాయకులకు సంబంధించిన కూపీని జాగ్రత్తగా లాగుతున్నట్టు తెలిసింది. రాజకీయ ప్రముఖులపై తాము చేతులు వేసే ముందు దానికి తగ్గ ఆధారాలను పక్కాగా సేకరించి అడుగు వేయాలని ప్రస్తుత పొలిటికల్ బాస్‌ల నుంచి దర్యాప్తు అధికారులకు ఆదేశాలున్నట్టు తెలిసింది. ప్రధానంగా, ప్రభాకర్‌రావును అదుపులోకి తీసుకొని విచారించాకే.. అప్పటి రాజకీయ ప్రముఖుల పాత్ర గురించి ఒక అంచనాకు దర్యాప్తు అధికారులు వచ్చే అవకాశమున్నదని తెలిసింది.

భుజంగరావు, తిరుపతన్నకు ఈ నెల 6 వరకు రిమాండ్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నకు ఈనెల 6వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను విధిస్తూ నాంపల్లి కోర్టు న్యాయమూర్తి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు, గత ఐదు రోజులుగా వీరిద్దరినీ తమ కస్టడీలో ఉంచుకొని విచారించిన స్పెషల్‌టీం అధికారులు.. గడువు పూర్తి కావటంతో మధ్యాహ్నం కోర్టులో హాజరుపర్చారు. అనంతరం వారిద్దరికీ న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించారు. కాగా, తాము స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎస్ఐబీ) ఓఎస్డీ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు భుజంగరావు, తిరుపతన్న అంగీకరించారని కోర్టుకు సమర్పించిన వీరిద్దరి రిమాండ్ రిపోర్టులో దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.

పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించండి



- ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : సీఈవో వికాస్‌రాజ్‌కు టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు కల్పించి, ఎన్నికలు సజావుగా సాగటానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్‌రాజ్‌ను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతి 800 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలనీ, లేదంటే 800 మంది ఓటర్లు దాటిన ప్రతి పోలింగ్ స్టేషన్‌కూ ఒక అదనపు పోలింగ్ అధికారిని కేటాయించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి ఆహారం, కనీస సౌకర్యాలు కల్పించడానికి కఠినమైన ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. గత ఎన్నికల్లో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లోని పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు ఏకరూప వేతనం చెల్లించాలని సూచించారు. గతేడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొన్ని నియోజకవర్గాల్లో రూ.2,400 అంతకంటే ఎక్కువ చెల్లించగా, కొన్నింటిలో రూ.1,600 చెల్లించారని గుర్తు చేశారు. దీంతో ఉద్యోగుల్లో తీవ్ర అశాంతి నెలకొందని తెలిపారు. వచ్చేనెల 13న రిసెప్షన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి వారి నివాస స్థలాలకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్నవారు, శారీరక వైకల్యం ఉన్న వారు, ఏడాదిలోపు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయించాలనీ, జిల్లా ఎన్నికల అధికారుల (డీఈవో)కు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అర్హత కలిగిన పోలింగ్ సిబ్బంది అందరికీ తుది శిక్షణా తరగతి రోజే పోస్టల్ బ్యాలెట్ అందజేసి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలిగించాలని సూచించారు. ఈ అంశాలను పరిశీలించి, డీఈవోలకు అవసరమైన సూచనలను జారీ చేయాలని తెలిపారు.

దాడులు ఆపండి

- తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ, సీపీఈపీ సంఘాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామాల్లో ప్రాథమిక సేవలందిస్తున్న తమపై వైద్యారోగ్యశాఖ, డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు చేయకుండా నిలువరించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ, సీపీఈపీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు ఆ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారు పట్టణాలు, నగరాలు వెళ్లేంత వరకు ప్రాథమిక చికిత్స అందించేది తామేనని తెలిపారు. అలాంటి తమపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తమకు అండగా ఉంటామని ఆ పార్టీ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పేదలకు అండగా ఉంటున్న తమ ఆత్మస్థైర్యాన్ని దాడులతో దెబ్బతీయకుండా చూడాలని కోరారు.

అదే విధంగా ప్రతి ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రాథమిక వైద్యానికే తమ సేవలను పరిమితం చేయాలని సూచించారు.

కేసీఆర్ దురహంకారంతో వ్యవహరించారు

- ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయాలు నడిపారు
- కేటీఆర్ పరువు నష్టం దావాకు బెదరం : కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్లపాటు కేసీఆర్ దురహంకారంతో వ్యవహరించారని కాంగ్రెస్ సీనియర్ నేత కేకే మహేందర్‌రెడ్డి విమర్శించారు. దానికనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను ఎంచుకుని ఆయన రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాలంలో ఆయన కుటిల బుద్ధితోనే రాష్ట్రాన్ని పరిపాలించారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత నెల రోజుల నుంచి ఫోన్ ట్యాపింగ్ అంశంపై చర్చ నడుస్తున్నదని తెలిపారు. అటువంటి చర్యలు రాజ్యాంగ విలువలకు, పౌరహక్కులకు తూట్లు పొడిచాయన్నారు. నాటి నుంచి నేటి వరకు న్యాయ ప్రకారంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ కేటీఆర్ పరువు నష్టం దావాకు ఎవరు భయపడతారని తెలిపారు. దొంగే దొంగ అన్నట్టుగా పిచ్చి ముదిరి పాకాన పడినట్టుగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ప్రభుత్వ కాలంలో దీర్ఘకాలికంగా ఆర్టీసీలో పనిచేసి స్వల్పకారణాలతో తొలగించబడిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు వంటి వివిధ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 1,500 పైగా చిన్నచిన్న ఉద్యోగులను స్వల్పకారణాలతో విధుల నుంచి తొలగించడంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలగించిన ఆర్టీసీ కార్మికులందరూ సుమారు ఐదు నుంచి 20 ఏండ్లపాటు నిరంతరంగా సంస్థ కోసం సేవలందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాలంలో బస్సుల కండిషన్‌లు, టికెట్ల మిషన్‌లు వంటి వాటిని సరైన రీతిలో నిర్వహించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. ఈ తప్పిందాలకు చిన్నచిన్న ఉద్యోగులను బాధ్యులుగా చేయడం విచారకరమని పేర్కొన్నారు. ఆర్టీసీలో భర్తీ చేయాల్సిన పోస్టులున్నాయనీ, వాటిలో ఈ తొలగించబడిన ఉద్యోగులను భర్తీచేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ఈనెలాఖరుకు టెన్త్ ఫలితాలు!

- నేటినుంచి మూల్యాంకనం ప్రారంభం
- ముగిసిన పది పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షలు గతనెల 18 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. బుధవారం నుంచి ఈనెల 11వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కొనసాగనుంది. 18 జిల్లాల్లో 19 మూల్యాంకన కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో రెండు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలున్నాయి. ఈనెలాఖరుకు పదో తరగతి ఫలితాలను విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.

టెన్త్ పరీక్షకు 95.60 శాతం హాజరు

పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా మంగళవారం ఎనిమిదో రోజు ఓఎస్ఎస్‌సీ పేపర్-2 పరీక్షను నిర్వహించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 91 మంది దరఖాస్తు చేస్తే, 87 (95.60 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. నలుగురు (4.40 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

కాజీపేట రైల్వే లోకో డిపో నిర్వీర్యం

- మూడు లింకుల తరలింపు
- కార్మికుల అభ్యంతరాలతో తాత్కాలిక నిలుపుదల



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాజీపేట రైల్వే జంక్షన్‌లోని క్రూ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ను నిర్వీర్యం చేయడానికి రైల్వే ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుండే కాజీపేట జంక్షన్‌లోని సీసీసీ నుంచి మూడు రైల్వే లింకులను సికింద్రాబాద్‌కు తరలించారు. మరో మూడింటినీ తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. దాంతో స్పందించిన లోకోపైలట్లు, రైల్వే సంఘాలు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.. రైల్వే ఉన్నతాధికారులతో చర్చించిన నేపథ్యంలో తరలింపును తాత్కాలికంగా నిలిపివేశారు. మంగళవారం సికింద్రాబాద్‌లో రైల్వే సంఘాల ప్రతినిధులతో రైల్వే ఉన్నతాధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది.

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కాజీపేట రైల్వే జంక్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కూడలి కాజీపేట రైల్వే జంక్షన్ కావడం గమనార్హం. దాంతో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని, రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. గతంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో ఏర్పాటు చేయాల్సిన దాన్ని పంజాబ్‌కు తరలించి అన్యాయం చేశారు. అనంతరం పలు యూనిట్‌లను కాజీపేటకు ప్రకటించినా ఏర్పాటు చేయలేదు. తాజాగా స్థానికంగా ఉన్న యూనిట్‌లను సైతం ఇతర ప్రాంతాలకు తరలించి కాజీపేట జంక్షన్ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చేలా రైల్వే అధికారులు కుట్రలు చేయడం నిత్యకృత్యమైంది. ఈ క్రమంలోనే తాజాగా క్రూ లింక్‌లను సికింద్రాబాద్‌కు తరలించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దాంతో లోకోపైలట్లు, రైల్వే యూనియన్ ప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులను నిలదీశారు.

మసకబారుతున్న కాజీపేట జంక్షన్

కాజీపేట జంక్షన్ నుంచి 6 రైళ్ల లింకులు మణుగూరు-కాజీపేట, కాజీపేట-మణుగూరుకు వెళ్లే మణుగూరు ఎక్స్‌ప్రెస్, కాజీపేట-సిర్పూర్ కాగజ్‌నగర్, కాగజ్‌నగర్-కాజీపేట కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, బల్లార్షా-కాజీపేట, కాజీపేట-బల్లార్షా భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రూట్ల లింక్‌ను సికింద్రాబాద్‌కు తరలించి అక్కడి నుంచి ఆపరేటింగ్ చేయాలని ఆదేశించారు. కాజీపేట నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తున్న క్రూ లింక్‌ల వల్ల తమపై పనిభారం పడుతుందని, రైల్వే శాఖకు లాభం ఉండదని లోకో పైలట్లు వాపోతున్నారు.

మరో డోర్నకల్‌గా కాజీపేట..

డోర్నకల్ జంక్షన్, బెల్లంపల్లిలోని రైల్వే లోకో పైలట్లు డిపోను దఫాలవారీగా ఈవిధంగానే గతంలో తరలించడంతో లోకోపైలెట్ల డిపోలను నిర్వీర్యం చేశారు. ఈ క్రమంలోనే కాజీపేట జంక్షన్‌లోనూ ఉన్నతాధికారులు వ్యవహరించడంపై లోకో పైలట్లు మండిపడుతున్నారు. గతంలోనూ కాజీపేట జంక్షన్ నుంచి పలు క్రూలను విజయవాడకు తరలించారు. ఈ క్రమంలో రైల్వే యూనియన్ నేతలు, ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో సికింద్రాబాద్ నుంచి పలు క్రూ లింక్‌లను కాజీపేటకు కేటాయించారు. తాజాగా రెండ్రోజుల క్రితం రైల్వే ఉన్నతాధికారులు మూడు క్రూ లింక్‌లను సికింద్రాబాద్‌కు తరలించి క్రమక్రమంగా ఇతర క్రూ లింక్‌లను కూడా తరలించడానికి రంగం సిద్ధం చేశారు. దీనిపై రైల్వే సంఘాల ప్రతినిధులు, లోకో పైలట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో తరలింపును తాత్కాలికంగా నిలిపివేసిన అధికారులు.. మంగళవారం సాయంత్రం సికింద్రాబాద్‌లో రైల్వే సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దీనిపై పలు నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.





బీజేపీ ఎదిగితే బీఆర్ఎస్ బలాన్ని కోల్పోవడం ఖాయం

- నిన్న పక్కనే ఉండి నేడు అక్కసు వెళ్లగక్కుతున్నారు
- మంద కృష్ణ నినాదం, విధానం సరైంది కాదు
- నియోజకవర్గ అభివృద్ధికిఅధికార పార్టీలోకి వెళ్లక తప్పలేదు : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్రంలో బీజేపీ బలపడితే బీఆర్ఎస్ బలాన్ని కోల్పోయి ప్రమాదంలో పడాల్సిన పరిస్థితి లేకపోలేదని కాంగ్రెస్ నేత, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ బలంగా దూసుకొస్తున్నదని, అది తెలంగాణ అభివృద్ధికి ఏ రకంగానూ మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాలవారు ఐక్యంగా ఉంటున్నారని, బీజేపీ వల్ల లేని కుల వ్యవస్థ, మతోన్మాదం పెరిగిపోతుందని ఇది రాష్ట్ర ప్రజలకు శ్రేయస్కరం కాదని అన్నారు. దళితులపై దాడులు చేస్తూ, మహిళలపై హత్యలు మానభంగాలు చేస్తూ, చర్చిలపై దాడులు చేస్తూ తగలబెడుతూ, ముస్లిం మైనారిటీలను టెర్రరిస్టులుగా చిత్రీకరిస్తూ సమాజంలో అశాంతిని సృష్టిస్తున్నదని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న బీజేపీకి ఓటు వేయమని అడుగుతున్న మంద కృష్ణను కోరేది ఒక్కటేనని, తనపై కోపముంటే ఉండొచ్చుగాక, అంబేద్కర్ వాదాన్ని విడిచి, మనువాదాన్ని ప్రోత్సహించవద్దని సూచించారు. మనువాదాన్ని ప్రోత్సహిస్తూ అంబేద్కర్ వాదాన్ని తొక్కి పట్టి దళితవాదాన్ని అణిచివేస్తూ, రిజర్వేషన్లను ఎత్తివేసి ఆగం చేయాలని చూస్తున్న బీజేపీని ఎలా నమ్ముతున్నారని ప్రశ్నించారు. మంద కృష్ణ నినాదం, విధానం సరైంది కాదని, దళిత సమాజం క్షమించదని అన్నారు. తన పక్కనే ఉండి కూడా నేడు ప్రజలకోసం తీసుకున్న నిర్ణయంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో ఎంపీ అయ్యానని, జనవరి 2017లో కేసీఆర్ పిలిచి ఈ రాష్ట్రానికి తెలంగాణ అభివృద్ధికి తన అవసరమని చెబితే డిప్యూటీ సీఎం చేశారని అన్నారు. 2024లో ఏఐసీసీ, పీసీసీ కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించి అవకాశం ఇస్తే వెళ్లానని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నీతి, నిజాయితీగా ఉండి సమర్థుడు అనే పేరు తెచ్చుకున్నానని, అదే పెట్టుబడిగా భావించానని అన్నారు. ఓ వ్యక్తి రెండు నెలల నుంచి పార్టీలో చేర్చుకోమని తిరుగుతున్నాడని, తనని మాత్రం ఇంటికి వచ్చి ఆహ్వానిస్తేనే వెళ్లానని అదే తేడా అని స్పష్టంచేశారు. కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ అంటే గౌరవమని, పార్టీ స్థితిగతులపై పట్టించుకోకపోవడం వల్లే నష్టం జరిగే అవకాశం ఉందని ఆలోచించాలని హితవు పలికారు. తాను చిత్తశుద్ధి, నీతి నిజాయితీగా పనిచేశానని, తనపై వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు మనువరాలు వయస్సు కలిగిన అభ్యర్థిపై ఓడిపోవడం, పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో ఉండి చేస్తున్న తీరు వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ప్రజల చేతుల్లో అవమాన పడిన రసమయి తనకు చావు డప్పు కొడతానని మాట్లాడుతున్న తీరుపై ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా వారి తీరు మార్చుకోకపోతే ఇబ్బందుల పాలవుతారని హెచ్చరించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి తన కూతురు కడియం కావ్యను ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో ఆయన వెంట ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కడియం అభిమానులు, ప్రజా, పార్టీ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

24 గంటల్లో కూడవెళ్లి వాగుకు నీళ్లు విడుదల చేయాలి

- చేయకుంటే మేమే గేట్లు ఎత్తుతాం : ఎమ్మెల్యే హరీశ్‌రావు
- కాలం తెచ్చిన కరువు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరువు
- ఎండిన, వడగండ్లకు నష్టపోయిన పంట ఎకరాకు రూ. 25వేలు పరిహారం ఇవ్వాలి
- రైతులను ఆదుకోవాలని కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందించిన హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

దుబ్బాక నియోజకవర్గంలోని కూడవెళ్లి వాగుకు వెంటనే నీళ్లు విడుదల చేయాలని, మంత్రులు, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తమ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తీసుకెళ్లారని, 24 గంటల్లో వాగుకు నీళ్లు విడుదల చేయని పక్షంలో మల్లన్న సాగర్‌ను ముట్టడించి, తామే.. గేట్లు ఎత్తుతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరికి బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి బోగస్ మాటలను పక్కనపెట్టి రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పొలం బాట పట్టిన తరువాతనే కాంగ్రెస్ ప్రభుత్వం పంటల విషయంలో కండ్లు తెరిచిందన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని తెలిపారు. కేసీఆర్ ఈ నెల 5న కరీంనగర్‌కు వెళ్తున్నారని, అందుకే ప్రభుత్వం గాయత్రి పంప్ హౌజ్ నుంచి నీరును ఎత్తిపోస్తుందని, నాగార్జునసాగర్ కాలువ నుంచి నీటిని విడుదల చేస్తుందని అన్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యం వల్లనే పంట నష్టం జరిగిందని తెలిపారు. దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్టుగా ఉంది సర్కారు తీరు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన, వడగండ్ల వానకు నష్టపోయిన పంటలకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, పంటలకు రూ.500 బోనస్ పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను దగా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క మంచి పని కూడా చేయకుండా పథకాల్లో కోతలు పెట్టి వికృత ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 200 మంది రైతుల ఆత్మహత్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవహేళనగా మాట్లాడటం సరికాదన్నారు. విపక్ష పార్టీ నాయకులపై కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ రైతులను ఆదుకోవడంపై కాంగ్రెస్‌కు లేదని ఫైర్ అయ్యారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా ఎండలేదని, కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతున్నాయని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీల అమలుపై చర్చకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులకు సవాల్ విసిరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, గుండు భూపేష్, రాజనర్సు, రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మాణిక్య రెడ్డి, బాలమల్లు, సారయ్య, సోమిరెడ్డి, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'బీ' ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్సేమో?

- బీజేపీ శాసనసభా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నదని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. బిల్లుల క్లియరెన్స్ కోసం 'బీ' ట్యాక్స్ పేరుతో 8 నుంచి 9 శాతం కమీషన్ తీసుకుంటున్నారని చెప్పారు. 'బీ' ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ ఏమో తనకు తెలియదని మంగళవారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. భూ కబ్జాలు చేసిన కేకే, రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరారనీ, హస్తం పార్టీలో వారు చేరగానే కడిగిన ముత్యాలు అయ్యారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు.

చీకటి బతుకులు...!



- వృద్ధులు, పేదలపై కనికరం చూపని మోడీ ప్రభుత్వం
- 2011 నుంచి ఎదుగూ బొదుగూ లేని పెన్షన్ బడ్జెట్
- సవాలక్ష నిబంధనలతో దూరమవుతున్న లబ్దిదారులు
- ధరలు ఆకాశాన్ని తాకుతున్నా నామమాత్రపు పింఛనే దిక్కు

న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు భారతావని సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో వృద్ధుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం ఏం చేసింది? పేదలు, వితంతువులు, దివ్యాంగుల జీవితాలు ఎలా ఉన్నాయి? సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ నినాదం ఏ మేరకు ఫలితాన్ని ఇచ్చింది? వృద్ధులకు కల్పించిన రాయితీలను కోవిడ్ అనంతరం రైల్వే శాఖ ఎందుకు పునరుద్ధరించలేదు? వంటి ప్రశ్నలకు ఈ సందర్భంగా సమాధానాలు వెతకాల్సిన అవసరం ఉంది. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద వృద్ధులకు అందజేస్తున్న పెన్షన్ సొమ్ము 2011 నుంచి ఎదుగూ బొదుగూ లేకుండా స్థిరంగా ఉంది. అందులో ఏ మాత్రం పెరుగుదల కన్పించడం లేదు. మోడీ పాలనలో గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమానికి ప్రతి బడ్జెట్‌లోనూ రూ.9,500 కోట్లు మాత్రమే కేటాయిస్తూ వచ్చారు. బడ్జెట్ మొత్తం పెరుగుతున్నప్పటికీ ఈ పద్దుకు మాత్రం కేటాయింపులు అలాగే ఉంటున్నాయి. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టిన తర్వాత కూడా బాండ్ల ముద్రణ కోసం మోడీ ప్రభుత్వం అక్షరాలా రూ.10,000 కోట్లు ఖర్చు చేసి బూడిదలో పోసింది. కానీ వృద్ధులకు అందించే పెన్షన్ సొమ్మును మాత్రం పెంచలేదు.

నామమాత్రపు పెన్షన్‌తో సరి

2014-2015 బడ్జెట్‌లో ఎన్ఎస్ఏపీ కేటాయించింది 0.58%. ఇది ప్రస్తుత బడ్జెట్ లో 0.2 శాతానికి పడిపోయింది. మరోవైపు పన్నులు ఎగవేసిన బడా కార్పొరేట్ సంస్థలకు రూ.2.84 లక్షల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనాలు కల్పించారు. వితంతువులు, దివ్యాంగులకు గతంలో రూ.200 నెలసరి పెన్షన్ ఇచ్చే వారు. దానిని 2012లో రూ.300కు పెంచారు. నిత్యావసరాలైన పప్పులు, నూనెల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే ముష్టివాడికి విదిల్చినట్లు నామమాత్రంగా పెన్షన్ అందిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది.



కఠిన నిబంధనలతో...

పోనీ ఎన్ఎస్ఏపీలో అర్హులందరికీ స్థానం కల్పించారా అంటే అదీ లేదు. అర్హతలకు సంబంధించి కఠినమైన నిబంధనలు విధించడంతో పెద్ద సంఖ్యలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అర్హతలకు సంబంధించి ప్రభుత్వం ఎన్నడో కాలం చెల్లిన 2011 నాటి సమాచారంపై ఆధారపడుతోంది. మహిళల వయసు 40-60 సంవత్సరాల మధ్య ఉంటేనే ఈ కార్యక్రమం కింద లబ్ది పొందేందుకు అర్హులు. ఇక దివ్యాంగులు 80 శాతానికి పైబడి శారీరక వైకల్యం కలిగి ఉండాలి. దీంతో ఆర్థిక సాయం అవసరమైన కోట్లాది మందికి అది అందకుండా పోతోంది. దేశంలో 78 శాతం మంది వృద్ధులకు పెన్షన్ లభించడం లేదని నిటి ఆయోగ్ గత నెలలో విడుదల చేసిన నివేదికలో తెలియజేసింది. వీరిలో సుమారు 70 శాతం మంది తమ నెలవారీ ఖర్చుల కోసం కుటుంబసభ్యులు, బంధువులపై ఆధారపడాల్సి వస్తోంది.

ఏ రంగమైనా అదే పరిస్థితి

ఇక అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వారికి అటల్ పెన్షన్ యోజన వంటి పింఛను పథకాలేవీ అందుబాటులో లేవు. ఎందుకంటే వారు సాధారణ సంక్షేమ పథకాలతో అనుసంధానమై ఉన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల నమోదు కోసం ప్రారంభించిన ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఇప్పటి వరకూ కేవలం 29.48 కోట్ల మందే తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు. సంఘటిత రంగంలో పనిచేసే వారి కోసం 2019లో ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్-ధన్ (పీఎం-ఎస్‌వైఎం) పేరిట కంట్రిబ్యూటరీ వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీనికి 2023-24లో రూ.350 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరపగా ప్రస్తుత బడ్జెట్‌లో రూ.177 కోట్లు మాత్రమే కేటాయించారు. 2019-2024 మధ్యకాలంలో ఈ పథకంలో కేవలం 50 లక్షల మంది మాత్రమే చేరారు. గత సంవత్సరం జనవరి, జూన్ మధ్య కాలంలో 21 శాతం మంది లబ్దిదారులు ఈ పథకం నుంచి బయటికి వచ్చారు.

తగ్గుతున్న లబ్దిదారులు

దేశంలో ఆరు కోట్ల మంది నిరుపేదలు ఉన్నారని ఇండియా ఏజింగ్ నివేదిక చెబుతోంది. వీరిలో సుమారు కోటి మంది ఎలాంటి ఆదాయం లేకుండా బతుకులు నెట్టుకొస్తున్నారు. అయినప్పటికీ వృద్ధాప్య పథకాల లబ్దిదారుల సంఖ్య తగ్గడం గమనార్హం. 2012లో లబ్దిదారుల సంఖ్య 2.27 కోట్లు ఉండగా ఇప్పుడు వారి సంఖ్య 2.21 కోట్లకు పడిపోయింది. పేదలకు అందిస్తున్న సాయాలపై మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. భారీ ప్రకటనలు, పోస్టర్లతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. కేంద్రం తగినన్ని నిధులు ఇవ్వకపోవడంతో సామాజిక ఆర్థిక సహాయ కార్యక్రమాల కోసం రాష్ట్రాలు కేంద్రం కంటే ఐదు నుండి పది రెట్లు ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

బడా సంస్థలకే రాయితీలు

ప్రతి వృద్ధుడికీ మూడు వేల రూపాయల నెలవారీ పెన్షన్ (మొత్తం ఖర్చు రూ.5.36 లక్షల కోట్లు) ఇస్తే ఖజానాపై పెనుభారం పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇదే ప్రభుత్వం 2014-15, 2022-23 మధ్యకాలంలో బడా కార్పొరేట్ సంస్థలకు సుమారు రూ.15 లక్షల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనాలు కల్పించింది.

హైకోర్టులో ఎన్నికల లబ్ధికి యత్నిస్తే ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేస్తామనీ, ఇప్పటికిప్పుడే వాదనలు విని ఉత్తర్వులు జారీ చేయాలంటే వీలు కాదని స్పష్టం చేసింది. అవినీతి జరిగిందని మీడియా కథనాలను ఆధారంగా పిల్స్ వేయడం కాదనీ, అవినీతి జరిగిందని చెప్పడానికి పిటిషనర్లు ఎలాంటి ఆధారాలు చూపుతున్నారో చెప్పాలని కోరింది. అధ్యయనం, పరిశీలన చేయకుండా మీడియా కథనాల ఆధారంగా పిల్స్ వేసే ఎలాగని ప్రశ్నించింది. ఇవి ప్రజా ప్రయోజన వ్యాజ్యాలా లేక ప్రచార వ్యాజ్యాలా? అని వ్యాఖ్య చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ.పాల్, బి.రామ్మోహన్‌రెడ్డి. వ్యక్తిగత హోదాలో, ప్రొఫెసర్ కోదండరామ్ రెడ్డి, ముదుగంటి విశ్వనాథరెడ్డి, బక్కా జడ్సన్ విడివిడిగా వేసిన



పిల్స్‌ను మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టిన సందర్భంగా పైవిధంగా ప్రశ్నలు వేసింది. సీబీఐ దర్యాప్తు అంశంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని ఆదేశించింది. విచారణను ఈ నెల 8కి వాయిదా వేస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ ఆరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది.విచారణ సందర్భంగా పిల్స్ వేసిన పిటిషనర్లను ఉద్దేశించి కీలక ప్రశ్నలు వేసింది. ముడుపులు చేతులు మారాయని ఎలా తెలుసనీ, అక్రమాలు జరిగాయని ఎలా చెబుతున్నారనీ, అవినీతి జరిగిందని చెప్పడానికి ఆధారాలు ఏమిటని ధర్మాసనం ప్రశ్నించింది. 2016లో ప్రాజెక్టు ప్రారంభిస్తే ఇప్పటి వరకు ఏం చేశారనీ, అవినీతిపై అధ్యయనం చేశారా లేక పరిశోధన చేశారా? అని కూడా ప్రశ్నించింది. మీడియాలో వచ్చిన కథనాలు మినహా ఆధారాలు ఏమున్నాయనీ, అవినీతిపై ఏ అధికారికి ఫిర్యాదు చేశారనీ, ఆ అధికారి ఏం చర్యలు తీసుకున్నారో కూడా వివరించాలని కోరింది. కాళేశ్వరంపై గత ఉత్తర్వుల జారీని పరిశీలించకుండా ఇప్పటికిప్పుడే విచారణ చేయాలంటే ఎలాగని ప్రశ్నించింది. ఈ రోజే విచారణ పూర్తి చేసి తప్పు చేసిన అక్రమార్కులను జైళ్లకు పంపాలా, ప్రభుత్వ వాదనలు వినకుండానే ఉత్తర్వులు జారీకి అవకాశం లేదని తెలియదా? అని కూడా ప్రశ్నించింది.

పిల్స్‌ను విడివిడిగా విచారణ చేపట్టాలని, పాల్ వేసిన పిల్‌ను విడిగా విచారణ చేయాలంటూ బక్క జడ్సన్ లాయర్ ఎస్. శరత్ కోరడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. ఇదే మీ వైఖరి అయితే తిరస్కరిస్తూ ఆర్డర్ ఇస్తామని చెప్పింది. ప్రొఫెసర్ కోదండరాం లాయర్ వాయిదా వేయాలని కోరుతున్నారనీ, ఒకే అంశంపై వేర్వేరుగా విచారణ చేయబోమని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందే తాము పిల్ వేశామనీ, అయితే నెంబర్ కేటాయింపు ఆలస్యమైందని విశ్వనాథరెడ్డి లాయర్ నందిత చెప్పడంపై హైకోర్టు అసహనాన్ని వ్యక్తం చేసింది. రాజకీయ ప్రయోజనాలతో దాఖలు చేస్తారా? అని నిలదీసింది. పిటిషన్ మొదటిసారి విచారణకు రాగానే న్యాయవాది హాజరు కాలేదని గుర్తు చేసింది. సీబీఐ దర్యాప్తునకు ఆదేశించే అంశంపై ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని అదనపు ఏజీ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్‌ను ఆదేశించింది. విచారణను ఈ నెల 8కి వాయిదా వేసింది.

అతివేగంతో బైక్‌ను ఢీకొట్టిన లారీ

- ఇద్దరు పదో తరగతి విద్యార్థుల మృతి
- మొన్ననే పరీక్షలు పూర్తి.. ఇంతలోనే ప్రమాదం
- జహీరాబాద్‌లో ఘటన

నవతెలంగాణ-జహీరాబాద్

అతివేగంతో వచ్చిన ఓ లారీ బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మృతి చెందారు. మొన్నటి వరకు పరీక్షలు రాసిన వారిద్దరూ.. పరీక్షలు పూర్తయిన రెండ్రోజులకే ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం ఉదయం జరిగింది. జహీరాబాద్ ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మోమిన్ మహిలకు చెందిన వరుసకు అన్నదమ్ములయ్యే యువకులు.. రిహాన్(18), ఆదిల్(16).. మంగళవారం ఉదయం తమ మామకు సంబంధించిన యమహా బైక్‌పై వెళ న్నారు. ఈ క్రమంలో ఆర్టీఏ చెక్‌పోస్ట్ నుంచి అతివేగంగా వస్తున్న లారీ ఆ యువకులు ప్రయాణిస్తున్న బైక్‌ను రైల్వే ఓవర్ బ్రిడ్జి బాగా రెడ్డి విగ్రహం వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆదిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. రిహాన్‌కు స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో ప్రథమ చికిత్స చేసి..



మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఒకే కుటుంబానికి చెందిన వరుసకు అన్నదమ్ములయ్యే ఇద్దరు యువకులు మృతి చెందడంతో.. పట్టణంలోని మైనార్టీ సోదరులు, మృతుల సహచర విద్యార్థులు భారీ సంఖ్యలో ఆస్పత్రికి వచ్చి బోరున విలపించారు. దాంతో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలా మారింది. కాగా మృతదేహాలను స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించి.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. కాగా, విషయం తెలుసుకున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ప్రధానంగా ఆర్టీఏ చెక్‌పోస్ట్ నుంచి వస్తున్న వాహనాలు, రాంనగర్ వైపు దారి మళ్లిస్తున్న వాహనాలు కనిపించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు డీఎస్పీ తెలిపారు. ఈ ఘటనా స్థలాన్ని ఇదివరకే రోడ్డు ప్రమాదాల సంఘటనా స్థలంగా గుర్తించినట్టు చెప్పారు. బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసిన అనంతరం ప్రమాదాలు కొంచెం తగ్గినట్టు తగ్గి.. మళ్ళీ ప్రారంభం అయ్యాయన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే వాహనాల రద్దీ ఇంకా పెరుగుతుందని, కాబట్టి ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి ఒక నివేదికను తయారు చేయనున్నట్టు చెప్పారు. ప్రాణాలు చాలా అమూల్యమైనవి, రెండు నిమిషాలు ఆలస్యమైనా.. జాగ్రత్తగా నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ రవి, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.రోడ్డు ప్రమాదాలకు నిలయంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి..రైల్వే ఓవర్ బ్రిడ్జి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆర్టీఏ చెక్‌పోస్ట్ నుంచి వస్తున్న వాహనదారులకు.. ఈ ఓవర్ బ్రిడ్జి వద్ద క్రాసింగ్ చేస్తున్న వాహనాలు.. దగ్గరికి వచ్చే వరకు కనిపించకపోవడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలోని వివిధ వార్డులతోపాటు శివాజీ విగ్రహం నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు ద్విచక్ర వాహనాలపై జాతీయ రహదారిపైకి వెళ్తుంటారు. ఈ క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆ కేసుల పైనే దృష్టి పెట్టండి

- దర్యాప్తు సంస్థలకు సీజేఐ హితవు
- భారం పెరుగుతోందని వ్యాఖ్య



న్యూఢిల్లీ : దేశ భద్రతతో ముడిపడిన కేసులు, జాతికి వ్యతిరేకంగా జరిగే నేరాలపై మాత్రమే దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ హితవు పలికారు. సోదాలు, జప్తులకు సంబంధించిన అధికారాలకు, గోప్యత హక్కులకు మధ్య సమతూకం పాటించాలని సూచించారు. సీబీఐ రైజింగ్ డే సందర్భంగా ఆయన డీపీ కోహ్లీ స్మారకోపన్యాసం ఇస్తూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తుండడంతో నేరాల సంఖ్య కూడా పెరుగుతోందని,

ఈ పరిణామం దర్యాప్తు సంస్థలకు సవాలుగా పరిణమించిందని చెప్పారు. 'సీబీఐ అవినీతి నిరోధక దర్యాప్తు సంస్థ. అయితే దాని పరిధి ఇప్పుడు విస్తరించింది. క్రిమినల్ కేసులను కూడా విచారిస్తోంది. దీనివల్ల సీబీఐ బాధ్యత మరింత పెరిగింది' అని అన్నారు. చివరికి రూ.300 కంటే తక్కువ మొత్తంలో సంబంధమున్న కేసులను కూడా దర్యాప్తు సంస్థలు విచారించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. 'కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశ భద్రతకు సంబంధించిన అంశాలు, దేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆర్థిక నేరాలపై మాత్రమే దృష్టి సారించాలి' అని చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. విచారణ ప్రక్రియను డిజిటలీకరించాలని ఆయన ప్రతిపాదించారు. ముందుగా ఎఫ్ఐఆర్ నమోదుతో దీనిని ప్రారంభించాలని చెప్పారు.

కేసుల భారం పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే జాప్యాన్ని తగ్గించవచ్చునని అన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంపై వర్క్‌షాపులు నిర్వహించాలని, సంస్థాగత సంస్కరణలు చేపట్టాలని సూచించారు. కృత్రిమ మేథ పరిజ్ఞానాన్ని కూడా సంతరించుకోవాలని చంద్రచూడ్ చెప్పారు.

సాహిత్య అకాడమీకి మళయాల రచయిత రాజీనామా

- రాజకీయ జోక్యం మితిమీరుతోందని ఆరోపణ



న్యూఢిల్లీ : ప్రముఖ మళయాల రచయిత సి.రాధాకృష్ణన్ సోమవారం సాహిత్య అకాడమీకి రాజీనామా చేశారు. సాహిత్యంలో ఏ మాత్రం ప్రవేశం లేని కేంద్ర మంత్రితో అకాడమీ ఉత్సవాలను ప్రారంభింపజేసినందుకు నిరసనగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. రాధాకృష్ణన్ తన రాజీనామా లేఖను అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావుకు పంపారు. సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్ర కలిగిన అకాడమీలో ఇలా జరగడం ఇదే మొదటిసారి అని ఆయన తన లేఖలో ఆరోపించారు. అకాడమీ ఎన్నడూ రాజకీయ ఒత్తిడులకు లొంగలేదని, తన స్వతంత్రతను కాపాడుకుంటూనే వచ్చిందని రాధాకృష్ణన్ తెలిపారు. సంస్థ వార్షిక కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొనడాన్ని అకాడమీ సభ్యులందరూ నిరసించారని, ఇలాంటిది మరోసారి పునరావృతం కాబోదని అధికారులు ఆ తర్వాత హామీ ఇచ్చారని వివరించారు. అకాడమీ 39వ సాహిత్య ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రారంభించిన కొద్ది వారాలకే రాధాకృష్ణన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ ఉత్సవాలకు వేలాది మంది రచయితలు హాజరయ్యారు.అకాడమీ రోజువారీ కార్యకలాపాలలో ప్రభుత్వ జోక్యం మితిమీరుతోందని రాధాకృష్ణన్ విమర్శించారు. లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీ కూడా స్వతంత్రతను కోల్పోతున్నాయని చెప్పారు. రాజకీయ జోక్యంపై రచయితల నిరసన గళాన్ని రాష్ట్రపతి, ప్రధాని ఆలకిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా రాధాకృష్ణన్ ఆరోపణలను తోసిపుచ్చుతూ సాహిత్య అకాడమీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజీనామా లేఖలో ఆయన తెలిపిన సమాచారం తప్పుదోవపట్టించేలా ఉన్నదని తెలిపింది. ఉత్సవాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి ఓ రచయితేనని అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చెప్పారు. గతంలో కూడా కేంద్ర మంత్రులు అకాడమీ ఉత్సవాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు.

హిందూ వారసులం అనడం హాస్యాస్పదం

- మాజీ మంత్రి హరీశ్‌రావుపై బీజేపీ ఫైర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హిందువుల వారసులం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు అనడం హాస్యాస్పదంగా ఉన్నదని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందనరావు అన్నారు. మంగళవారంనాడిక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు హిందువులపై దాడులు జరిగినప్పుడు ఏనాడూ ఒక్కర్ని కూడా సదరు మంత్రి పరామర్శించిన దాఖలాలు లేవనీ, అధికారం పోగానే ఆయనకు హిందువులు గుర్తొచ్చారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో హిందువులపై జరిగిన పలు దాడుల్ని ప్రస్తావించారు. ఎన్నికలప్పుడే హిందువులు గుర్తుకురావడం రాజకీయం కాక ఇంకేంటని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్‌పై గతంలో తానిచ్చిన ఫిర్యాదుపై డీజీపీ స్పందించాలని కోరారు.

ప్రతి రైలులో సాధారణ బోగీలను ఐదుకు పెంచాలి

- రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతి రైలులో సాధారణ బోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి డిమాండ్ చేసింది.ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదు సాధారణ బోగీల సాధన కోసం ప్రధానమంత్రికి - దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతి రోజు దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్టు అనధికారికంగా అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని తెలిపారు. సీట్లు తక్కువగా ఉండటం, బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్రగాయాలు, చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఈ అంశాన్ని ఒక సామాజిక బాధ్యతగా, టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152, సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూ ఢిల్లీ - 110011, చిరునామాకు ఉత్తరాలు రాసి పంపాలని సూచించారు.

రైలెక్కిన కొండా విశ్వేశ్వరరెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి మంగళవారం తాండూర్ నుండి శేరిలింగంపల్లి వరకు ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. పాడైన రోడ్లతో విసుగెత్తి తాను రైలెక్కినట్టు ఆయన చెప్పారు. అమృత్ భారత్ పనులు పరిశీలిస్తూ, జనరల్ బోగీలో ప్రయాణం చేస్తూ, ప్రయాణీకుల సమస్యలు తెలుసుకుంటూ ఆయన ప్రయాణం సాగింది. ఉదయం 7.30 గంటలకు ఆయన శేరిలింగంపల్లి స్టేషన్‌లో రైలు దిగి, అక్కడి నుంచి కారులో బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.

నాగేశ్వరరావు మృతి నాయి బ్రాహ్మణులకు తీరని లోటు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి నాయి బ్రాహ్మణులకు తీరనిలోటని మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ హైదరాబాద్‌లో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజు మాట్లాడుతూ.. గుంటుపల్లి నాగేశ్వరరావు నాయి బ్రాహ్మణ సంక్షేమం కోసం పాటు పడ్డారని, నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తీరని లోటన్నారు. రాష్ట్ర నాయకులు రిటైర్డ్ డిఆర్‌ఓ సూర్యనారాయణ, నాయి బ్రాహ్మణులు అంతా ఐక్యంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని అందుకోసం నాయి బ్రాహ్మణ ఐక్యత ప్రాముఖ్యత కలిగి ఉంటుం దని నాగేశ్వరావు మరణం బాధాకరమన్నారు. ఆయన వెంట ఎం శ్రీనివాసు , సంఘం నగర కమిటీ సభ్యులు, దోమలగూడ సొసైటీ సభ్యులు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్నారు .

జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కొనియాడారు. పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుం దన్నారు. కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గుంటి మహేష్, మల్లేష్ యాదవ్, ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.



సమన్వయంతో విజయం..

- బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రతి కార్యకర్త సమన్వయంతో బీఆర్ఎస్ విజయం సాధిస్తామని బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పూస్తె శ్రీకాంత్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. నియోజకవర్గం ప్రజల పట్ల ఉన్న సమస్యల గురించి వివరించారు. ముందు పూస్తె శ్రీకాంత్ ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేసిన ప్రజా సంక్షేమం ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలే కీలకమన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి భారీ మెజారిటీ కోసం కృషి చేయాలని కోరారు.

వడదెబ్బతో పారిశుధ్య కార్మికురాలి మృతి



- మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సి.మల్లేష్

నవతెలంగాణ-మెహిదీపట్నం

విధినిర్వహణలో వడదెబ్బతో ఆదివారం మృతి చెందిన జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలు రేణుక కుటుంబానికి రూ.18 లక్షలనష్టపరిహారం ఇవ్వాలని హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీ నగర్ చౌరస్తాలో సీఐటీయు నాయకులు మున్సిపల్ కార్మికులతో కలిసి రేణుక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం లక్ష్మీ నగర్ చౌరస్తా దగ్గర విధి నిర్వహణలో ఉన్న రేణుక వడదెబ్బకు గురి కావడంతో అక్కడ ఉన్న చెట్టు కింద కొద్దిసేపు సొమ్ము సిల్లి పడిపోయిందని తర్వాత మధ్యాహ్నం హాజరు వేసుకుని ఇంటికి వెళ్లిపోయిందని తెలిపారు. ఇంటికి వెళ్ళిన తర్వాత భోజనం చేయకుండా పడుకుని కొద్దిసేపటి తరువాత మరణించిందని తెలిపారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత చాలా ఉందని దీంతో రేణుక వడదెబ్బకు గురై చనిపోయిందన్నారు. ప్రభుత్వం ఆమె కుటుంబానికి రూ.18 లక్షల నష్టపరిహారం, ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక మంలో సీఐటీయు నాయకులు కళ్యాణ్, మున్సిపల్ కార్మికులు యాదమ్మ, వెంక టేష్, సత్యపాల్ కృష్ణ, భాగ్యమ్మ, రమాదేవి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక లక్ష్యసాధనే పాపన్నకు నిజమైన నివాళి



- బాలగౌని బాలరాజ్ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్

సామాజిక లక్ష్యసాధనే పాపన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వాయ కమిటీ చైర్మెన్ బాలగౌనీ బాలరాజ్ గౌడ్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లిలోని కల్లుగీత సంఘాల సమన్వాయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలగౌనీ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ సంఘాలకు పార్లమెంటు ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వైన్స్ షాపుల్లో గౌడలకు 25 శాతం వాటా కల్పించాలని ప్రమాదవశాత్తు మృతి చెందిన గౌడలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. సమన్వాయ కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడలను చిన్నచూపు చూస్తున్నాయని విమర్శించారు. దళిత బహుజనులను ఐక్యం చేసి రాజ్యాన్ని ఎలా సాధించాలో పాపన్నగౌడ్ స్ఫూర్తిని ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ రెడ్డిలతో నిండిపోయిందని విమర్శించారు. జనాభాలో మేము ఎంతో మాకు అంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ చైర్మెన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గోల్కొండ కోటను జయించిన గోప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన వర్ధంతి సభను కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వాయ కమిటి వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌనీ వెంకటేష్ గౌడ్, కోయడ హర్షవర్థన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ కళాశాలలో నేడు, రేపు భౌతిక శాస్త్ర విభాగం జాతీయ సదస్సు

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రభుత్వ సిటీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం 3, 4న రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నదని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎనర్జీ మెటీరియల్స్, పరికరాలలో పురోగతి' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సిఎస్ ఐఆర్, ఢిల్లీ సౌజన్యం అందిస్తున్న దని తెలిపారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, సుస్థిర జీవనం కోసం కొత్త పదార్థాలను సృష్టించడం చాలా కీలకమని, పర్యావరణ హితమైన పదార్థాలు అవసరమన్నారు.ఈ సదస్సులో లోతైన చర్చలు జరుగుతాయన్నారు. డాక్టర్. నైన వినోదిని చైర్మెన్ డాక్టర్, డాక్టర్.కె.పర్వతాలు సమన్వయకర్తగా నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రారంభ సభ 3న కళాశాలలోని ఆజామ్ హాల్ లో జరుగుతుందని ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రవీందర్ పాల్గొంటారన్నారు. ఉస్మానియా సైన్స్ డీన్ ఆచార్య కరుణా సాగర్, ఆచార్య శ్రీనివాస్, ఐఐసిటి నుండి డాక్టర్.వసుంధర, ఎఆర్ సిఐ నుండి శాస్త్రవేత్త డాక్టర్. పికె.జైన్ తదితరులు అతిథులుగా పాల్గొంటారనీ తెలిపారు. సిఎస్ ఐఆర్ నుండి ముగ్గురు శాస్త్రవేత్తలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారని, శాస్త్రవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల, కళాశాల ఆచార్యులు, పరిశోధక విద్యార్థుల నుండి పత్రాలను ఆహ్వానిస్తున్నామని, విద్యార్థులు పోస్టర్ ప్రెజెంటేషన్‌లో పాల్గొంటున్నారన్నారు.

వసతి గృహాలపై ప్రభుత్వం చిన్న చూపు

- విద్యార్థుల బోధన ఫీజులు వెంటనే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి వినతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆరోపించారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల బోధన ఫీజులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 14 ఏళ్లుగా కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని, నెలకు బాలికలకు రూ.75, బాలురకు రూ.50 మాత్రమే చెల్లిస్తోందని, కాస్మోటిక్ చార్జీలు పెంచాలంటూ ఐదేళ్ల క్రితం చేసిన ప్రతిపాదనలకు గత ప్రభుత్వం ఆమోదం తెలుపగా ఇప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన ప్రతిపాదనలే కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులపై ప్రజా ప్రతినిధులు, అధికారులు చిన్న చూపు చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. గురుకులాలు, వసతి గృహాల్లో 5 నుంచి 7వ తరగతుల బాలికలకు నెలకు రూ.125, బాలురకు రూ.100, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.200, బాలురకు రూ. 150 ఇవ్వాలని ఎస్సీ సంక్షేమ శాఖ ఐదేళ్ల క్రితం రెండు సార్లు ప్రతిపాదనలు పంపిస్తు న్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. మెస్ చార్జీలు పెంచాలని గత ప్రభు త్వంలోని మంత్రుల బృందం 1-మార్చి 2023న నిర్ణయించగా ఆమోదం పొందలేదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలనలో విద్యా రంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న పీజీ రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటిక్యాల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉస్మానియా వైద్య విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

- ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర కుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రస్థాయిలో మహిళ వైద్య విద్యార్థులకు జరిగిన క్రీడలలో ఉస్మానియా వైద్య విద్యార్థులు కనబరిచిన ప్రతిభ అభినందనీయమని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర కుమార్ అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రస్థాయిలో 37 మెడికల్ కళాశాల విద్యార్థినిలు పాల్గొనగా చెస్ ఫుట్బాల్ టెన్నిస్ వంటి క్రీడల్లో మొదటి రెండవ స్థానాలను దక్కించుకోవడం అభినందనీయమ న్నారు. రాష్ట్రస్థాయిలోనే ఓరల్ చాంపియన్షిప్‌లో మూడో స్థానంలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టకియుద్దిన్. డాక్టర్ కిరణ్మయి, ఎనటమి ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్, పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్పిఎమ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ విద్యార్థులకు వరల్డ్ హెల్త్ డే ను పురస్కరించుకొని జాతీయస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏప్రిల్ 7న ప్రశంస పత్రాలను ప్రిన్సిపల్ అందజేయనున్నట్లు ఎస్పిఎం ప్రొఫెసర్ డాక్టర్ కెంచే భవాని తెలిపారు. క్విజ్ పోటీల ను అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మిషా, డాక్టర్ శ్రీలత నిర్వహించారు.

ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి పరిధిలో ఉన్న పలు ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ సుదర్శన్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా మణికొండ, నేతాజీ పార్క్, షేక్ పేట్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నుంచి వచ్చిన తాత్కాలిక డ్రైవర్ల సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో వీలైనంత ఎక్కువగా వాణిజ్య నీటి అవసరాల ట్రిప్పులు సరఫరా చేస్తే పెండెన్సీ లేకుండా చూసుకోవచ్చన్నారు. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ టైమింగ్స్, ఏ సమయానికి డెలివరీ ప్రారంభిస్తున్నారు? అనే విషయాలు కనుక్కున్నారు. ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించారు.

1.69 లక్షల ట్యాంకర్ల నీరు సరఫరా

ఈ ఏడాది మార్చి నెలలో మొత్తం లక్షా 69 వేల ట్యాంకర్ల నీరు సరఫరా చేశామని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. మార్చి 1న వచ్చిన ట్యాంకర్ బుకింగ్ సంఖ్య 4588కాగా, చివరి నాటికి 31వ తేదీ నాటికి ఈ సంఖ్య 628 పెరిగిందన్నారు. అంటే, నెల చివరి నాటికి సుమారు 1700 ట్రిప్పులు అదనంగా సరఫరా చేసినట్టు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్టు తెలిపారు. ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య పెంచామని, 3 షిఫ్టుల్లో పని చేశారని తెలిపారు. రాత్రి వేళల్లో షిఫ్ట్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, వాటర్ ఫిల్లింగ్ పాయింట్స్ తదితర చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గతేడాది మార్చిలో 79వేల ట్యాంకర్లు బుకింగ్ కాగా, ఈ ఏడాది మార్చిలో మొత్తం లక్షా 19 వేల ట్యాంకర్లకు బుకింగ్స్ వచ్చాయన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు రూ.3,32,28,280 నగదు సీజ్





నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా గడిచిన 24 గంటల్లో రూ. 3,61,500 నగదు, రూ. 49,169 రూపాయల విలువ గల విలువైన వస్తువులను,179.91 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువులపై ఆరు ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు, నలుగురిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 97 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 32 లక్షల 28 వేల 280 రూపాయలు నగదు, ఒక కోటి 14 లక్షల 32 వేల 811 రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. 18, 932.74 లీటర్ల మద్యం పట్టుకుని 126 కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామని, 2241 లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా 1,13,37,400 రూపాయలు, పోలీస్ శాఖ ద్వారా రూ. 2,06,90,880, ఎస్ ఎస్ టీ బృందాల ద్వారా 12 లక్షల రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు పోరాడాలి




- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- బీసీ భవన్‌లో ఎంపీ కృష్ణయ్యను కలిసిన మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు

నవతెలంగాణ - ముషీరాబాద్

పార్లమెంట్‌లో బీసీ బిల్లుకై పోరాటం చేసిన వారికే బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. మంగళవారం మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ఎంపీ ఆర్.కృష్ణయ్య విద్యానగర్ బీసీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సమస్యల సాధనకై ఎవరైతే కృషి చేస్తారో వారికే బీసీల మద్దతు ఉంటుందని తెలిపారు. పార్లమెంట్లో బీసీ బిల్లుకై పోరాడాలని సూచించారు. నిరంతరం ప్రజలతో మమేకమైన నాయకుడిని ప్రజలు ఎన్నుకుంటారని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ బీసీల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి పోరాడుతానని బీసీల మద్దతుతో అత్యధిక మెజారిటీతో మెదక్ పార్లమెంట్ సీటు కైవాసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సుధాకర్, నందగోపాల్, కృష్ణమూర్తి, రాజ్ కుమార్ ,ఉదయ్, భాస్కర్ ప్రజాపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఎన్నికల బాండ్ల కుంభకోణంలో మోడీని అరెస్టు చేయాలి'

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎన్నికల బాండ్ల మెగా కుంభకోణంలో కర్త, కర్మ క్రియ అయిన ప్రధాని మోడీని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్ల కుంభకోణం భారత సమాజంలో తీవ్రమైన అలజడిని సృష్టించిందని, నీతులు చెప్పేవారే మోసాలు చేస్తారని, ఎదుటి వారిని పదే పదే దొంగ అని నిందించే వాడే పెద్ద దొంగగా అవుతారని ఎన్నికల బాండ్ల ద్వారా మరోసారి ప్రజలు గుర్తించారన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు, కంపెనీలు ఈ అవినీతి కరమైన ఎన్నికల బాండ్ల వ్యవహారంలో కీలకపాత్ర పోషించడం భారత రాజకీ యాలలో ఒక మచ్చగా మిగిలిందన్నారు. ప్రజలు, సమాజం కోసం ఉండాల్సిన రాజకీయాలు, దోపిడీలకు, మోసాలకు అలవాటైన సంస్థలు కలిసి నడిపిన అవినీతి తంత్రమే ఎన్నికల బాండ్లు అని ఆయన దుయ్యబట్టారు. ఎన్ని కల బాండ్ల ద్వారా విప్లవాత్మకమైన మార్పు తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న మోడీ ఎన్నికల బాండ్లలో జరిగిన అవినీతి మోసాలపై మాట్లాడకపోవటం సిగ్గుచేటన్నారు. అవినీతిని అంతం చేస్తానని ప్రతిసారి చెప్పే మోడీ బీనామీ కంపెనీల ద్వారా ఎన్నికల బాండ్లను ఎందుకు అనుమతించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నష్టాలు వచ్చిన కంపెనీలు, ఉత్పత్తి ప్రారంభించని కంపెనీలు ఎన్నికల బాండ్ల ద్వారా డబ్బు చెల్లించటం ముమ్మాటికీ అక్రమం, అవినీతి చర్య అని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఇన్‌కంటాక్స్ సంస్థల ద్వారా వ్యక్తులను, సంస్థలను రాజకీయ స్వార్థం కోసం లొంగదీసుకోవటం భారతదేశ చరిత్రలో ఇప్పటి వరకు జరగలేదని, విచారణ సంస్థలు దాడి చేయటం ద్వారా మోడీ పార్టీకి ఎన్నికల బాండ్లు చెల్లించిన వారికి అక్రమంగా వ్యాపార అనుమతులు ఇవ్వటం దేశ రాజకీయాల్లో ద్రోహపూరితమైన చర్యలకు తెరలేపుతుంద న్నారు. దేశాన్ని కాపాడుతానన్న మోడీ నీచ రాజకీయాల ద్వారా భారతదేశాన్ని దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మే కుట్రలు చేయటం దేశ ద్రోహంగా గుర్తిం చాలన్నారు. అక్రమంగా ఎన్నికల బాండ్లు ఇచ్చిన సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టి ఆ సంస్థల యజమానులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బినామీ కంపెనీలను సృష్టించి ఎన్నికల బాండ్లు అందించిన పారిశ్రామిక యజ మానులను జైల్‌లో పెట్టి, ఎన్నికల బాండ్ల సూత్రదారి, పాత్రదారి అవినీతిలో మునిగి తేలుతున్న మోడీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ని కల బాండ్లపై అత్యుత్తమ న్యాయ స్థానం సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించి భారతదేశ ప్రతిష్టను కాపాడాలని ఆయన కోరారు.

'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా ప్రత్యేక ప్రార్థనలు'

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా పవిత్రమైన రంజాన్ మాసంలో చివరి శుక్రవారం ఈ నెల 5న హైదరాబాద్ నగరంలోని అన్ని మసీదుల్లో నల్ల బ్యాడ్జీలను ధరించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తామని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్ తెలిపింది. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్రంట్ కన్వీనర్లు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, సనావుల్లాఖాన్ తదితరులు మాట్లాడుతూ అమాయక పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం దాడులకు పాల్పడవద్దని కోరుతూ ఆ దేశానికి భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ మసీదుల్లో ప్రార్ధనలు కొనసాగుతాయన్నారు. 72 ఏళ్లుగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతూనే ఉందని, గత ఆరు నెలల నుంచి ఈ దాడులు ఇంకా ఎక్కువయ్యాయని, ప్రజలకు నిలువ నీడలేకుండా పోయిందని వైద్య శిబిరాలు, ఆసుపత్రులు, గుడారాలపై, పిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడులు కొనసాగుతున్నాయని వేలాది మంది చనిపోయారని, వారికి కనీస సౌకర్యాలు కరువయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా తదితర సంపన్న దేశాల వల్లనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి పాల్పడుతుందని ఆరోపించారు.ఇన్ని దారుణాలు జరుగుతున్నప్పటికి ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశంగా పేర్కొంటున్న భారతదేశం ఏలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశంలో ఫ్రంట్ ప్రతినిధులు మహ్మద్ అబ్దుల్, షకీల్, ఎం.ఎం.షరీఫ్, అహ్మద్ హీమా దీన్, నయీముల్లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- కాంట్రాక్టు కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

జీహెచ్ఎంసీ పరిధిలోని కాచిగూడ గోల్నాకలో అర్బన్ మలేరియా స్కీంలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న పెండ్యాల కిషన్ (48) మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహిస్తుండగా మూర్ఛ వచ్చి కింద పడగా పక్కనే ఉన్న హైదరాబాద్ నర్సింగ్ హోమ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సదరు కార్మికుడు మరణించడం జరిగిందని, మరణించిన ఆ కాంట్రాక్టు కార్మికుడు పెండ్యాల కిషన్ కు జీహెచ్ఎంసీ రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. కార్మికుడి మరణవార్త తెలియగానే వారి మృతదేహం దగ్గరికి యూనియన్ నాయకులు వెళ్లి పూల మాలలతో నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో ఎన్నికల విధులు నిర్వహిస్తూ అతి తక్కువ జీతమిస్తూ కాంట్రాక్టు కార్మికులతో అధిక పనులు చేయిస్తూ వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఒక కార్మికుడు మరణిస్తే కనీసం కమిషనర్ వచ్చి సైతం చూడకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రమంతా ఎండల తీవ్రత ఉన్నప్పటికీ పని గంటలను తగ్గించకపోవడం అన్యాయమని, జీహెచ్ఎంసీ కాంట్రాక్టు కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల వరకే విధులు నిర్వహించేలా అధికారులు ఆదేశాలు జారీ చేసి మిగతా వారి ప్రాణాలైనా కాపాడాలని ఆయన కోరారు. మృతి చెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వెంకటయ్య, నాయకులు కళ్యాణ్, ఉపేందర్, ధర్మపురి, ఎల్.రాజు, బాలకృష్ణ, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : కమిషనర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకోకుండా నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణాలను తొలగించుటకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ కట్టడాలను తొలగించేటప్పుడు భద్రత కల్పించాలని పోలీస్ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ శ్రవంతి, ఎస్సై అనీల్, అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక ఆఫీసర్ రంజిత్ కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాండు, పాల్గొన్నారు.

పూజితకు నివాళులర్పించిన ప్రిన్సిపాల్ అప్పారావు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని విజ్ఞాన్ మహిళా కళాశాల విద్యార్థిని పూజిత మృతి పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయు డు విచారం వ్యక్తం చేశారు. కళాశాలలో సీఎస్ఈ మూడో సంవత్సరం చదువు తున్న అమరబాధ పూజిత జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు, అధ్యాపక బృందం, తోటి విద్యార్థినీలు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పూజిత చిత్రపటానికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్సిపాల్‌తో పాటుగా సీఎస్ఈ హెచ్‌వోడీ పరిమళ నివాళులర్పించారు.

యుద్ధాన్ని జయించిన అమ్మాయిలు!

- ఉక్రెయిన్ యుద్ధంతో వైద్యవిద్యలో అనిశ్చితి
- వారిని ఉజ్బెకిస్థాన్ యూనివర్సిటీలో చేర్పించిన నియో సంస్థ
- దిగ్విజయంగా ఎంబీబీఎస్ పూర్తి చేసిన 86 మంది అమ్మాయిలు
- ఏఐజీ ఆస్పత్రిలో కన్నుల పండువగా గ్రాడ్యుయేషన్ సెర్మనీ
- ముఖ్య అతిథిగా భారత్‌లో ఉజ్బెకిస్థాన్ రాయబారి సర్దోర్ రుస్తంబేవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాళ్లంతా కోటి ఆశలతో ఎంబీబీఎస్ చదువుకోవాలని ఉక్రెయిన్ వెళ్లారు. మొదట్లో అంతా బాగానే ఉంది. అంతలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. వాళ్ల భవిష్యత్ అంధకారంగా మారింది. ప్రాణాలతో స్వదేశం చేరుకోవడమే పెద్ద సవాలు అనుకున్నారు. ఎలాగోలా తిరిగొచ్చారు. కానీ, చదువు కొనసాగించడం ఎలా..? సరిగ్గా అలాంటి సమయంలో నియో ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ వారిని ఆదుకుంది. భారత ప్రభుత్వంతోను, ఎన్ఎంసీతోను, ఉజ్బెకిస్థాన్ విదేశీ మంత్రిత్వశాఖ, అక్కడి వైద్య కళాశాలలతో సంప్రదించి 210 మందిని ఎంబీబీఎస్ చదువు ఉజ్బెకిస్థాన్‌లో పూర్తి చేసేందుకు పంపింది. వారిలో 86 మంది అమ్మాయిలు ఉన్నారు. వీళ్లంతా ఇంతటి సంక్లిష్ట పరిస్థితిని అధిగమించి, మానసిక ఒత్తిడిని జయించి ఎంబీబీఎస్ పూర్తిచేశారు. వాళ్లందరికీ ఏఐజీ ఆస్పత్రిలో కన్నుల పండువగా జరిగిన కార్యక్రమంలో పట్టాలు పంపిణీ చేశారు. వీళ్లలో 110 మంది ఎఫ్ఎంజీఈ పరీక్ష రాయగా, అందులో 81 మంది తొలిప్రయత్నంలోనే అందులో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండీ, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖలో భారతీయ ప్రతినిధి డాక్టర్ దివ్యా రాజ్‌రెడ్డి మాట్లాడుతూ "ఉక్రెయిన్-రష్యా యుద్ధం సమయం విద్యార్థులకు నిజంగా అతిపెద్ద పరీక్షా కాలం. ఇంత డ్రామా తర్వాత మళ్లీ వాళ్లకు అసలు చదువు పూర్తవుతుందా, డిగ్రీలు చేతికి వస్తాయా లేవా, అసలు ప్రాణాలు నిలబడతాయా లేవా అన్నది కూడా అనుమానంగానే ఉండేది. ఆ సమయంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ)ని సంప్రదించి, వాళ్లను ఉజ్బెకిస్థాన్‌లో చదివించేందుకు అనుమతులు తీసుకుని చదివించాం. అప్పుడు వాళ్ల చదువు కొనసాగేలా ఒప్పందాలు చేయించాం. రెండు దేశాల ప్రభుత్వాల సహకారంతోనే సాధించాం. విద్యార్థుల అంతా తమ సెకండ్ సెమిస్టర్‌లో ఉండగా యుద్ధం మొదలైంది. దాంతో వాళ్లు తమ ప్రాణాలు కాపాడుకోవడా నికి ఇబ్బంది పడ్డారు. తిరిగి ఇండియా ఎలా వెళ్లాలో అనుకుండగా ఆపరేషన్ గంగతో చేరుకున్నారు. తిరిగి వచ్చాక చదువు పరిస్థితి ఏంటన్న ప్రశ్న వచ్చింది. అప్పుడు నియో కన్సల్టెన్సీ ప్రయత్నాలతో ఎన్ఎంసీ తాత్కాలికంగా ఆన్‌లైన్ చదువుకు పర్మిషన్ ఇచ్చింది. అలా 2-3 నెలలు చదివారు. తర్వాత తిరిగి ఉక్రెయిన్‌కు వెళ్లాలి. కానీ అప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. దాంతో ఎన్ఎంసీ విదేశీ మంత్రిత్వశాఖతో సంప్రదించి, వేరే దేశానికి పంపాలని 2022 సెప్టెంబర్ 9న ఒక సూచన ఇచ్చింది. అప్పుడు నియోసంస్థ, కేంద్ర ప్రభుత్వం, అన్ని మంత్రిత్వశాఖల ప్రయత్నాలతో ఉజ్బెకిస్థాన్‌లో వాళ్ల తమ చదువు కొనసాగించేందుకు అనుమతులు వచ్చాయి. మిగిలిన చదువులన్నీ ఆన్‌లైన్‌లో అయినా చదవచ్చు గానీ, వైద్య విద్య అలాకాదు. ఇందులో ప్రాక్టికల్ అనుభవం ముఖ్యం. సగంలో ఆపేసిన తమ చదువును ఆఫ్‌లైన్‌లో నేరుగా ఉజ్బెకిస్థాన్‌లోని బుఖారా స్టేట్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో కొనసాగించడంతో విద్యార్థులకు పూర్తి స్థాయి వైద్యవిద్య అందినట్లయింది. అందుకే 110 మంది ఎఫ్ఎంజీఈ రాయగా, 81 మంది పూర్తిచేశారు. అందులో నూ 34 మంది అమ్మాయిలే ఉన్నారు" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, ఏఐజీ ఆస్పత్రి ఛైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా సంఘం ఛైర్మన్ పి.విజయబాబు, నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండీ, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖలో భారతీయ ప్రతినిధి డాక్టర్ దివ్యా రాజ్‌రెడ్డి, ఉజ్బెకిస్థాన్ ఎంబసీ ఫస్ట్ సెక్రటరీ ఎస్. సుయరొవ్, ఉజ్బెకిస్థాన్ ఎంబసీ కౌన్సెలర్ ఐ.సొలియెవ్, నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సీఈఓ డాక్టర్ బీవీకే రాజ్, ఏఐజీ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ సందీప్ సాహూ, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

బహుజనులకు రాజ్యాధికారం సాధించవచ్చని పోరాడి నిరూపించిన సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు ఎన్. శ్రీనివాస్, విద్యావేత్త శివప్రసాద్‌లు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరై కోమటి రవి మాట్లాడు తూ..సర్వాయి పాపన్న 1650 ఆగస్టు 18వ తేదీన వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించి 1710లో మరణించారని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏప్రిల్2 తేదీన నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. సర్వాయి పాపన్న చిన్నతనం నుంచి పోరాట పటిమతో ఉండేవారని తెలిపారు. గౌడ కుటుంబంలో జన్మించి కల్లుగీత వృత్తిని చేపట్టారని పేర్కొన్నారు. రాజ్యాలకు పరిపాలకులుగా అగ్రవర్ణాలే ఎందుకు ఉండాలనే ప్రశ్న ఆయనలో ఎల్లప్పుడూ మెదిలేదని, దాని ప్రభావంతో యువకులను చైతన్యం చేసి వారితో సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఆయన సైన్యంతో పాలకుల మీద తిరుగుబాటు చేసి భువనగిరి కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన సాగించారని తెలిపారు. పాపన్న తన రాజ్యాన్ని జనారంజకంగా పరిపాలించారని కొనియాడారు. నాడు బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించి సమాజాన్ని ఉన్నత స్థాయిలోకి తెచ్చారని చెప్పారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 30 ఏండ్లు పరిపాలించిన బహుజన పాలకుడిగా పేరొందాడని చెప్పారు. అనంతరం యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, ప్రసాద్ బాబు, పీటీ చారి, శివప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గౌసియా, శోభ, శ్రీనివాసరావు, శ్రీనివాస్, లక్ష్మయ్య, ఆర్.ఎస్.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన

సర్దార్ సర్వాయి గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి వారి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం సంఘం అధ్యక్షులు తాళ్ల ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ.. 300 ఏండ్ల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడిన ఏకైక రాజు పాపన్నగౌడ్ అన్నారు. ఈసీఐఎల్‌లో పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్‌రెడ్డి, కుల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పండాల శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ రిటైర్డ్ జీఎం శ్రీనివాస్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ గౌడ్, పనగట్ల చక్రపాణి గౌడ్, బుడంపల్లి రఘుపతి గౌడ్, సందీప్ గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, మచ్చ లక్ష్మణ్ గౌడ్, గందమల్ల రాము గౌడ్, దూసరి శ్రీకాంత్ గౌడ్, దూసరి రాఘవేందర్ గౌడ్, దేశం రవీందర్ గౌడ్, బుడంపల్లి సుధీర్ బాబు గౌడ్, మొర్ల ఏడుకొండలు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కీసర

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలను వినియోగించుకోవాలని నాగారం మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్ సూచించారు. మంగళవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని నాగారం, రాంపల్లిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ వాటర్ బాటిళ్లను వెంట తీసుకెళ్లాలని పేర్కొన్నారు. నీటిని వృథా చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కు స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



- కమిషనర్ త్రిలేశ్వర్‌కు వినతిపత్రం అందజేసిన సాయి ప్రియా కాలనీవాసులు

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పార్కు స్థలాలను కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని 3వ డివిజన్ సాయిప్రియా కాలనీవాసులు పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సాయి ప్రియా కాలనీ, పెద్దమ్మ తల్లి, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పార్కు స్థలానికి సంబంధించిన పత్రాలను కమిషనర్‌కు అందజేశారు. గతంలో అక్కడ ఇంటి నిర్మాణపు అనుమతులను రద్దు చేసిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఈ మేరకు కాలనీ అధ్యక్షుడు ఆకుల కమలాకర్ మాట్లాడుతూ.. సాయిప్రియా నగర్ రోడ్డు నెంబరు 3లో సుమారు 2 వేల గజాల స్థలాన్ని ప్రజా వినియోగం కోసం పార్కు స్థలంగా లే అవుట్‌లో చూపించారని తెలిపారు. కానీ కొందరు కబ్జాదారులు పార్కు స్థలానికి బై నెంబర్లను వేసి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. కోట్లు విలువ చేసే ఈ పార్కు స్థలాన్ని కాపాడాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర రియాల్టర్ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులున్నారు.

త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీపై వన్ డే వర్క్‌షాప్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న అనురాగ్ యూనివర్శిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ - డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీస్‌పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో త్రీడీ ప్రింటింగ్ ప్రయోజనాలు, వాటి అప్లికేషన్లపై వివరించారు. విద్యార్థులు కొత్త డిజైన్ మోడల్స్‌ను తయారు చేసి ప్రింట్ చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ అధిపతి ప్రొ.కె శ్రీనివాస చలపతి, అధ్యాపకులు శ్రీనివాసులు, శ్రవణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో విచ్చల విడిగా

ఆరున్నర అంగుళాల బోర్ల తవ్వకాలు





- పట్టించుకోని మండలాధికారులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఆరున్నర అంగుళాల బోర్లు జోరుగా వేస్తున్నారు. ఇటీవల నేరేడ్‌మెట్‌లోని కాకతీయ నగర్, మల్కాజిగిరిలోని సమత నగర్ కాలనీల్లో భవన నిర్మాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఆరున్నర అంగుళాల బోర్లకు మల్కాజిగిరి మండల పరిధిలో అనుమతి లేదు. అయినా పలువురు బోర్లను వేస్తున్నారు. అసలే వేసవి కాలం, ఆపై బోర్ల తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతుండటంతో గతంలో అనుమతి తీసుకుని వేసిన 4 అంగుళాల బోర్లు ఎండిపోతున్నాయి. గతంలో 200 అడుగుల వరకే బోర్లు వేస్తే నీళ్లు పడేవి. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటడంతో 400 నుంచి 1800, 2000 అడుగులలోతు వరకు ఆరున్నర అంగుళాల బోర్లు వేస్తున్నారు. 80శాతం మంది ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే యథేచ్ఛగా బోర్లు వేస్తున్నారని చర్చసాగుతోంది. 60 నుంచి 100 గజాల లోపు చేపట్టే ఇంటి నిర్మాణానికి ఆరున్నర అంగుళాల బోర్లు వేస్తున్నారు. ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో అధికారులు ఉండని సమయాన్ని అదనుగా భావించి బోర్లు వేస్తున్నారు. బోర్లు వేస్తున్న సమయంలో వచ్చే దుమ్ము, ధూళితో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బోరు వేసే సమయంలో చుట్టూ ఉన్న వారికి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేసుకోవాలి. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే కొంతమంది పలుకుబడి ఉపయోగిస్తూ నోరు మూపిస్తుండగా, మరి కొందరు సిబ్బందికి ఎంతో కొంత ఇచ్చి పని కానిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ బోర్లపై మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని పలు కాలనీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

ఆరున్నర అంగుళాల బోర్లకు అనుమతి లేదు

మల్కాజిగిరి మండల పరిధిలో ఆరున్నర అంగుళాల బోర్లుకు అనుమతి లేదు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. **-శ్యామ్, ఆర్డీవో ,మల్కాజిగిరి**

ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

- ఎర్లీబర్డ్ స్కీమ్ ద్వారా 5 శాతం రాయితీ
- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆస్తిపన్ను చెల్లించి జవహర్ నగర్ అభివృద్ధికి సహకరించాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ఎర్లీబర్డ్ స్కీమ్ ద్వారా ఏప్రిల్ 30వరకు చెల్లించి ఆస్తి పన్నులో 5శాతం రాయితీ పొందవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

అంబేద్కర్ జయంతికి నిధులు మంజూరు చేయండి

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసిన కీసర అంబేద్కర్ సంఘం సభ్యులు



నవతెలంగాణ-కీసర

అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వేడుకలకు మండల అంబేద్కర్ సంఘాలకు, గ్రామాల్లోని సంఘాలకు అధికారికంగా నిధులు మంజూరు చేయాలని కీసర మండల అంబేద్కర్ సంఘం సభ్యులు మేడ్చల్ కలెక్టరేట్ లో అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కీసర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్‌లు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అందరినీ కలుపుకుని నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా నిధులు అందిస్తే ఉత్సవాలు ఇంకా గొప్పగా నిర్వహించే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ లేకుంటే అణగారిన వర్గాల ఉనికి నేడు కనిపించేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావు నగర్‌లో డాక్టర్ హెూమీజే బాబా కమ్యూనిటీ హాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'ప్రజాస్వామ్యంలో ఎన్నికలు -ఓటు హక్కు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎన్నికల నిఘా వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ వీవీ. రావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా చైతన్యం కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ గొప్పవారేనన్నారు. అందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్యానికి మూలమైన స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి. బాలరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శ డి. వెంకట్రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ

- 20 ఏండ్లుగా పంపిణీ చేస్తున్న కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారూఖ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ముస్లింలు రంజాన్ పండగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని జవహర్ నగర్ కో ఆప్షన్ సభ్యులు, మల్కారం వ్యవస్థాపకులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ అన్నారు. జవహర్ నగర్‌లోని యాకూబ్ అలీషాదర్గా, మల్కారం మస్జిద్ మైదానంలో ముస్లింతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా పేదలకు బట్టలు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జకృత్, పిత్రు వంటి దానధర్మాలకు ప్రతీకగా ముస్లింలు రంజాన్ నెల మాసం ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారన్నారు. పేద, ధనిక తేడా లేకుండా ముస్లిందరూ తమకు ఉన్న దాంట్లో కొంత దాన ధర్మాలు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి బాలుడికి గాయాలు



నవతెలంగాణ-జవహర్‌నగర్

గ్యాస్ సిలిండర్ పేలి బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బీజేఆర్ నగర్ జ్యోతిరావు కాలనీలో ఓ ఇంట్లో గ్యాస్ లీకై సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో బాన్సీ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఇంట్లో పెద్దవాళ్లు ఎవరూ లేకపోవడం గమనార్హం.

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-అల్వాల్

రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా నియామకమైన కే.శ్రీనివాస్ రెడ్డిని ఏఎస్‌రావు నగర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రధాన కార్యదర్శి విరహత్ అలీని, తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వీవీ.రావులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, గౌరవ సలహాదారు ఆస శ్రీరాములు, సామాజిక సేవకులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లె మల్లేష్, కోశాధికారి బి చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివకుమార్, సభ్యులు నరసింహ, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని మైసమ్మగూడెం, గుండ్లపోచంపల్లి, బాసురేగడి, మండల పరిధిలోని గౌడవెల్లి సాకేత్ భూసత్వ, గౌడవల్లి, గిర్మాపూర్, రాయిలాపూర్, శ్రీరంగవరం, డబిల్ పూర్, కోనాయిపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన 500 మంది బీజేపీలో చేరారు. డబిల్‌పూర్ సొసైటీ డైరెక్టర్‌లు జీడిపల్లి భూపాల్, జీడిపల్లి పోచమ్మ, జీడిపల్లి భిక్షపతి ఇంటికి వెళ్లి వారి మద్దతు కోరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించగా అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. కోనాయిపల్లిలో శివాజీ యువజన సంఘం నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, వీరన్నగారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుగు సుదర్శన్ రెడ్డి, నందారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తదితరులున్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధ నకు కృషి చేయాలని మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సంజయ్ నగర్‌లో మల్కాజిగిరి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని కార్యక్రమంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీతారామయాదవ్, గౌడ సంఘం నాయకులు, బీసీ ఐక్య వేదిక నాయకులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీఐటీయూ నాయకులు నరసింహ ఔదార్యం



- జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని చౌదరిగూడకు చెందిన మేడ్చల్ జిల్లా సీఐటీయూ నేత నరసింహ తన పుట్టినరోజు సందర్భంగా రేణుక ఎల్లమ్మ కాలనీలోని ఓల్డ్ వృద్ధాశ్రమానికి బియ్యం, నిత్యావసర సరుకులను (పండ్లు) అందజేసి ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం వృద్ధుల సమక్షంలో తన జన్మదిన వేడుకలను నిర్వహించు కోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

'సోదర భావాన్ని పెంచేవి ఇఫ్తార్ విందులు'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మతసామరస్యాన్ని సోదర భావాన్ని పెంచేవి ఇఫ్తార్ విందులని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ చైర్మెన్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిలు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ పాలకులు వివిధ పార్టీల నుంచి కార్యకర్తల చేరికల చుట్టూ తిరుగుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నార న్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోరాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్,సాజిద్,చిన్న చౌదరి,సుంకరి చందు ముదిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు : కార్పొరేటర్ జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంతమంది కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారని జోరుగా ప్రచారం జరుగుతున్న తరుణంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభిపూర్ రాజు వెంటే తన రాజకీయ ప్రస్థానం కొనసాగనుందని స్పష్టం చేశారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎమ్మెల్సీ నాయకత్వంలో బీఆర్ఎస్ బలోపేతం దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.అధికారం ఉన్నా లేకున్నా పార్టీ వీడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్టలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఉందని.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే కథనాలను కార్యకర్తలు నమ్మవద్దని.. రాజన్న వెంటే ఉండి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తామన్నారు.



తెలంగాణ వీరత్వానికి సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ - కూకట్ పల్లి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అనిఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ కార్యాల యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూ ర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను స్మరించు కున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాచరిక పోకడలకు వ్యతిరేకంగా, సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, రాములుగౌడ్, వెంకటేష్ గౌడ్, భాస్కర్, బాలస్వామి, యాదగిరి, యం. రాజు, మల్లేష్, మోజెస్, ఎచ్.మహేష్, సంతోష్ పుట్టం దేవి, స్వప్న, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డిని, మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్‌ను, జానకి రామ రాజు లను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్, కష్ణ ముదిరాజ్, కిరణ్, భాస్కర్, జి.రవి, యాదగిరి, మహేష్, రాజేందర్, బాలస్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులు ఐక్యతను పెంపొందిస్తాయి

- డీసీసీ మాజీ అధ్యక్షులు కేఎం.ప్రతాప్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ,ముస్లింల ఐక్యతను ఇఫ్తార్ విందులు పెంపొందిస్తాయని డీసీసీ మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేఎం.ప్రతాప్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో గల జామ మజీద్, మహమ్మదీయ మజీద్ కమిటీ, సదర్ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం, స్పైటన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయనతోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు కేపీ.విశాల్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై మత పెద్దలతో పాటు, ముస్లింలతో కలిసి(ముగ్రిబ్ నమాజ్) ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో వచ్చే ఇఫ్తార్ పార్టీలు స్నేహబాంధవ్యాలను పెంచుతూ అన్నదమ్ముల వలె కలిసి ఉం డడానికి దోహదపడతాయన్నారు. భావితరాల వారికి స్ఫూర్తినిస్తాయన్నారు. ఇఫ్తార్ పార్టీ అంటే మనమందరం ఒకే చోట కలిసి ఉండే ఇంటి పార్టీ అని అన్నారు. రోజా సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న గాంధీనగర్, నందానగర్, వెంకట్రామిరెడ్డినగర్,నెహ్రూ నగర్,బిజెఆర్ నగర్, గిరినగర్, గురు మూర్తి నగర్,మారుతి నగర్, విజయనగర్ కాలనీ,భగత్ సింగ్ నగర్ ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జామ మస్జిద్ మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు మహమ్మద్ ఖాజామీయా, మహమ్మద్ సిరాజుద్దీన్, హమీద్ భాయ్, మహమ్మద్ పాషా,షేక్ బాబు మియా,గౌసుద్దీన్, అబ్దుల్ ఖాదర్, గౌస్, జలీల్ ఖాన్,ఉస్మాన్, మొహమ్మద్ రఫీద్,మమ్మద్ నిజాం, మొహమ్మద్ రియాజ్,ఇర్ఫాన్,షాకీర్,మహమ్మద్ ఖాన్, నసీరుద్దీన్, సల్మాన్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగలకు అన్యాయం చేసిన కాంగ్రెస్

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-బంజారా హిల్స్

కాంగ్రెస్ పార్టీ మరోసారి మాదిగలకు తీరని అన్యాయమే చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాలు ఉంటే ఆ పార్టీ మూడు స్థానాలను మాదిగలకు కేటాయించలేదని తెలిపారు.12 స్థానాల్లో మెజార్టీ స్థానాలు రెడ్డిలకే కేటాయించారని ఆ ఒక్క వర్గం ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారా అని ప్రశ్నించారు సోమాజీ గూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ లో నూటికి 70 శాతం ఉన్న మాదిగలకు గుర్తించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేసిన ద్రోహానికి నిరసనగా ఆ పార్టీ కి వ్యతిరేకంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మాదిగలే తన గెలుపునకు దోహద పడ్డారన్న రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు మాదిగలకు టికెట్ ఇవ్వ లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన సీఎం సీటు కోసం మాలలతో రేవంత్ కుమ్మక్కయ్యారనీ బీసీలకు కూడా రేవంత్ రెడ్డి మొండి చెయ్యి చూపారన్నారు.గతంలో రాజీనామా చేయకుండా పార్టీ లో చేరితే రాళ్ళతో కొట్టాలి అన్న రేవంత్ రెడ్డి మాట ఏమైందని ప్రశ్నించారు. కడియం శ్రీహరి ని కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించింది ఎవరనీ ఇప్పుడు ఎవరిని రాళ్ళతో కొట్టాలో సీఎం సమాధానం చెప్పాలన్నారు. సిగ్గు లేని కడియం శ్రీహరిని ఎలా పార్టీలోకి తీసుకున్నారో చెప్పాలన్నారు. ఆయనను బీఆర్ఎస్ ఎమ్మెల్సీని చేసిందని, డిప్యూటీ సీఎం చేసిందని, ఇప్పుడు ఎమ్మెల్యేను సైతం చేసిందన్నారు.40 ఏండ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయని వ్యక్తి కూతురికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారని ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన దొమ్మటి సాంబయ్యకు రేవంత్ అన్యాయం చేశారన్నారు.కడియం శ్రీహరి కూతురు ఆంధ్ర అబ్బాయిని పెండ్లి చేసుకుందని కావాలనుకుంటే ఏపీలో సీటు ఇస్తే బాగుండేదన్నారు.

ఆదాయం పెరిగింది..!



- స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు రూ.2,449.91 కోట్ల రాబడి
- కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా రూ.670.83 కోట్లు
- ఘట్‌కేసర్‌లో అత్యల్పంగా రూ.52 కోట్ల రాబడి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కనిపించని ఎన్నికల ఎఫెక్ట్
- గతేడాదితో పోలిస్తే ఈసారి రూ.45.54 కోట్ల అధిక రాబడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం కాస్త పెరిగింది. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కొద్ది మేర తగ్గినప్పటికీ ఆదాయంలో వద్ధి నమోదైంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,49,509 డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయగా.. రూ.2,449.91 కోట్ల ఆదాయం సమకూరింది. భారీగా కాకపోయినా.. స్థిరాస్తి రంగం పూర్తిగా నేల చూపులు చూడకుండా కొద్ది మేర పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిరాస్తి రంగం పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత లావాదేవీలు పెరిగే అవకాశాలు ఉన్నట్టు స్థిరాస్తి వ్యాపారులు అంచనా వేస్తున్నారు. వ్యాపారులు కొత్త సంవత్సరంపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం రాబడిపై అసెంబ్లీ ఎన్నికల ప్రభావం ఎక్కువగా ఎఫెక్ట్ చూపనట్టుగా కనిపిస్తోంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌తోపాటు బాలానగర్, ఘట్‌కేసర్, కాప్రా, కీసర, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, నారపల్లి, కుత్బుల్లాపూర్, శామీర్‌పేట, ఉప్పల్, వల్లభనగర్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి 1,62,443 డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయగా.. రూ.2,404.37 కోట్ల ఆదాయం వచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,49,509 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా.. రూ.2,449.91 కోట్ల ఆదాయం వచ్చింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 12,934 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తగ్గినా.. ఆదాయం మాత్రం రూ.45.54 కోట్లు అధికంగా లభించింది.

తగ్గిన రిజిస్ట్రేషన్లు.. పెరిగిన ఆదాయం..

రిజిస్ట్రేషన్ల సంఖ్య కొంత మేర తగ్గినా.. రాబడిపై పెద్దగా ఎఫెక్ట్ పడలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12,934 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తక్కువగా జరగ్గా.. రూ.45.54 కోట్ల ఆదాయం ఎక్కువగా సమకూరింది. ఆరు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలు జరిగినా.. ఆ ప్రభావం ఆస్తుల క్రయ విక్రయాలపై పెద్దగా పడ లేదు. దీంతో గతేడాదితో పోలిస్తే కాస్త తక్కువ సంఖ్యలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా ఆదాయం కొద్దిమేర పెరిగింది.

అత్యధికంగా కుత్బుల్లాపూర్ నుంచే..

ఫీజులు పెరగడంతో.. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు, భూవిలువ, ఇతర పన్నులను పెంచింది. అందుకే డాక్యుమెంట్ల సంఖ్య తగ్గినా ఆదాయం మాత్రం పడిపోలేదు. అత్యధికంగా కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతేడాది 34,036 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. రూ.583.05 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది 36,176 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా.. రూ.670.83 కోట్ల ఆదాయం వచ్చింది.

స్థిరాస్తి రంగానికి కాస్త ఊరట

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2023-202 సంవత్సరం స్థిరాస్తి రంగానికి ఊరట కల్పించింది. దస్తావేజుల లావాదేవీలు తక్కువగా జరగడంతో, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు కూడా రాబడి కొద్ది మేర పెరిగింది. గతేడాదితో పోలిస్తే ఈ సారి రూ.45.54 కోట్లు అధికంగా రాబడి వచ్చినట్టు తెలుస్తోంది. స్థిరాస్తుల లావాదేవీలు స్వల్పంగా పెరిగినట్టు కనబడుతుంది. శివారు ప్రాంతాల్లో ప్రాంల్యాంక్స్ విక్రయాలు పెరగ్గా ఖాళీ స్థలాలు, ప్లాట్ల అమ్మకాలు, కొనుగోలు పెద్దగా చోటు చేసుకోలేదు.

కనిపించని ఎన్నికల ప్రభావం

2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థిరాస్తి రంగంపై ఎన్నికల ప్రభావం కాస్త తక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు అంత ఎఫెక్ట్ చూపకపోయినా.. త్వరలో జరుగున్న పార్లమెంట్ ఎన్నికల ప్రభావం కూడా అంతగా ఉండేలా కనిపించడం లేదు. వాస్తవంగా స్థిరాస్తి వ్యాపారుల్లో అత్యధిక శాతం రాజకీయ పక్షాల నేతలు ఉంటారు. ఎన్నికల నేపథ్యంలో భూముల క్రయ విక్రయాలపై పెద్దగా పెట్టుబడులు సమకూరలేదు. మరోవైపు ఎన్ఆర్ఐలు సైతం స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అంతగా ఆకస్తి కనబర్చలేదు. ఎన్నికల నేపథ్యంలో స్థిరాస్తి రంగం కాస్త నేల చూపులు చూసినట్టుగా అనిపించింది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇలా..

క్ర.సం.	ఆర్.ఓ	దాక్యుమెంట్లు	ఆదాయం (రూ.కోట్లలో)
1.	బాలానగర్	5,657	187.75
2.	ఘట్‌కేసర్	8,077	52.07
3.	కాప్రా	7,342	113.44
4.	కీసర	13,959	109.99
5.	కూకట్‌పల్లి	11,116	263.54
6.	మల్కాజిగిరి	9,732	163.27
7.	మేడ్చల్ (ఆర్ఓ)	17,804	285.99
8.	నారపల్లి	12,782	121.73
9.	కుత్బుల్లాపూర్	36,176	670.83
10.	శామీర్‌పేట	7,957	57.06
11.	ఉప్పల్	21,648	313.24
12.	వల్లభనగర్	6,973	111
	మొత్తం	1,49,509	2,449.91

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం



- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి కేసీఆర్ రుణం తీర్చుకుందామనికూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం మూసాపేట, బోయినపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో, ఎంపీగా గెలిపించుకుందామని తెలిపారు. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారన్నారు. చేసిన మేలు గుర్తుండేలా ఇప్పుడు మనం ఆ రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, అంబటి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై, శ్రవణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవలో ముందుకు సాగుతూ, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ వేడుకలకు కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,సబిహా గౌసుద్దీన్, శిరీష బాబు రావు, నరేంద్ర ఆచార్య, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్,నపారి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా



- సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆపదలో ఉండే వారికి అండగా ఉంటానని, అన్నా అంటే నేనున్నా అంటూ భరోసా ఇస్తానని టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన పేద కార్మికుడు శ్రీనివాస్ రెడ్డికి కృత్రిమ చేయిని బిగించడంలో ఆర్థిక సహాయం చేసి తన వంతు పాత్రను పోషిస్తూ ఆయన మానవతను చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే.. గాజులరామారం డివిజన్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట్ రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి పానీపూరి తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు పానీపూరి మిషన్‌లో తన చేయి ఇరుక్కుపోయింది. ఈ మేరకు వైద్యులు చికిత్స చేసి చేయిని తీసేశారు. విషయం తెలుసుకున్న పున్నారెడ్డి ఆ కుటుంబానికి సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో తన వంతు సహకారంగా మిత్రులు హసన్ భాయ్, వెంకటస్వామి, వెంకటరామిరెడ్డి, బి.ఎల్. నాయుడు, రంజిత్ సింగ్, పోచెందర్,సతీష్, యూనిస్, బంధుమిత్రుల సహకారంతో బాధితుడు శ్రీనివాస్ రెడ్డికి సాధ్యమైనంత ఆర్థిక సహాయం చేసి కృత్రిమ చేయిని బిగించి మళ్లీ కొత్త జీవితాన్ని అందించి మనోధైర్యం నింపారు. మంగళవారం వారితో కలిసి ఆయన చెక్కును అందజేశారు. భవిష్యత్తులో కూడా పేదలకు పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు

భాషా పండితుల పదోన్నతులకు టెట్ నిబంధన వర్తింపజేయొద్దు



- రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘం వినతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాశాఖ బుర్ర వెంకటేశ్వర్లును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పని చేస్తున్న భాషా పండితులకు ,ఆర్‌టీఈ యాక్ట్ 35/2009 ప్రకారం, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కోసం టెట్ పేపర్-2 పాస్ కావలసిన అవసరం లేదన్నారు. కనుక మినహాయింపు కోసం ఎన్‌సీటీఈ నుంచి వివరణ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని భాషా పండితులు అప్పర్ ప్రైమరీ కోసం నియమితులైన వారు స్కూల్ అసిస్టెంట్‌లుగా, హైస్కూల్ స్థాయిలో పదోన్నతి కల్పించే సందర్భంలో, ఆర్‌టీఈ యాక్ట్ 35/2009 ప్రకారము, టెట్ నిబంధన వర్తించదని చెప్పారు. అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో పనిచేస్తున్న భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కోసం, టెట్ పేపర్ క్వీక్మీ పాస్ కావలసిన అవసరం లేదని, అలహాబాద్ హైకోర్టు తేదీ 23-08-2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు పదోన్నతి కోసం టెట్ అవసరం లేదని తీర్పునిచ్చిందన్నారు. కావున ఆర్‌టీఈ యాక్ట్ 35/2009 ప్రకారం భాషా పండితులకు పదోన్నతి కోసం టెట్ నిబంధన వర్తించదనే అంశంతో పాటు అలహాబాద్ హైకోర్టు తీర్పును పరిగణలోనికి తీసుకొని రాష్ట్రంలో పదోన్నతులు చేపట్టడానికి, ఎన్‌సీటీఈ అనుమతి తీసుకోవాలని సంఘం పక్షాన కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వీఎస్ఎస్‌సీఎస్ శర్మ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు హామిద్ ఖాన్ పాల్గొన్నారు.

ఓ చిన్న పలకరింపు..ఆ వృద్ధుల కడుపు నింపు..





- లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిరాదరణకు గురైన వృద్ధులకు మన చిన్న పలకరింపే వారి కడుపు(మనసు) నిండినంతగా భావిస్తారని ప్రముఖ పారిశ్రామికవేత్త,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్య గాంధీనగర్ అధ్యక్షులు,రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత,కళా సేవకులు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం ప్రముఖ సంఘసేవకులు, బిల్డర్ హేమాద్రినాయుడు తన 42 వ పుట్టిన రోజు వేడుకలను ఆల్విన్ కాలనీ లోని రాజేశ్వరి వద్ధాశ్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లడుతూ జన్మదిన వేడుకలు వద్ధాశ్రమంలో జరుపుకోవడంతో హేమాద్రి నాయుడుకు ఎన్నో జన్మల పుణ్యఫలం దక్కిందని కొనియాడారు.ఈ సందర్భంగా హేమాద్రి మాట్లడుతూ వద్ధాశ్రమంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మానాన్నలాంటి పెద్దలకు తన చేతితో వడ్డించి అన్నదానం చేయటం పూర్వజన్మ సుకృతముగా బావిస్తున్నానన్నారు. వృద్ధాశ్రమంలోని పూర్వ ఆర్మీ అధినేత గాధ అప్పల స్వామీ మాట్లడుతూ జీవితంలో ఎన్నో అనుభవించి భరతమాతకు సేవలందించి చివరకు నా అనే వారు కరవై ఈ వృద్ధాశ్రమంలో జీవిస్తున్న తమకు కొడుకు లాంటి హేమాద్రి నాయుడు తన పుట్టిన రోజు తమ సమక్షం లో జరుపుకోవడం మళ్లీ బంధుమిత్రులను కుటుంబ సభ్యులను కలుసుకున్న ఆనందం కలిగిందన్నారు. నిండు నూరేండ్లు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు పెద్ద మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు హరిత,చిన్నారి పిల్లలు చైతన్య, సహస్ర,ప్రముఖ కవి,పుడమిరత్న అవార్డు గ్రహిత,మానస టూల్ టెక్ అదినేత వాకిటి రామ్ రెడ్డి,డిఫెన్సు విశ్రాంతి ఉద్యోగి వేణుగోపాల్ రెడ్డి,సాహితీ సేవకులు రాఘవ రెడ్డి,గోవింద్ రెడ్డి, నందు,వద్ధాశ్రమం నిర్వాహకులు వెంకటేశ్వర రావు,జగన్ మోహిని,చెన్నమ్మ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకంక్షాలు తెలిపారు.వికలాంగుల సంక్షేమ సంఘానికి బీరువా,ఎంబీఏ చదువుతున్న పేద విద్యార్థికి రెండువేల రూపాయల నగదును ఆయన అందజేశారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



- 3 కిలోల గంజాయి,రూ.10 వేల నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జనసంచార ప్రాంతాల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని బాలనగర్ ఎస్ఓటి పోలీసులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆల్విన్ కాలనీ తులసి నగర్ లో నివసించే కట్టెబోయిన రమేష్ యాదవ్ గత కొన్నేండ్ల క్రితం భద్రాచలం నుంచి హైదరాబాద్ వచ్చి కుటుంబంతో స్థిరపడ్డాడు.ఓ ప్రయివేటు పరిశ్రమలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా వడపర్తి కిరణ్ (అలియాస్)సురేష్ పాత నేరస్తుడు.గతంలో భద్రాచలంలో అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. కిరణ్ గంజాయి వ్యాపారి కాగా రమేష్ యాదవ్ తో పరిచయం పెంచుకొని నగరంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం యాక్టివా వాహనంపై(టీఎస్ 28 ఎం 64 79) భద్రాచలం వెళ్లి (చెక్ పోస్ట్ ల దారి గుండా)పోలీసుల కండ్లు గప్పి మిత్రుడైన వడపర్తి కిరణ్ వద్ద భద్రాచలం నుంచి 3 కిలోల గంజాయిని అదే బైక్ రమేష్ యాదవ్ పై నగరానికి తీసుకువచ్చాడు. కిరణ్ సూచనల మేరకు జగద్గిరిగుట్ట వచ్చి దినసరి కూలీలకు విక్రయించబోతున్న క్రమంతో పక్కా సమాచారం తెలుసుకున్న బాలానగర్ ఎస్వోటీ పోలీసులు, జగద్గిరిగుట్ట పోలీసులు రమేష్ యాదవ్ ను వలపన్ని పట్టుకున్నారు.తమదైన శైలిలో పోలీసులు విచారణ జరిపారు.గంజాయి విక్రయించిన వడపర్తి కిరణ్(అలియాస్)సురేష్ పరారీలో ఉన్నట్టు తెలిపారు.నిందితుడు వద్ద నుంచి 3 కేజీల గంజాయితో,పాటు యాక్టివా వాహనం,ఒక మొబైల్ ఫోన్,రూ.10 వేలు, స్వాదినపరుచుకొని జగద్గిరిగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం సాధించి పెట్టిన స్వయం పాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి రాజ్యాధికారాన్ని సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అంసా ఓయూ ప్రెసిడెంట్ నామ సైదులు, రీసెర్చ్ స్కాలర్స్ గజ్జెల రాజేందర్, బొజ్జ ఆనంద్, జింకల పాండారి,బద్రి, రవీందర్ ,నాగార్జున, పుట్ట పవన్, సంతోష్, కిరణ్, గణేష్, జయంత్, మహేష్, రాజశేఖర్, వెంకటేష్, నవీన్, పాల్గొన్నారు.

నైపుణ్యాలతో కూడిన విద్యతో అభివృద్ధి



నవతెలంగాణ-బంజారాహిల్స్

నైపుణ్యాలతో కూడిన విద్యతోనే విద్యార్థులు ఏ రంగంలో నైనా రాణించగలరని గుజరాత్ యూని వర్సిటీ ప్రొఫెసర్ ఆర్.బి జడేజా అన్నారు. గుజరాత్‌కు చెందిన మార్వాడి యూనివర్సిటీ మంగళవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని సీఎఫ్ఓ హార్దిక్ దుద్దిల్లతో కలిసి ప్రారంభించారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో ప్రపంచమే గ్రామంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో పాటు అత్యుత్తమ విద్య మన విద్యార్థులకు అవసరమని దీన్ని దష్టిలో ఉంచుకొని మార్వాడి యూనివర్సిటీ వైద్య విద్యతో పాటు సాంకేతిక విద్యలు సాధారణ డిగ్రీలను సైతం అందుబాటు ధరల్లోనే అందిస్తుందని చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించే నిమిత్తం తెలంగాణలో మొదటిసారిగా అడ్మినిస్ట్రేటి వ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాన్పిడో ఎడ్యుకేషన్ అండ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఎఫ్ ఓ హార్దిక్ దుద్దిల్లా, రీజనల్ మేనేజర్ వినయ్ మేనేజింగ్ డైరెక్టర్ హేమా ప్రసాద్ రెడ్డి డైరెక్టర్లు వినయ్ వర్మ, డాక్టర్ వసుధ ధీరజ్లు పాల్గొన్నారు.

జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటా

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కుటుంబ కలహాలతో బోరబండలోని తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయిన జర్న లిస్టు రఘు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, రఘు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏ ఒక్క విలేకరి కూడా ఈ విధమైన నిర్ణయాలు తీసుకుని భార్య బిడ్డలకు అన్యాయం చేయ వద్దని, విలేకరులకు ఎప్పుడూ ఏ విధమైన సమస్య వచ్చినా తన వద్దకు వచ్చి చెప్పుకోవచ్చునన్నారు. వారికి అండగా ఉంటానని అన్నారు. అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండే రిపోర్టర్ రఘు మతి చాలా బాధాకరం అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రఘు మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ.. రఘు కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

పేను(లైస్) చికిత్స పరిష్కారాల గురించి అవగాహన

- పేను నిర్మూలన చికిత్స బ్రాండ్‌గా గుర్తింపు పొందిన మేడికర్



నవ తెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

పేను నిర్మూలన చికిత్స బ్రాండ్‌గా గుర్తింపు పొందిన మెడికేర్ షాంపూ వాడే విధానంపై బేగంపేటలోని వివంత హెూటల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమ శ్రీ బోస్ అవస్తి మాట్లాడుతూ 'ఒక బ్రాండ్‌గా వినియోగదారులకు సమ ర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొబ్బ రి, వేప నూరు శాతం సహజ యాక్టివ్‌లతో పిల్లల కోసం తీర్చిదిద్దిన సురక్షిత`మైన షాంపూతో, కేవలం నాలుగు వారాలలో పేను తొలగింపును సౌకర్యవ ంతముగా పేను గుడ్లుతో సహా నిర్మూలించాము. మేడికర్ హెయిర్ హైజీన్ మిషన్ ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా 300 పాఠశాలల్లో మూడు లక్షల 50 వేల మంది పిల్లలను పేను బారి నుండి పూర్తిగా విముక్తి కలిగించటం జరిగింది' అని తెలిపారు. అనంతరం డాక్టర్ అమూల్య మైసూర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ అండ్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ 'తలలో పేనులు ఉండటం సాధారణమైనప్పటికీ తరచుగా గుర్తించబడవు ,ఇది బాధిత పిల్లలకు దీర్ఘకాలిక అసౌకర్యం సంభావ్య సమస్యలకు దారితీస్తుంది. వేప, కొబ్బరి వంటి సహజ పదార్థాలు పేను సమస్యను పరిష్కరించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులలో ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను మెడికేర్ బ్రాండ్ చూసిందన్నారు. పాఠశాల పిల్లల సజనాత్మకతను వెలికి తీసేలా డ్రాయింగ్ పోటీని కూడా నిర్వహించింది. ఇందులో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు. 1968లో ప్రారంభించబడిన మెడికేర్ దేశం విశ్వసించే బ్రాండ్ గా మారింది. ఇది పిల్లలకు సేఫ్ అని వైద్య పరంగా పరీక్షించబడింది .వాష్- ఆఫ్ షాంపు ఫార్మాట్(సాచెట్ అండ్ బాటిల్)లో మార్కెట్లో అందుబాటులో ఉంటుంది' అని తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలివ్వండి



నవతెలంగాణ-ఓయూ

నిజాం కాలేజీలో పనిచేసే నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో ఉద్యోగులు మంగళవారం ఓయూ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు బియాని జ్ఞానేస్వర్ సారథ్యంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మీ నారాయణను కలిసి సమస్యను విన్నవించారు. రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించారని ఉద్యోగులు తెలిపారు. బియ్యాన్ని జ్ఞానేశ్వర్ తో కాంట్రాక్టు ఉద్యోగులు సమావేశంమయ్యారు.

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి
- ఆగాపుర ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ ఆగాపుర ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం కోసం వచ్చిన మహిళలతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగారు. మందులు ఇస్తున్నారా? పోషకా హారంపై అవగాహన కల్పిస్తున్నారా? అనే వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ రూమ్, ల్యాబ్ పరిశీలించారు. రోజుకి పేషెంట్లు ఎంతమంది వస్తారని.. వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలో వైద్యుల సేవలు బాగు న్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖానల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీకళ, ఎస్ఎంవో డాక్టర్ ఇస్రార్ ఉన్నిసా, డాక్టర్ నాగేంద్ర బాబు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కిరణ్‌కు కాంట్రాక్టు ఉద్యోగుల నివాళి



నవతెలంగాణ-ఓయూ

ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా, ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగిన వడ్లకొండ కిరణ్ మార్చి 21న అనారోగ్యంతో స్వగృహంలో మరణించిన విషయం తెలిసిందే. ఓయూలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎల్. పద్మ మాట్లాడుతూ. కిరణ్ మతి కార్మిక ఉద్యమానికి తీరని లోటు అన్నారు.ఓయూలో హాస్టల్స్ ఉద్యోగుల హక్కులను కాపాడాలని, కనీస వేతనాలు చెల్లించాలని ,మేడే కార్యక్రమాల్లోనూ పాల్గొని కామ్రేడ్ కిరణ్ తన సంఘీభావాన్ని తెలిపారన్నారు. కరోనా సమయంలో హాస్టల్స్ ఉద్యోగుల ను యూనివర్సిటీ తొలగించడానికి ప్రయత్నించిన సందర్భంలో హాస్టల్స్ ఉద్యోగులు లేడీస్ హాస్టల్ ముందర అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందర చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని తన మద్దతును తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా ఓయూ హాస్టల్స్ అండ్ మెస్ ఉద్యోగులు గుర్తు చేశారు. కిరణ్ ఆశయాలను కొనసాగించాలని ,కిరణ్ మతికి నివాళి అర్పిస్తూ వారి కుటుంబానికి సంఘీభావం తెలిపారు. లేడీస్ హాస్టల్ దగ్గర, సెంటినరీ హాస్టల్ లోనూ వివిధ చోట్ల హాస్టల్స్ ఉద్యోగులు తమ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎల్. పద్మ, పివైఎల్ జిల్లా నాయకులు కష్ణ, ఓయూ నాయకులు జయ, వెంకటేష్ ,పద్మ, రాము, శ్రీనివాస్, విజయ, భారతి, శ్యామల, లత, లక్ష్మి, వీణ, రేణుక నాహెద , సామ్రాజ్య, శాంత పాల్గొన్నారు.

భోజ్‌రెడ్డి కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

భోజ్ రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం, జిజ్ఞాస-2024 ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవంలో నూతన సాంకేతికం పైన నిర్వహించిన వివిధ పోటీలలో 1073 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా, డీఆర్‌ఎవో ఎఎస్‌ఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్ శంకర్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో వారు మాట్లాడుతూ విద్యార్థు లు ఇంజినీరింగ్ ప్రాథమిక అంశాలను అవపోసన పట్టాలని సూచించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలని, దానికి డిఆర్డివో దోహదపడుతుందని తెలిపారు. అనంత`రం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవన్ మాట్లాడుతూ ఈ సాంకేతిక కార్యక్రమంలో విభిన్నమైన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా, డాక్టర్ ఎమ్ శైలజ, పరీక్షల అదనపు కంట్రోలర్, జె.ఎన్.టి.యు.హెచ్, హైదరాబాద్, మాట్లా డుతూ జిజ్ఞాసలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ ప్రొఫెసర్ వి సుధ, సీఓఓ డాక్టర్ సుజాత గంగాధర్, అకడమిక్డైరెక్టర్ డాక్టర్ గ్రేసి శైలశ్రీ, ఉప, ప్రధానోపాధ్యాయుడు జి దయాకర్ రెడ్డి, కన్వీనర్ ఆర్ మంజు భార్గవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్‌పై కాల్పులు జరిపిన నిందితులను శిక్షించాలి



- ఓయూలో పోస్టర్స్ విడుదల

నవతెలంగాణ-ఓయూ

గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న పాటపై తూటా కార్యక్రమన్ని విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట కార్యక్రమ పోస్టర్స్ ను గద్దర్ కుమార్ సూర్యం, ఓయూ ఔట (సి) ,అధ్యక్షుడు డా.ఎ. పరశురాం లు విడుదల చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గద్దర్ పై కాల్పులు జరిపిన వారిని శిక్షించాలని కోరారు. పాలకులు మారినా 27 సంవత్సరాలుగా గద్దర్‌పై కాల్పులు జరిపిన వారిని గుర్తించడంలో శిక్షించడంలో అన్ని ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల నేటికీ గద్దర్‌కు న్యాయం జరగలేదన్నారు. వారి త్యాగాలపై ప్రభుత్వాలు ఏర్పం`చుకున్న పార్టీలు వచ్చిన తర్వాత కూడా వారికి న్యాయం చేయకపోవడం బాధాకరమైన విషయమన్నారు. అందుకే ఈ విషయాన్ని సమాజం ముందు ఉంచాలని గద్దర్ పై జరిగిన కాల్పులను మానవీయ కోణంలో ఆలోచించి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈనెల 6న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటల నుండి "పాటపై తూట" అనే సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ చంద్ర కుమార్, ప్రొ. కంచె ఐలయ్య, డాక్టర్ పరకాల ప్రభాకర్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ, జేబీ రాజు, పాశం యాదగిరి, విమలక్క తదితరులు వచ్చి ప్రసంగిస్తారని గద్దర్ ఫౌండేషన్ మెంబర్ గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఔట సి అధ్యక్షులు డా.పరశురాం, డా. ప్రేమయ్య , డా. బాలకోటి, డా. రవికుమార్, డా.వినీత పాండే పాల్గొన్నారు.

ప్రభుత్వ యూనివర్సిటీ సాధన సమితి ఏర్పాటు



నవతెలంగాణ-ఓయూ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఓయూ ప్రొఫెసర్లు, స్కాలర్స్, స్టూడెంట్స్ ఓయూ,ఆర్ట్స్ కాలేజ్, పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఓయూ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం చెంది దశాబ్దం కాలం పూర్తి అయిన తర్వాత కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం బాధాకరమన్నారు. భౌగోళికంగా, విద్యాపరంగా అనువైన ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా నాణ్యమైన పరిశోధనలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, ఖమ్మం జిల్లాలో మాత్రమే ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం ఖమ్మం జిల్లా పట్ల వివక్ష కాదా అని వారు ప్రశ్నించారు. గతంలోని ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు ఎన్నికలు మొదలు కాగానే ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామంటూ హామీ ఇచ్చి , ఎన్నికలు తరువాత హామీ అమలు చేయడం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించేవారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు ప్రజాప్రతినిధులు ఖమ్మం జిల్లా విద్యార్థి, యువత, ప్రజల ఆకాంక్షను నెరవేర్చా లని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కూడా తక్షణమే స్పందించి ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఓయూలో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ప్రొఫెసర్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ యూనివర్సిటీ సాధన సమితి ఏర్పాటు చేశామన్నారు. ఈ సమితికి అడ్వైజర్లుగా ఓయూలోని ఖమ్మం జిల్లాకు చెందిన ప్రొఫెసర్లు ఉంటారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ యూనివర్సిటీ సాధన సమితి కన్వీనర్ గా ఓయూ విద్యార్థి నేత ఎస్. నాగేశ్వర్ రావు (రీసెర్చ్ స్కాలర్ , కో - కన్వీనర్ గా ఓయూ విద్యార్థి నేత ఎన్.సుమంత్ లను ఎన్నుకున్నమని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓయూ ప్రొఫెసర్లు కొండా నాగేశ్వరరావు, ఆమంచి నాగేశ్వరరావు, సి.ఎచ్.వంశిధర్, గుమ్మడి అనురాధ, విద్యార్థి నేతలు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.సుమంత్, రుక్మత్ పాషా, అంజి, సంపత్, మేఘన, సిరి, క్రాంతి పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో దారుణం

- అర గంటపాటు ఫిట్స్‌తో విలవిలా కొట్టుకొని కార్మికుడు మృతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో దారుణం చోటు చేసుకుంది. కనీస మానత్వం కూడా చూపించని వైనం నెలకొంది. ఎన్నికల విధుల నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంటమలాజీ కార్మికుడు పెండ్యాల కిషన్ (48) ఫిట్స్‌తో మృతి చెందాడు. ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో దాదాపు అర గంటపాటు విలవిలా కొట్టుకన్నాడు. తల్లడిల్లుతున్నా అక్కడున్న వారు చోద్యం చూశారే కానీ, 108 కాల్ చెద్దామని, లేదా జీహెచ్‌ఎంసీలోని డిస్పెన్సరీకైనా తరలిద్దామనే ఆలోచించలేదు. దాంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. ఈ సంఘటన మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాల యంలో చోటు చేసుకుంది. అంబర్ సర్కిల్ గోల్నాకలో ఎంటమలాజి విభాగంలో పనిచేసే పెండ్యాల కిషన్ ప్రధాన కార్యాలయంలో రోజు మాదిరిగానే మంగళవారం ప్రధాన కార్యాలయంలో విధులకు హాజరయ్యాడు. ప్రధాన కార్యాలయం మేయర్ గేట్ వద్ద విధి నిర్వహ ణలో ఉండగా ఒక్కసారిగా ఫిట్స్ వచ్చాయి. కాళ్లు చేతులు కొట్టకుంటున్నాడని అక్కడే ఉన్న ఇతర ఉద్యోగులు తెలిపారు. అర గంట తరువాత సమీపంలోని హైదరాబాద్ నర్సింగ్ హెూంకు కిషన్‌ను తరలించారు. అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. అక్కడికి చేరుకున్న కిషన్ కుటంబ సభ్యులు మతదేహన్ని ఇంటికి తరలించారు. కార్మికుల ఆరోగ్య పరిస్థితులు పట్టించు కోకుండా కర్కశంగా ఎన్నికల విధులు చేయించడంతోనే కార్మికుని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. కిషన్ కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నామమాత్రంగా మారిన ప్రైమరీ హెల్త్ సెంటర్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ నామమాత్రంగా మారిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో వందల సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు విధులు నిర్వహిస్తారు. వివిధ పనులపై వందల సంఖ్యలో సందర్శకులు కూడా ప్రతి రోజు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శిస్తారు. ఇంత మంది ఒకేచోట ఉండే కార్యాలయంలో ప్రాథమిక చికిత్స అందచేందుకు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేశారు. అయితే ఈ హెల్త్ సెంటర్ వైద్యులు ఎప్పుడు ఉండరనే విమర్శలు ఉన్నాయి. నర్సింగ్ సిబ్బందితోనే ఇక్కడ వైద్య చికిత్సలు అందిస్తారని తెలిసింది. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు సరైన సౌకర్యం లేకపోవడంతో అమాయక కార్మికుని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులందరూ కొలువుదీరే జీహెచ్‌ఎంజీ ప్రధాన కార్యాలయంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం గమనార్హం.

సర్వాయి పాపన్న వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. డైరెక్టర్ ప్రో. నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహు జనులకు రాజ్యాధికారం సాధించి పెట్టిన స్వ యం పాలకుడన్నారు. పాపన్న చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహన్ని పెట్టాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రో.చలమల వెంకటేశం గౌడ్ డిమాండ్ చేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రో. ప్రేమయ్య, పొలిటికల్ సైన్స్ హెడ్ డా. చంద్రునాయక్, ఎస్ ఎన్ ఆర్, సుమంత్, రవి నాయక్, ఉదయ్ కుమార్,పీజీ, పీహెచ్డీ లా కాలేజీ విద్యార్థులు, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

- హాజరైన ఎమ్మెల్యే మాధవరం, మల్కాజిగిరి అభ్యర్థి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి పార్లమెంట్ విస్తత స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ నరసింహ యాదవ్ అధ్యక్షతన తన నివాసంలో నిర్వహించారు. బీఆర్‌ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటరీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రి జంగయ్య, కర్రె లావణ్య, బల్వంత్ రెడ్డి, మక్కాలా నర్సింగరావు, మన్నే ఉదయ్ యాదవ్, అజాజజ్ బాయ్, గడ్డం నర్సింగరావు, ఇర్ఫాన్ భాయ్, రాజేశ్వరి, హరినాథ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు బండిని ప్రారంభించిన నివేదిత

నవతెలంగాణ-కంటోన్మెంట్

వెస్ట్ మారేడ్ పల్లిలో బీఆర్‌ఎస్ నేత సంతోష్ గౌడ్ చెరుకుబండిని మంగళవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత ప్రారంభించారు. సంతోష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక చిరువ్యాపారులతో నివేదిత మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేశ్ ముదిరాజ్, పింజర్ల మురళీ యాదవ్, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి ఓయూలో ఇంటర్ కాలేజీ కల్చరల్ పోటీలు

- పాల్గొననున్న 168 కాలేజీలు, 1158 మంది విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆఫీస్ ఆఫ్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో నేడు, రేపు రెండు రోజుల పాటు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ ఇంటర్ కాలేజే కల్చరల్ కాంపిటీషన్స్ 2023-24 పోటీలు నిర్వహించ`నున్నట్లు డీన్ స్టూడెంట్ అఫైర్స్, కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ బి. రాజేందర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి ఉదయం 9 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొ. డి రవీంద్ర, ఓయూ రిజిస్టర్ ప్రొ. పి లక్ష్మీనారాయణ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇప్పటికే ఓయూ క్యాంపస్, కాన్సెంట్ , అఫ్లియేషన్ కళాశాలలకు సంబంధించిన యూజీ, పీజీ అభ్యసిస్తున్న 1158 మంది విద్యార్థులు పాల్గొనటానికి దరఖాస్తు చేసుకున్నారని, 168 కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. డ్యాన్స్ (నత్యాలు), క్లాసికల్ డాన్స్ , గ్రూపు ఫోక్ డాన్స్, గ్రూప్ ట్రైబల్ డాన్స్, గ్రూప్ ఫ్యాట్రియటిక్, గ్రూప్ వేస్ట్రన్, పోటీలు ఓయూ ఠాగూర్ ఆధ్వర్యంలో, ఇంజనీరింగ్ కళాశాల ఈసితఈ ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. పాటల పోటీల్లో భాగంగా గ్రూప్ సాంగ్స్ ఇండియన్ , గ్రూప్ సాంగ్స్ వెస్ట్రన్ , గ్రూప్ సాంగ్స్ ఫోక్, ఏకపాత్రాభినయం ఉపన్యాస పోటీలు పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. గెలుపొందిన వారికి బహుమతులు ఏప్రిల్ 26న ఓయూలో జరిగే కార్యక్రమంలో అందజేయన్నట్లు వారు చెప్పారు. ఇప్పటికే ఆఫీస్ స్టూడెంట్స్ ఎఫైర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ మాజీ హెడ్ ప్రొఫెసర్ డి సూర్య ధనుంజయ్, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె కష్ణ చైతన్య యూత్ వెల్ఫేర్ ఆఫీసర్, హెడ్ ప్రొఫెసర్ ఎం. మాధవి ఈ కార్యక్రమం విజయవంతం కోసం కషి చేస్తున్నారని ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్ చెప్పారు.

కాంగ్రెస్ పార్టీనే మాదిగలకు న్యాయం చేయాలి

- డాక్టర్ పిడిమర్తి రవి



నవతెలంగాణ-బంజారా హిల్స్

రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకోవాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకపోవడం చాలా దురదష్టకరమన్నారు. ఈ విధంగా మాదిగల నాయకత్వాన్ని బలపరచని కాంగ్రెస్ పార్టీ నుంచి మాదిగ సమాజం దూరమయ్యే అవకాశం ఉందన్నారు. మాదిగ సమాజం మొత్తం కాంగ్రెస్ వెంటే ఉండాలంటే మాదిగలకు ప్రభుత్వంలో, పార్టీలో సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ అధిష్టానం పై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థిని తానేనని.. కాంగ్రెస్ పార్టీ తనకే కేటాయిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. తానే గెలుస్తానని చెప్పారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల14న ప్రతీ సంవ త్సరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిపే బ్లూ షర్ట్స్ బ్లూ మార్చ్ కార్యక్రమానికి కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చ్ కన్వీనర్‌గా అంబేద్కర్ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు, మహిళా కన్వీనర్‌గా కోటగిరి ఉషారాణి కమిటీ సమన్వయకర్తలుగా తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ, మా మహా ఎమ్మార్పీఎస్ నుంచి ముత్యపాక నరసింహారావు, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రహీం,బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనాథ్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి జోగా రావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, తెలంగాణ దళిత దండు ఉపాధ్యక్షులు మొగులయ్య ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్, నక్క మహేష్, దేవరకొండ నరేష్,జోగు గణేష్, మీసాల మహేష్, గద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నాగోల్

ఓ కార్పొరేటర్, మరో మహిళ కలిసి ఓ వ్యక్తిని వేధింపులకు గురి చేయడంతో వారి వేధింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకులకు చెందిన చలసుల్ల బాలవర్ధన్‌రెడ్డి (36) భార్య అంజలి, ఇద్దరు పిల్లలతో పాటు గత కొత్త కాలం క్రితం నగరానికి వచ్చి నాగోలు జైపురి కాలనీ సమీపంలోని శ్రీనివాస్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. బాలవర్ధన్‌రెడ్డి నగరంలో ఈవెంట్ ఆర్గనైజర్, రియల్ ఎస్టేట్ డీలర్‌గా పనిచేస్తున్నాడు. గత కొత్త కాలం ఆర్థిక సమస్యలు ఏర్పడ్డాయి. గత నెల 30 వ తేదీన బాలవర్ధన్‌రెడ్డి తనకు కొన్ని వ్యక్తిగత సమస్యలున్నాయని తన భార్యతో చెప్పాడు. దీంతో అతని మాటలు నమ్మి ఆమె పిల్లలతో పాటు తన అక్క ఇంటికి వెళ్లింది. గత నెల 31వ తేదీన అంజలి ఆమె భర్తకు ఫోన్ ఎన్ని సార్లు చేసిన అతను కాల్ లిఫ్ట్ చేయ లేదు. ఆమె వెంటనే ఫోన్ కాల్ ద్వారా తన పక్కింటి వారికి ఫోన్ చేసి తన భర్త తన ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయడం లేదని తమ ఇంటికి వెళ్లాలని వారిని కోరింది. దీంతో స్థానికులు వారి ఇంటికి వెళ్లి చాలా సార్లు తలుపు తట్టినా అతను తలుపులు తీయలేదు. అనుమానాస్పందగా కిటికిల వద్ద వెళ్లి చూడగా బాలవర్ధన్‌రెడ్డి ఉరివేసుకుని ఉన్నాడు. దీంతో స్థానికులు వెంటనే గది తలుపులు పగులగొట్టి కిందకు దింపి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న భార్య అంజలి ఇంటికి చేరుకుంది. తన భర్త ఉరివేసుకుని చనిపోయాడని గమనించి ఇంట్లో పరిసరాలు పరిశీలించింది. తన భర్త ఒక పుస్తకంలో సూసైడ్ నోట్ రాశాడని, అందులో తన ఆత్మహత్యకు కారణం ఓ మహిళ, ఆమె భర్త, గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి అని పేర్కొన్నట్టు మృతుడి భార్య అంజలి వివరించినట్టు పోలీసులు తెలిపారు. ఆ మహిళ లైంగికదాడి కేసు పెడతామని బెదిరించిందని సూసైట్ నోటు పేర్కొన్నట్టు తెలిసింది. 30వ తేదీన భాగ్య, కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి తమ ఇంటికి వచ్చి తన భర్తతో గొడవ పెట్టుకుని అవమానించారని, తన భర్తకు ఆర్థిక సమస్యలపై తప్పుడు వాగ్దానాలు చేశారని అంజలి తెలిపింది. తన భర్తను ఇద్దరూ కలిసి బెదిరించడంతో ఉరివేసుకుని చనిపోయాడని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు భాగ్య, కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వ్యక్తి మృతి కారణమైన ఇరువురికి రిమాండ్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీకి చెందిన చీమల బాలవర్ధన్‌రెడ్డిని వేధింపులకు గురిచేసి ఆయన మృతికి కారణమైన నిందితులలో ఇరువురిని పట్టుకొని జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్టు నాగోల్ పోలీసులు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని వివేకానంద నగర్‌కు చెందిన ముదావత్ భాగ్యలక్ష్మి, ముదావత్ రవికుమార్‌లను వారి ఇంటి వద్దనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. వారు నేరాన్ని అంగీకరించారని తెలిపారు. వెంటనే వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. మరో నిందితుడు ప్రేమ్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

రంజాన్ పండుగ ప్రాముఖ్యత



నవతెలంగాణ-జవహర్‌నగర్

ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలో భూమిపై దిగినట్లు మతపెద్దలు చెబుతుంటారు. అందుకే ఈ మాసంలో ఆధ్యాత్మికతకు ముస్లింలు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆధ్యాత్మికతను రగిల్చేందుకు కఠోరంగా దీక్షలు చేస్తుంటారు. ఇలా నెల రోజుల పాటు దీక్ష చేసి చివర్లో రంజాన్ సంబురాలు చేసుకుంటారు. రంజాన్ మాసంలో చేసే దానాలకు అధిక ప్రాముఖ్యత ఉంది. ఈ దానాల్లో రెండు రకాలున్నాయి.

జకాత్, ఫిత్రా..

ఇస్లాం ప్రాథమిక సూత్రాల్లో ఒకటి ఆధ్యాత్మిక లక్ష్య సాధన కోసం ఇస్లాంలో

కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందుపర్చబడ్డాయి.

నమాజ్ : రోజుకు ఐదు పూటల చేసే ప్రార్థన.

ఇమాన్: ప్రతి సందర్భంలోనూ అల్లాహ్ పట్ల విశ్వాసం కల్గి ఉండటం.

రోజా: రంజాన్ నెలలో ఆధ్యాత్మిక చింతన కోసం కఠోర పద్ధతిలో చేపట్టే దీక్ష.

జకాత్: వచ్చిన ఆదాయంలో కొంత భాగం పేదలకు పంచుట.

హజ్: మక్కాను సందర్శించుటం. ఇవి ఇస్లాంలోని ప్రాథమిక సూత్రాలు.

జకాత్..

రంజాన్ నెలలో జకాత్ చేయాలని ఖురాన్ చెబుతోంది. సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేయాలన్నది జకాత్ నిర్వచనం. ఇది పేదవారికి ఆర్థిక హక్కుగా కూడా చెప్పుకుంటారు. ప్రతి ధనికుడు ఇలా తన సంపాదనలో 30శాతం పేదలకు దానంగా ఇవ్వాలని జకాత్ చెబుతోంది. సంవత్సరిక ఆదాయం, ధనంలో 2.5 శాతం డబ్బు అవసరమున్న పేదవారికి సాయం చేయాలి. ఈ జకాత్‌ను రంజాన్ నెలలో లెక్కగట్టి చెల్లిస్తారు.

ఫిత్రా దానధర్మాలు..

ఫిత్రా ధార్మిక విధానం కింద అభాగ్యులకు, పేదవారికి దానం చేస్తారు. తిండి, బట్టలకు నోచుకోని వారికి వీరు సాయం చేస్తారు. దేవుడు తమకిచ్చిన జీవితం, సుఖసంతోషాలకు కృతజ్ఞతగా ముస్లిం సోదరులు లేనివారికి ఈ దానం చేస్తారు.

రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, అరబిక్ నిఘంటువులో ఉపవాసాన్ని సౌమ్ అని, ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఉదయం సెహ్రీతో ప్రారంభమవుతుంది. సాయంత్రం ఇఫ్తార్‌తో ఉపవాసాన్ని విరమిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో అది కూడా చంద్రుడు కనిపించిన తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు.

ఉపవాస దీక్షలు..

ఉపవాసం అంటే దేవుడి కోసం ప్రాపంచిక సుఖాలను వదిలేయడం అని అర్థం. ఉపవాస దీక్ష అంటే తపస్సు చేయడం వంటిదని ముస్లిం పెద్దలు చెబుతారు. ఒక వ్యక్తి తమ కోరికలను, ఆహారం వంటి వాటిని త్యాగం చేసి దేవుడిపై పూర్తిగా శ్రద్ధ వహించడం. అంటే బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ అంతర్గత ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గరగా చేరుకోవడం. అంతేకాదు ప్రతి వ్యక్తిలో ఉన్న అజ్ఞానం తొలగించుకుని జ్ఞానం అనే వెలుగులోకి వెళ్లడం.

సెహ్రీ ఉపవాసం..

ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, సూర్యోదయానికి ముందు అంటే ఉదయం ఫజ్ర్ ఆజాన్‌తో ప్రారంభమవుతుంది. ఈ సమయంలో సెహ్రీ ప్రారంభమవుతుంది. అంటే రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందే ఆహారం తీసుకుంటారు. దీన్నే సెహ్రీ అంటారు. ఈ సెహ్రీ సమయం ముందుగానే నిర్ణయించబడుతుంది.

ఇఫ్తార్..

రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే వారంతా పగటిపూట ఏమీ తినకుండా, తాగకుండా సాయంత్రం నమాజ్ చేసి ఖర్జూర పండ్లు తిని ఉపవాసాన్ని విరమిస్తారు. సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయాన్ని మగ్రిబ్ అంటారు. దీన్నే ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో ఉపవాసాన్ని విరమించి ఆహారం తీసుకుంటారు. అంటే సెహ్రీకి ముందు ఇఫ్తార్ తర్వాత ఏదైనా తినొచ్చు..తాగొచ్చు.

రంజాన్ వేళ పాటించాల్సిన నియమాలు

1) ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి.
2) పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ అంటే దానం చేయడం అని అర్థం.
3) జకాత్‌లో భాగంగా తమ ఏడాది సంపాదనలో కనీసం రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలి. ఇలా చేయడం వల్ల శుభఫలితాలొస్తాయని నమ్ముతారు.
4) చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాహ్‌పై విశ్వాసం ఉంచి, స్వచ్ఛమైన మనసుతో ఉపవాస దీక్షను కొనసాగించాలి.
5) ఇలా ఉపవాస దీక్షను కొనసాగించడం వల్ల ఆరోగ్య పరంగా అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి.

పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి



నవతెలంగాణ-అల్వాల్

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఓల్డ్ అల్వాల్‌లో నేమూరి సాయిరాం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం ఫౌండర్, స్టేట్ ప్రెసిడెంట్ పల్లె లక్ష్మణరావు గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాజు గౌడ్, భాస్కర్ గౌడ్, మారుతి గౌడ్, సాయి చరణ్ గౌడ్ మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



PUBLIC NOTICE

THE GENERAL PUBLIC are hereby informed that My Client Mr. RAJKUMAR S/o Late P.S. Chary, R/o Flat No 301, S.L. Nilayam, Lotus Block, West Marredpally, Secunderabad, Telangana, has advanced money amounting to Rs.30,00,000/= (Rupees Thirty Lakhs.] to Mr. MOHAMMED SAJEED S/o Late Md. Ghouse R/o 8-3-224/B/6 Madhura Nagar Hyderabad on 01.06.2023 on Acquaintance of Family Friendship. Mr. MOHMMED SAJEED S/o Late Md. Ghouse executed Promissory Notes to my Client to the extent of Loan amount of Rs.30,00,000/= on 01.06.23 promising to pay within three months or on Demand anytime and also got deposited the Original Title Deeds in respect of the Commercial Property bearing House No. 8-3-318/6/5/1 on Part of Plot No. 1 admeasuring 36 square yards situated at Engineers Colony, Yellareddyguda, Hyderabad, by his Sister, Mrs. Dr. NOORJAHAN, W/o Dr. MOHAMMED ABDUL REHMAN, Resident of Flat No. 202, Bhashyam Kamineni Residency, towards the Security of said Loan amount of Rs.30,00,000/= obtained by her Brother Mohd Sajeed. But Mohd. Sajeed S/o Late Mohd. Ghouse has failed to make the repayment of Loan Amount within time in spite of repeated demands and reminders by my Client.
My Client is taking legal steps against both the Parties, above said, for the recovery of said Loan Amount/ Recovery of the Property in the Court of Law AND Hence I hereby caution the General Public that if any one entering into any Agreement of Sale/Purchase or any other kind of Agreement with Mrs. Dr. NOORJHAN W/o Dr. MOHAMMED REHMAN in respect of the above said Property shall be doing so at their own RISK and responsibility and shall face the legal consequences arise there upon.
HENCE THIS PUBLIC NOTICE IS ISSUED.
C. LAKSHMINARAYANA
ADVOCATE and Immigration Consultant
12-5-37,Flat No.5, 1st Floor, Kanaka Durga Apartment Tarnaka,
Secunderabd-500 017, Cell : 9247111986

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VIITH AMM COURT RANGA REDDY DISTRICT AT: HAYATH NAGAR
O.S.NO.175 OF 2024
BETWEEN:-
Smt.Donuri Saritha and another ...Plaintiffs
And
1.Sri.A.Raju Reddy S/o Buchi Reddy,
2.P.Rghveer Reddy S/o Bhalvath Reddy,
3.All Concerned ...Defendants
To
All Concerned
Please take notice that the above suit is filed for Declaration for Declaring as the Legal Heirs and the same stands posted on 12-04-2024, for appearance in the said court at 10.30 A.M. Otherwise the matter will be heard and decided in your absence.
(BY ORDER OF THE COURT)
G.MALLA REDDY
SMT.SHOBHA RANI
ADVOCATES
R/O H.NO. 2-3-339, SAI NAGAR, ROAD NO.4, NAGOLE, HYD
CELL; 9849436476

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION DISTRICT JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
A.S.No.18 OF 2023
Between:
Sindham Chandramma ...Appellant
AND
Nalla Yadi Reddy & Others ...Respondents
To,
Nalla Yadi Reddy S/o Venkat Reddy, Aged about 62 years, Occ. Agriculture, R/o.H. No. 2-8-79/1, Bharathnagar, Uppal, R.R.District.
Please take notice that the above Appellant filed the said appeal against the Judgement and Decree of Senior Civil Judge, R.R. Dist and the said suit stand posted for your appearance on 8-04-2024 before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence
//By order of the court//
M/s.JILLELLA RAJESHWAR RAO
A.Jayasree
ADVOCATES
H.No.16-11-1/5/11, Saleem Nagar colony, Malakpet, Hyderabad -36
COUNSEL FOR THE APPELLANT

IN THE COURT OF HON'BLE IX ADDL.DISTRICT & SESSIONS JUDGE, R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 80 OF 2023
Between :
Busaramoni Mukesh & others ...Plaintiffs
AND
Mohammed Huzair & others ...Defendants
To
7. M/s.Avyaya Farms and Feeds Private Ltd.,Having its office at Plot No.35, Road No.14, Banjara Hills, Hyderabad-500034, rep. by Sri.P.Manmohan Reddy. ...Defendants No.7
Please take Notice that, the above said Plaintiffs have filed the Suit for Recovery of Amount and IA for attachment of property in respect of petition schedule property against you and others the said case is posted on 15-04-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 15-04-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.
// BY ORDER OF THE COURT //
(D. VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad
Cell: 99480 97075.

ప్రకాశం జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి కం స్పెషల్ కోర్ట్ ఫర్ ట్రైల్ ఆఫ్ అఫెన్సస్ ఎగెనెస్ట్ ఉమెన్, ఒంగోలు వారి కోర్టులో
I.A. No. 164 / 2019
O.S.No. 111 /2017
కల్లూరి శివరామకృష్ణ, తండ్రి:మందయ్య ఇతరులు
మరియు ....వాది
హనుమాన్ లైఫ్ లాండ్ కన్‌స్ట్రక్షన్స్ మరియు 12 మంది ....ప్రతివాదులు
బెజవాడ శాంతి, భర్త: మోహన్‌రావు, వయసు 39 సం11ములు, హౌస్‌వైఫ్, హౌస్ నెం.251, పోస్టాఫీసు ఎదురు, వివేకానంద కాలనీ, కూకట్‌పల్లి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణా స్టేట్.
పై నెంబరు దావాలో వాదుల 1 నుండి 12 వరకు ప్రతి వాదులు పై పర్మినెంట్ ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నారు అందులో నీవు 7వ ప్రతివాది అయివున్నావు. ఎన్ని పర్యాయములు కోర్టు వారు సమన్సు పంపినను మీరు తీసుకొని యుండ లేదు. కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తే. 30.04.2024 దికి వాయిదా వేసియున్నారు. కావున తేది.30-04-2024న ఉదయం 10. గం11ల కు కోర్టులో మీరు స్వయముగా కాని, మీ లాయర్ గారి ద్వారా కాని కోర్టులో హాజరు కావలయును లేని ఎడల మీ పరోక్షం లో దావా విచారించబడును.
కోర్టు వారి అనుమతితో
ఒంగోలు
తేది: 02-04-2024
శరవడి రాఘవరావు,
అడ్వకేట్స్, ఒంగోలు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R. DISTRICT AT. KUKATPALLY
O.S.No. 1308 of 2022 (New)
O.S.No. 423 of 2020(Old)
Between:
Canara Bank, Miyapur Branch,
R.R.Dist., Petitioner/Plaintiff
And
Sri Konamoni Nagesh
Respondent/ Defendant
To
Sri Konamoni Nagesh S/o K.Chinna Balaswamy, aged about 37 years, R/o 2-1-T/348, Yellamma Banda, Kukatpally, R.R. Dist-500072. Ph No: 7382822290.
Take notice that the above named Petitioner/ Plaintiff have instituted the above suit against you for recovery of Rs.1,48,093/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 23rd April, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
Sd/- N. Venugopala Rao
Advocate

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B NAGAR.
O.S.No.1470 of 2022
Between :
Mohammad Zakir Osman ...Plaintiff
And
Sayad Saber Hayat and others ...Defendants
NOTICE
2.Doppalpudi Koteshwar Rao S/o Ankaiah, Aged about 85 Years, Occ: Agriculture, H.No.377/, Sanjeeva Reddy Nagar, Hyderabad.
8.Venkat Rao S/o Rama Kotaiah, Aged about 57 years, Occ: Railway Contractor, R/o Mgalraja puram, Vijayawada, A.P.
Sir
Please take notice that the above suit filed by the above named Plaintiff against the defendants for declaration of title , cancellation of the registered sale deeds and injunction and the said suit is Posted on 18.04.2024 at 10.30 A.M for your appearance, therefore you may appear either in person or through Advocate in the above suit on the above Court and above said date and time, failing which, the Hon'ble Court will decide the matter against you, you will be set exparte and the matter will decide in your absence .
//BY ORDER OF THE COURT//
S.AMARENDER REDDY
ADVOCATE
H.No. 4-9-776/AR/P9, Plot No.9, Road 1, Anjali Residency, Bagh Hayath Nagar,Near Veeranna Gutta, Hayath Nagar, R.R. Dist. 501 505, Mob No. 98494 18837.

IN THE COURT OF THE XXVI ADDL.CHIEF JUDGE ::: CITY CIVIL COURT ::: AT : HYDERABAD
A.S.NO.146 OF 2023
Between:
Rajender Singh ...APPELLANT
AND
Laddu Singh and others ...Respondents
To,
MAHENDER SINGH S/o. Late. SHANKER SINGH, aged about 34 Years, Occ: Business, R/o. H.No. 13-1-1236/293/A/10, Ganga Bowli, Upper Dhoolpet, Hyderabad. T.S. (Respondent No.2)
Please take Notice that the above named appellant filed appeal against you and others. The above matter stands posted to 18-4-2024 for your appearance kindly make it convenient to appear before the above court on 18-04-2024 at 10.30 AM either in person or through an advocate, failing which the case will be decided exparte.
//BY ORDER OF THE COURT//
V. VENKAT REDDY
Advocate
Chamber at #15 Bachelors Qtrs, M.J. Market, Hyderabad, T.S. 500001
Cell : 9440771214

PUBLIC NOTICE

It is informed to the general public that my Client **Smt. Soothram Sarala W/o. Soothram Venkata Subrahmanyam** informed that she had misplaced Original Regd. Gift Deed (Link) Doc. No.904/2017,dated: 17-05-2017 at SRO, S.R.Nagar executed by **Mr. Syed Mohammed Hussain S/o. Late. Syed Meer, in favour of Mrs. Nusrath Begum W/o. Mohammed Khaja Khuthubuddin, D/o. Late. Syed Meer** pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that she wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.
SCHEDULE OF PROPERTY
All that Flat No.102, bearing Municipal No.6-3-674/4/S/102, in First Floor, in the complex known as "Shaheen Apartment", admeasuring Plinth area 1610 Sq. Ft, including common area and Two Car Parking admeasuring 121 Sq. Ft, in cellar and 121 Sq. Ft in Sub – Cellar, along with undivided share of land admeasuring 67.28 Sq. Yds, out of the total land admeasuring 1000 Sq. Yds, in the premises bearing Municipal No. 6-3-674/4, Situated at Punjagutta, Hyderabad, Telangana State and bounded by:North Open to Sky
South Lift & Flat No. 103
East Corridor
West Open to Sky
P. Santosh Kumar,
Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers, Prakashnagar, Begumpet, Secunderabad,--500016.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT:L.B.NAGAR
O.S.NO.905 OF 2021
BETWEEN:
M/s.SRI SAI MOURYA ESTATS AND PROJECT PVT., LTD., ...PLAINTIFF
AND
V.SURESH REDDY And others ...DEFENDANTS
To
D-1.V.SURESH REDDY, S/o V.Rosi Reddy, Aged about 55 years, Occ: Business, R/o Flat No.104, S.V.Mansion, Nandi Nagar, Road No.14, Banjara Hills, Hyderabad – 500 034.
D-2.PUNIPARTHI SHIVA SHANKAR RAJU, S/o P.Venkata Subbaiah, Aged about 55 years, Occ: Advocate, R/o Plot No.13, Rajya Lakshmi Enclave, Balaji Nagar, Road No.5, Nizampet Village, Ranga Reddy District.
NOTICE
The Plaintiffs has filed the above suit for Cancellation the Sale Deed **Dated 16.11.2016** bearing No.107 69/2016 and other reliefs in respect of Suit Schedule Property against the Defendants which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **29.04.2024 at 10.30 a.m. and** therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/-
B.ASHOK VARDHAN REDDY,
B.THIRMAL REDDY,
SMT D.JANAKAMMA,
SYED ASADULLA,
Advocates,
202-A, Fortune Plaza, La Paloma caves Road No.12, Banjara Hills, Hyderabad - 500 034.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.NO.1102 OF 2022
BETWEEN:
Sri.S.Ramesh ...Plaintiff
AND
Sri.K.Naresh Kumar ...Defendant
To,
Sri Kondareddy Naresh Kumar, S/o K.Subramanyeshwara Rao, Occ: Sub Editor, O/o Sakshi, 6-3-248/3, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana State- 500 0034.
(Defendant)
Take this notice that the Plaintiff filed the above Original Suit for recovery of **Rs.10,27,000/-** based on promissory note executed by the defendant. The Hon'ble court ordered summons to the defendant, directing to appear before this Hon'ble court on **26.04.2024 at 10.30 AM**, either in person or through an advocate, failing to appear on the said date, the case will be heard and decided as ex-parte, as per the law and procedure.
(BY ORDER OF THE COURT)
P.VENKANNA,
Advocate,
Flat.No.107-A, Sri Datta Sai Apartments, RTC X Roads Metro Station Near Pillar No.1098, Hyderabad, Telangana State-500 020, Cell: 9848868344.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
E.A.No.29 of 2019
in
E.P.No.39 of 2015
Between:
P.Komuraiah ...Petitioner/Decree Holder
AND
J.Sadanand and others ...Respondents/Judgment Debtors
(i) J.Nani, S/o.Late Sri J.Suresh, R/o.4-22,Budhanagar,Road No:5, Bod Uppal,Hyderabad
(ii) Ms.J.Bhavani,D/o Late Sri J.Suresh, R/o.4-22,Budhanagar, Road No:5, Bod Uppal,Hyderabad
Whereas the Petitioner/D.Hr abovenamed has filed the above E.A. to bring the L.Rs.of deceased J. Suresh, but the notices sent by the Hon'ble Court could not be served, hence directed to publish the notices in the News paper. You are therefore, hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the E.A.No.29 of 2019, on the **15 th day of April, 2024, at 10-30 a.m**, in default of your appearance, the E.A. will be heard and determined in your absence on merits.
//BY ORDER OF THE COURT//
M/s.V.SRIHARI,
M.AJAYANTH REDDY,
ADVOCATES,
Office at 12-13-829/4, Street No.1, Lane 2, Kimtee Colony, Tarnaka, Secunderabad, T.S.-500 017.
Ph: 99480 98635

IN THE COURT OF THE HON'BLE IX ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B NAGAR.
I.A No.1072 OF 2022
IN
O.S.No.1470 of 2022
Between :
Mohammad Zakir Osman ...Petitioner/Plaintiff
And
Sayad Saber Hayat and others ...Respondents/Defendants
NOTICE
1.Sayad Saber Hayat S/o Syed Hayat, Aged about 62 Years, Occ: Business, H.No.13-1-233/288/1, Natraj Nagar, Jhirra, Asifnagar, Hyderabad.
2.Doppalpudi Koteshwar Rao S/o Ankaiah, Aged about 85 Years, Occ: Agriculture, H.No.377/ , Sanjeeva Reddy Nagar, Hyderabad.
8.Venkat Rao S/o Rama Kotaiah, Aged about 57 years, Occ:Railway Contractor, R/o Mgalrajapuram, Vijayawada, A.P.
Sir
Please take notice that the above suit filed by the above named Petitioner/Plaintiff against the Respondents/Defendants for declaration of title , cancellation of the registered sale deeds and injunction restraining the Respondents and their agents from alienating the Petition schedule properties in favour of third parties and the said matter is Posted on 18.04.2024 at 10.30 A.M for your appearance, therefore you may appear either in person or through Advocate in the above suit on the above Court and above said date and time, failing which, the Hon'ble Court will decide the matter against you, you will be set ex-parte and the matter will decide in your absence .
//BY ORDER OF THE COURT//
S.AMARENDER REDDY
ADVOCATE
H.No. 4-9-776/AR/P9, Plot No.9, Road 1, Anjali Residency, Bagh Hayath Nagar,Near Veeranna Gutta, Hayath Nagar, R.R. Dist. 501 505, Mob No. 98494 18837.

ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.NO.35/2021
ఊటుకూరి రామయ్య బ్రాక్షాయని ట్రస్ట్
Rep by founder Trustee,
ఊటుకూరి ఏకాంబరేశ్వర రావు ...వాది
వర్సెస్
ఊటుకూరి భీమేశ్వరరావు వగైరా ...ప్రతివాదులు
To
D2.ఊటుకూరి సంతోష్ కౌటిల్య,
S/o.తుమ్మ లపల్లి రమా అలియాస్ శాంత & ఊటుకూరి సురేష్ వేణుగోప నాగ బహదూర్.
D3.కోడూరి వసుధా శృతి, W/o.కృష్ణ చైతన్య
D2, D3 ల నివాసం D.No.16-2-741/11, plot no 55, andhra bankcolony, asmangadh,malakpet,Hyderabad.
అనువార్ల కు
పై నెంబర్ దావా పరిహారములకు మీ వగైరాలపై వాది దావా చేయగా మీకు దావా నోటీసు జారి నిమిత్తం తేదీ 25.04.2024 న ఉదయం గం 10. 30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షముందు విచారించి తీర్మానించబడును
కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
ఒంగోలు
తేది 15.03.2024
ఇట్లు
ముదివర్తి రాఘవరావు
Ap442/1979
పెక్కులూరి వసుంధర
అడ్వకేట్స్
సీతారాంపురం ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: LB NAGAR
S.O.P.No.05 OF 2024
BETWEEN:
GUDIDEVINI NAGAMANI ...Petitioner
AND
UNION BANK OF INDIA (erstwhile Andhra Bank) & another ...Respondents
To,
ALL CONCERNED
Take notice that the above-named Petitioner has filed a suit for Succession Certificate to delcaire as the legal herein of deceased late KAKI VENKATAMMA, W/o.Satt aiah Goud who died on 04/06/2023 in S.O.P.No. 5 of 2024, in respect of the below mentioned Schedule Property. The said suit has been posted to **10.04.2024** before the above mentioned court. There fore, if any one have any objections and wish to contest the same, they can appear before the above mentioned Hon'ble Court on the above said date at **10:30 A.M** either in person or through Pleader, other wise the matter will be decided as per law.
//BY ORDER OF THE COURT//
Sd/-
M/s.MAHESH MAMINDLA
J.THIRMAL NAYAK
Advocate
#210, CSR Estates, HUDA Complex, Saroor Nagar, Rangareddy District
Cell; 9949375516
(COUNSEL FOR PETITIONERS)

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B NAGAR.
I.A.No.1073 OF 2022
IN
O.S.No.1470 of 2022
Between :
Mohammad Zakir Osman ...Plaintiff
And
Sayad Saber Hayat and others ...Defendants
NOTICE
1.Sayad Saber Hayat S/o Syed Hayat, Aged about 62 Years, Occ: Business, H.No.13-1-233/288/1, Natraj Nagar, Jhirra, Asifnagar, Hyderabad.
2.Doppalpudi Koteshwar Rao S/o Ankaiah, Aged about 85 Years, Occ: Agriculture, H.No.377/ , Sanjeeva Reddy Nagar, Hyderabad.
8.Venkat Rao S/o Rama Kotaiah, Aged about 57 years, Occ:Railway Contractor, R/o Mgalrajapuram, Vijayawada, A.P.
Sir
Please take notice that the above suit filed by the above named Petitioner/Plaintiff against the Respondents/Defendants for declaration of title , cancellation of the registered sale deeds and injunction restraining the Respondents and their agents from interfering with the peaceful possession and enjoyment over the petition schedule property and the said matter is Posted on 18.04.2024 at 10.30 A.M for your appearance, therefore you may appear either in person or through Advocate in the above suit on the above Court and above said date and time, failing which, the Hon'ble Court will decide the matter against you, you will be set ex-parte and the matter will decide in your absence .
//BY ORDER OF THE COURT//
S.AMARENDER REDDY
ADVOCATE
H.No. 4-9-776/AR/P9, Plot No.9, Road 1, Anjali Residency, Bagh Hayath Nagar,Near Veeranna Gutta, Hayath Nagar, R.R. Dist. 501 505, Mob No. 98494 18837.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION DISTRICT JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
A.S.No.18 OF 2023
Between:
Sindham Chandramma ...Appellant
AND
Nalla Yadi Reddy &Others ...Respondents
To,
Nalla Yadi Reddy S/o Venkat Reddy, Aged about 62 years, Occ. Agriculture, R/o.H.No.2-8-79/1, Bharathnagar, Uppal, R.R.District.
Please take notice that the above Appellant filed the said appeal against the Judgement and Decree of Senior Civil Judge, R.R. Dist and the said suit stand posted for your appearance on 8-04-2024 before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence
//By order of the court//
M/s JILLELLA RAJESHWAR RAO
A.Jayasree
ADVOCATES
H.No.16-11-1/5/11, Saleem Nagar colony, Malakpet, Hyderabad -36
COUNSEL FOR THE APPELLANT

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
M.V.O.P. NO. 22 OF 2019
Between:
Smt. S. Shantha Bai and Others ...Claimants
AND
K. Ravi Kumar & Others ...Respondents
To
The General Manager, T.S.R.T.C., Bus Bhavan, Musheerabad, Hyderabad
Respondent No.4
Whereas the Claimants Filed the above O.P under Motor Vehicle Act. Claiming compensation on account of death of the husband of Claimant No. 1, in the motor vehicle accident against you. You are hereby required to appear in the above O.P on 15-4-2024 at 10:30 AM in person or by Pleader to answer the above petition. Failing which the matter will be decided in your absence.
//By Order of the court//
M.GOVERDHAN RAO
Advocate
Office H.No. 3-4-15
Behind S.B.H. Sangareddy

IN THE COURT OF THE HON'BLE ADDL.DISTRICT JUDGE CUM VI ADDL. METROPOLITAN SESSION JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY.
O.S.No.59 OF 2024
Between:-
1.Niranjanlal Gupta S/o.Late Bhagwatswaroop Gupta A/a.82Yrs, Occ: Business, R/o.M.No.3-5-784/B/C, King Koti, Nampally Mandal, Hyd
2.Anil Kumar Gupta S/o.Niranjan lal Gupta A/a.60Yrs, Occ:Business R/o.M.No.3-5-784/B/C, King Koti, Nampally Mandal, Hyd
3.Renu Agarwal W/o.Harish Kumar D/o.Niranjanlal Gupta A/a.56 Yrs, Occ:House Wife, R/o.M.No.3-6-69/B/20/4/1, Basheerbagh, Hyd
4.Rakhee Agarwal W/o.Vinay Kumar Agarwal D/o.Niranjanlal GuptaA/a.53 Yrs, Occ: House Wife, R/o.M.No.8-2-293/82/A/839/O, Jubilee Hills Road No.44A, Hyd
5.Nisha Tharad W/o.Neel Surender Tharad D/o.Niranjanlal Gupta A/a.49 Yrs, Occ: House Wife, R/o. M.No.6-3-1176/1, BS Makhta Begumpet, Hyderabad ...Plaintiffs
AND
1.The Tahsildar, Seilingampally Mandal, RR District
2.The Commissioner, Serilingampally Zone, GHMC, GachiBowli Ranga Reddy District, TS.
3.The Branch Manager, Canara Bank, Basheer Bagh Branch, Basheer Bagh, Hyderabad, TS.
4.All concerned ...Defendants.
To:
All concerned. ...Defendant No.4
The above named plaintiffs had filed the above suit O.S. No.59 of 2024 on the file of the Hon'ble VI Addl District Judge CUM VI Addl Metropolitan Session Judge, Ranga Reddy District, At: Kukatpally, for declaration to declare that the plaintiffs are the legal heirs of Late Shankuntala Gupta and for other reliefs. The said suit O.S.No.59 of 2024 is posted to **19-04-2024** for the objections if any from the objectors, before the said Hon'ble Court either in person or through an Advocate at **10-30 A.M.** failing which the matter will be decided ex-parte.
(By order of the Court)
M/S. NAGA ANIL KUMAR, P.S. TEJAS
ADVOCATES FOR PLAINTIFFS
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyderabad-29, TS.Cell: 9849240738, 8885264330

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ వై.మమత సుదర్శన్ రెడ్డి..గ్రామంలో నిర్మిస్తున్న పురాతన అభయాంజనేయ స్వామి దేవస్థాన పునర్నిర్మాణం కోసం మంగళవారం రూ.2.11.111ల ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు. ఆమె వెంట నాయకులు మర్రి నరసింహారెడ్డి, బండి స్వామి యాదవ్, తిరుపల్లి సుధాకర్ యాదవ్, దండు యాదయ్య యాదవ్, కోటగిరి జంగయ్య, అంకంగారి శివ గౌడ్, దండు ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు : మేయర్



నవతెలంగాణ- బడంగ్ పేట్

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికే చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతు ందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో లైఫ్ హెల్త్ డైయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి..ప్రజలకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గౌర శ్రీనివాస్, గట్టు బాలకృష్ణ, నిర్వాహకులు మహేష్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



'ఓజోన్' వైద్యుల సేవలు అభినందనీయం

స్పీకర్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ - చైతన్యపురి

ప్రాణపాయ స్థితిలో ఉన్న పేషంట్‌లకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న ఓజోన్ ఆస్పత్రి వైద్యుల సేవలు అభినందనీయమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. వికారాబాద్‌కు చెందిన అమరావతి అనే పేషెంట్ అనారోగ్యంతో ఓజోన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్పీకర్ మంగళవారం ఆస్పత్రికి చేరుకొని ఆ పెషెంట్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం స్పీకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కూడా వైద్యులు అత్యుత్తమ వైద్యం అందించి వేలాదిమంది ప్రాణాలను నిలబెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్య సాయి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ దీప్తి ప్రసాద్, సిఈఓ డాక్టర్ సి. హెచ్.శ్రీనివాస్ రావు, డైరెక్టర్ వై.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మానస'లో ఆటిజం అవేర్‌నెస్ డే



నవతెలంగాణ - చైతన్యపురి

ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో 'ఆటిజం - పౌష్టిక ఆహార దృక్పథం' అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఐ.సి.ఎం.ఆర్. జాతీయ పౌష్టిక ఆహార సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్. కె. వెంకటేష్, మాగ్మా ఇంజినీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ ఎస్ ఎస్. అడ్డాల ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజం పిల్లల మెదడు నాడీ కనెక్టివిటీలో భిన్నంగా ఉంటుందని, సాధారణ పిల్లల మెదడు కంటే పెద్ద పరిమాణంలో ఉందని గమనించబడిందని పేర్కొన్నారు. ఆటిజంతో బాధపడుతున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని అని తెలిపారు. మైదా, పంచదార, జంక్ ఫుడ్ వంటి అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం తగ్గించాలని, తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. సున్నా నుండి ఆరు సంవత్సరాల మధ్య ముందస్తు గుర్తింపు జోక్యం అనేది ఆటిజంతో బాధపడుతున్న పిల్లల సమర్థవంతమైన పునరావాసంలో సహాయపడే కీలక అంశమని చెప్పారు. మాగ్మా ఇంజనీరింగ్ ఇండియా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 'మానస'కు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, మానస న్యూరో డెవలప్‌మెంటల్ క్లినిక్‌లో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సేవలను దివ్యాంగ చిన్నారులకు ఉచితంగా అందించడంలో మానసకు సహాయం చేసినందుకు, మానస కోశాధికారి టి.మదన్ మోహన్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ పౌష్టికాహార సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డా. సెల్వియా ఫెర్నాండెజ్ రావు, మాగ్మా ఇంజనీరింగ్ అసోసియేట్ మేనేజర్ జి. రాధా కృష్ణ, మానస ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు, మానస డైరెక్టర్ మెర్సీ మధురిమా, ప్రిన్సిపాల్ లింగాల లక్ష్మి, పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని అందించండి : గట్టు గిరి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలోని వారి ఆకలిని తీర్చేందుకు రేషన్ బియ్యాన్ని అందించాలని ఆ ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో 125 మంది అనాథలు ఆశ్రమం పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం దాతల సహాయం తక్కువ అవడంతో బియ్యం కొరత వలన రెండు పూటలు మాత్రమే భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. మానవతా హృదయంతో దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయంతో పాటు రేషన్ బియ్యాన్ని అందజేయాలని కోరారు.

'తంబోలా'లో గెలుపొందిన వారికి బహుమతులు

ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వైశ్య హాస్టల్‌లో శ్రీ వాసవి మహిళా సంఘం చిక్కడపల్లి ఆధ్వర్యంలో మంగళవారం 'తంబోలా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబోలా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కూడా కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్టు తెలిపారు. శ్రీ వాసవి మహిళా సంఘం, చిక్కడపల్లి సభ్యుల సహాయ సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీరామ్ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోలి మాలతి, కోశాధికారి ఎస్. వసంత, కార్యవర్గ సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హయత్ నగర్

హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ ప్రధాన రహదారి పక్కన ఎం.ఈ.రెడ్డి గార్డెన్స్ పోయే రహదారి వద్ద నూతనంగా చేపట్టిన డ్రైన్స్ నిర్మాణ పనులను స్థానిక ప్రజల వినతి మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. అండర్ గ్రౌండ్ ఓపెన్ డ్రైన్స్ ఉండేది. ప్రస్తుత రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా ఈ డ్రైన్స్ స్థానంలో 1 ఫీట్ పైప్ లైన్స్ వేశారని, మళ్లీ నూతనంగా 1 ఫీట్ పైప్ లైన్స్ వేయడం వలన డ్రైన్స్ సమస్యలు తలెత్తుతాయని ఎమ్మెల్యేకు వివరించారు. అదే సమయంలో జీ.హెచ్.ఎం.సీ.ఎస్.ఈ ధర్మారెడ్డి పనులు పరిశీలించడానికి వచ్చిన ఆయనపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పెద్ద పెద్ద బహుళ అంతస్థులు నిర్మించడం జరుగుతుందని, భవిష్యత్ ప్రజావసరాల దృష్ట్యా 1 ఫీట్ పైప్ లైన్స్ స్థానంలో 2 ఫీట్ పైప్ లైన్స్ వేయాలని సూచించారు. అనంతరం ఫోన్లో ఇంజనీర్ చీఫ్ గణపతి రెడ్డితో మాట్లాడి..ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని సూచించారు. అలాగే వరదనీటి కాలువ వెడల్పు 2 మీటర్లు ఉండాలని సూచించారు. మ్యాన్ హెూల్స్ సైజ్ కూడా పెంచాలన్నారు. వచ్చే వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలనలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్,ప్రవీణ్ ముదిరాజ్, విజయ్ భాస్కర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, ఆనంద్ కుమార్, ధనపాల్, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్' సైన్యం రెడీ..!



ఎన్నికల కోడ్ ఉల్లంఘించారా..? ఎక్కడికో వెళ్లి అధికారులను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పని లేదు. ఇప్పుడంతా సాంకేతికత కుగ్రామాన్ని చేరిన దరిమిలా ఎన్నికల సంఘం అరచేతికి పాశుపతాస్త్రాన్ని అందించింది. ఇంటర్ నెట్‌లో ఫిర్యాదు చేసేలా యాప్‌లను రూపొందించింది. డబ్బు పంచినా, ఎన్నికల నిబంధనలను అతిక్రమించి మరేం కార్యక్రమాలు నిర్వహించినా క్షణాల్లో ఫిర్యాదు చేయొచ్చు. అభ్యర్థి ఎవరైనా పైరవీలకు ఆస్కారం లేకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించనున్నారు. ప్రచార అనుమతులకు సువిధ యాప్ ఏర్పాటు చేయగా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే ఉన్న చోటు నుంచే ఫిర్యాదు చేసేలా సీ-విజిల్ యాప్‌ను ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి

బాధ్యత గల పౌరులుగా ఎన్నికల్లో అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలనుకుంటే సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. అక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసిన 100 నిమిషాల్లోపు ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటాం. 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని, 30 నిమిషాల్లో వివరాలు సేకరించి, ఉల్లంఘనలు నిరూపితమైతే 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటాం. కలెక్టరేట్‌లో 24 గంటలూ అధికార బృందం అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా ఇప్పటి వరకు దాదాపు 13 కేసులను పరిష్కరించాం.

గౌతమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

- ఒక్కో పనికి ఒక్కో యాప్
- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సీ-విజిల్
- అనుమతులకు సువిధ యాప్
- పర్యవేక్షణకు అధికారుల నియామకం

సమాధాన్.. మ్యాట్ డాటా, సుగం, మాట్లాన్

ఓటర్లు ఫిర్యాదు చేయడానికి సమాధాన్ యాప్ అందుబాటులో ఉంది. ఇదివరకు ఆన్‌లైన్, టోల్ నెంబర్ 1950, ఈ-మెయిల్, ఫ్యాక్స్, ఎస్ఎంఎస్, తపాలా ద్వారా ఫిర్యాదు చేసే మార్గాలున్నాయి. ఇక పట్టణాల్లో పోలింగ్ కేంద్రం గుర్తించేందుకు మ్యాట్లాటా, ఎన్నికల నిర్వహణకు వినియోగించే వాహనాలను నియంత్రించడానికి సుగం యాప్ రూపొందించారు. పోలింగ్ రోజు ఓటింగ్ కేంద్రాల పర్యవేక్షణకు అవసరమయ్యేది మాట్లాన్. ఇది అధికారులకు మాత్రమే అవసరమయ్యే యాప్.

అన్నీ ఒక్కచోటే లభ్యం

ఆండ్రాయిడ్ యూజర్లకు గూగుల్ ప్లే స్టోర్, ఐవోఎస్ యూజర్లకు యాప్ స్టోర్‌లో ఈ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రత్యేక వ్యక్తిగత ఖాతా సృష్టించుకోవాలి. పేరు, పిన్ కోడ్, చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలను పొందుపర్చాలి. తర్వాత యాప్ పని చేస్తుంది.

ఓటరు హెల్ప్ లైన్ యాప్



ఓటరు సంబంధిత సేవలను యాక్సెస్ చేసేందుకు విప్లవాత్మక మార్పులను ఈ యాప్‌లో పొందుపర్చారు. ఎన్నికలకు సంబంధించిన సేవలను పొందేందుకు ప్రజలకు అనుసంధానకర్తగా ఈ యాప్ ద్వారా ఈసీఐ వ్యవహరిస్తోంది. ఇందులో కొత్త ఓటరుగా నమోదు, మార్పులు చేసుకోవచ్చు. ఓటర్ల జాబితాలోని జనాభా, ఇతరుల పేర్ల వివరాలను తెలుసుకోవచ్చు.




ఓట్ ఫ్రం హెూమ్.. సాక్ష్యం యాప్



ఎన్నికల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనలేని వికలాంగులకు ఈ యాప్ సులువైన సాధనం. వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఎన్నికల సేవలను అభ్యర్థించడానికి ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుంది. ఇందులో వాయిస్ టైపింగ్ టూల్, యాక్సెసిబిలిటీ ఫీచర్లు, పోలింగ్ స్టేషన్లు తదితర సమాచారం ఉంటుంది.

పార్టీల సభల అనుమతులకు సువిధ



ఎన్నికల సమయంలో అభ్యర్థులు ప్రచార సభలు, ప్రదర్శనలకు ఆయా శాఖల అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంటున్నందున.. ఎన్నికల హడావుడిలో ఉండే అధికారులు సకాలంలో స్పందించకుంటే ప్రచార పర్వంలో వారు వెనుకబడే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు, పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందడానికి అవకాశం కల్పించింది. దీని ద్వారా వచ్చే దరఖాస్తులపై అధికారులు 24 గంటల్లో స్పందించాలని ఈసీ నిర్దేశించింది. అనుమతుల కోసం 48 గంటల ముందే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధిత డాక్యుమెంట్లను జత చేయాలి.

ఉల్లంఘనలకు ఫిర్యాదుకు సీ-విజిల్



సీ-విజిల్ ఇప్పుడు ఎన్నికల్లో కీలకపాత్ర పోషిస్తున్న యాప్. సాధారణంగా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు రాజకీయ పార్టీలు ఉపక్రమిస్తుంటాయి. ఈ నేప థ్యంలో నిబంధనలు విస్మరిం చిన చోటు నుంచే ఫిర్యాదు చేసే అవకాశం ఎన్నికల సం ఘం యాప్ ద్వారా కల్పించింది. సీ-విజిల్ యాప్‌లో ఉల్లంఘ నలకు సంబంధించిన చిత్రా లను తీసి ఫిర్యాదు చేస్తే సరి. నిమిషాల వ్యవధిలోనే సంబం ధిత అధికారులు చర్యలకు ఉపక్రమిం చాలి. లేకుంటే వారే బాధ్యులవుతారు.

ధైర్యంగా ఫిర్యాదు చేయండి : సీపీ

నవతెలంగాణ- హయత్ నగర్

వేధింపులకు గురైన మహిళలు, యువతులు, బాలికలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పిలుపునిచ్చారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆకతాయిలకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల్లో 96 మంది ఆకతాయిలను పట్టుకున్నామన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీటీం డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించి వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారిని తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని వివరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 96 (మేజర్స్-47, మైనర్స్-49) మందిని షీ టీమ్స్ పట్టుకున్నట్టు తెలిపారు. గత నెల 1 నుండి 15 వరకు 118 ఫిర్యాదులు అందినట్టు రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేధించినవి-08, సోషల్ మీడియా యాప్స్ ద్వారా- 23, నేరుగా -87.. వాటిలో క్రిమినల్ కేసులు-8, పెట్టి కేసులు- 41, 50 మందికి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

అవగాహన కార్యక్రమాలు :

గత నెల 1 నుండి 15 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 48 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 7355 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాల గురించి వివరించి అవగాహన కల్పించినట్టు వివరించారు.

మెట్రో- రైల్ డెకాయ్ ఆపరేషన్స్:

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వ హించి, మహిళా కంపార్ట్మెంట్ లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న ఆరుగురిని పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించామ న్నారు. ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటు వంటి వారి పట్ల కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. మహి ళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీంని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా, లేదా వివిధ ప్రాంతాల షీ టీమ్ అధికారుల నెంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీంపట్నం ఏరియా - 8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ ఏరియా - 8712662602, మల్కాజిగిరి ఏరియా - 8712662603 వనస్థలిపురం ఏరియా - 8712662604లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



మనసు దోచిన నటి



'ఆరేసుకో బోయి పారేసుకున్నాను' అనే ఈ పాట ఒకప్పుడు విపరీతమైన ప్రజాధరణ పొందింది. అయితే ఈ పాటలో నటించిన నటి పట్ల మాత్రం ఎందరో మనసు పారేసుకున్నారు. ఈ అందగత్తెతోనే రజనీకాంత్ 'ఇంక ఊరేలా... సొంత ఇల్లెల ఓ చెల్లెలా' అంటూ పాటపాడింది. 'ఝుమ్మంది నాదాం... సై అంది పాదం' అంటూ ఒక మూగ పాత్రలో నటించినా ఆమెకు ఆమే సాటి. ప్రతి ఒక్కరి మదిలో మెదిలే అద్భుత సౌందర్యరాసి. ఆమె నటించిన చిత్రాలు అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ అజరామరం.కొన్ని వందల సినిమాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి జయప్రద పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆమె సినీ ప్రస్థానం మానవి పాఠకులకు ప్రత్యేకం...







రాజమండ్రికి చెందిన లలితా రాణి 'భూమికోసం' సినిమాలో మొట్ట మొదటి సారిగా అతి చిన్న పాత్రలో కనిపించారు. ఆనాడు అంత చిన్న పాత్రలో కనిపించిన లలితా రాణి తర్వాత కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సంపాదించుకున్న ప్రముఖ నటి జయప్రద. ఈమె రాజమండ్రికి చెందిన శ్రీకృష్ణ, నీలవేణి దంపతులకు జన్మించారు. భూమికోసం సినిమా తర్వాత ఆమె పేరును జయప్రదగా మార్చారు. తండ్రి సినీ రంగంలో ఫైనాన్షియర్‌గా పని చేస్తుండేవారు. జయప్రదకు చిన్నతనం నుండి సినిమాలపై మక్కువ ఉన్నప్పటికీ తల్లి ఆమెకు నాట్య సంగీతంలో శిక్షణ ఇప్పించారు.

అతి చిన్న పాత్రలో...

జయప్రద ఒక రోజు నాట్యం చేస్తుండగా ప్రముఖ నటుడు ప్రభాకర్ రెడ్డి చూసి చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు. జయప్రద చిన్నతనంలో డాక్టర్ కావాలని అనుకున్నారు. కానీ అనుకోకుండా అవకాశం రావడంతో నటిగా మారిపోయారు. భూమి కోసంలో అతి చిన్న నిడివి గల పాత్ర వేసినప్పటికి అదే ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత సినిమా అవకాశాలు వెల్లువలా వచ్చిపడ్డాయి. తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ, బెంగాలీ భాషల్లో నటిస్తూ క్షణం తీరుబడి లేకుండా ఉండేవారు. దాదాపు 300కు పైగా చిత్రాల్లో నటించారు.

అందం అంటే జయప్రద

ఆమె పెదవిపై పుట్టుమచ్చ ప్రత్యేక ఆకర్షణ. అప్పట్లో పెండ్లి కావల్సిన మగవాళ్ళందరూ ఆమెలాంటి అందగత్తె భార్యగా కావాలని కోరుకునేవారంట. సత్యజిత్ రే వంటి ప్రముఖులు జయప్రద అంతటి అందగత్తె ప్రపంచంలోనే లేదని ప్రశంసించారు. తెలుగులోనే కాక హిందీలో కూడా నెంబర్‌వన్‌గా స్థానం సంపాదించుకున్నారు. అమితాబ్ బచ్చన్, జితేంద్ర వంటి హీరోలతో నటించి హిట్ పెయిర్‌గా పేరు తెచుకున్నారు. 'అంతులేని కథ' సినిమాలో ఒక మధ్య తరగతి కుటుంబ భారాన్ని మోసే కూతురిగా, తన కలలన్నీ చిదేముసుకుని కుటుంబం కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన ఒక సగటు ఆడపిల్లగా జయప్రద చాలా అద్భుతంగా నటించారు. ఆ సినిమాలో నటించినప్పుడు ఆమె వయసు చాలా తక్కువ.

తిరుగులేని నటిగా...

'సిరిసిరి మువ్వ' సినిమాలో మూగ పాత్రలో నటించారు అనడం కంటే జీవించారు అని చెప్పవచ్చు. కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు ఫిల్మ్ ఫేర్ అవార్డ్ దక్కింది. ఇదే సినిమాని హిందీలో 'సర్ గం' పేరుతో నిర్మించారు. అక్కడ కూడా తన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయి, తిరుగులేని నటిగా ఎన్నో అవకాశాలు పొందారు. 'అగ్నిపూలు' చిత్రంలో వీల్ చైర్‌కే పరిమితమైన ఆమె పాత్ర బిడ్డకి, భర్తకి ఒక తల్లిగా, భార్యగా తాను నిర్వర్తించవలసిన బాధ్యతలకు న్యాయం చేయలేక పోతున్నందుకు ఆమె పడిన మానసిక క్షోభ ప్రేక్షకుల హృదయాలని కదిలించింది. 'చండిప్రియ'లో అహంభావిగా, 'భద్రకాళి'లో మతి స్థిమితం కోల్పోయి పిచ్చిదానిలా కనిపించిన జయప్రద నటనను ఎవరు మరువలేదు.

ఓర్పుకు ప్రతిరూపంగా...

'గిరిజా కల్యాణం' చిత్రంలో ఆర్థిక ఇబ్బందులతో తమ్ముడికి వైద్యం చేయించలేక బాధపడుతుంటుంది. అనుకోకుండా ఒక ధనవంతుడు పరిచయమవుతాడు. అతనికి గిరిజ బాగా నచ్చుతుంది. దారి తప్పిన తన మనవడిని మంచి మార్గంలోకి తెగల సమర్థురాలు ఆమేనని గ్రహించి గిరిజని ఒప్పించి తన మనవడికి ఇచ్చి పెండ్లి చేస్తాడు. భర్త ప్రవర్తనతో మనసు గాయపడి అతనికి దూరంగా ఉంటుంది. దాంతో పెద్దవాళ్ళు కొన్ని షరతులు విధించి కొన్నాళ్ళు ఇద్దరినీ కలిసి ఉండమని చెబుతారు. ఆ సమయంలో జయ ప్రద, గిరిజ పాత్రలో ఒదిగిపోయి ఎంతో సహనంతో భర్తలో మార్పు తీసుకొస్తుంది. ఇందులో జయప్రద నటన చూసి ఓర్పు, సహనంతో ఒక మనిషిని ఎలా మార్చవచ్చు అనే సందేశం ప్రేక్షకుల్లోకి వెళుతుంది.

- పాలపర్తి సంధ్యారాణి

అనేక పురస్కారాలు...

అక్కినేని, రామారావు, శోభన్ బాబు, కృష్ణ, కృష్ణంరాజు వంటి మహా నటుల పక్కన నటించే అవకాశం కలిగిందంటే అది ఆమె నటనా సామర్థ్యం వల్లనే అని చెప్పవచ్చు. సినిమాల్లోనే కాక రాజకీయ రంగంలోనూ తనదైన ముద్రవేసుకున్నారు. వివాద రహితురాలిగా పేరుతెచ్చుకున్నారు. ఆమె నటనకుగాను అనేక పురస్కరాలు అందుకున్నారు. ఉత్తమ నటిగా నాలుగు సార్లు ఫిలింఫేర్ అవార్డును అందుకున్నారు. అలాగే కళా సరస్వతి అవార్డు, నర్గీస్ దత్ బంగారు పతకం, శకుంతల రామన్ అవార్డు, ఉగాది పురస్కరాలతో పాటు మరెన్నో పురస్కారాలు ఆమె జాబితాలో చేరాయి.

ప్రేక్షకుల మెప్పు పొందారు

విశ్వనాథ్, కె.బాలచందర్, రాఘవేంద్ర రావు, దాసరి నారాయణ రావు, కె.ఎస్.ఆర్. దాస్, నందమూరి తారకరామారావు వంటి మహామహుల దర్శకత్వంలో నటించిన ఘనత ఆమెకే దక్కింది. ఒక్క సాఘింక చిత్రాలలోనే కాక, పౌరాణిక, చారిత్రాత్మక చిత్రాలలో కూడా నటించి ప్రేక్షకుల మెప్పు పొందారు. సాగరసంగమం, ముందడుగు, ఈనాటి బంధం ఏనాటిదో, శ్రీ రాజ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్, కురుక్షేత్రం, యమగోల, నాయుడు బావ మొదలైన చిత్రాలలో ఆమె నటన చిరస్థాయిగా నిలిచిపోయింది.

శీతల పానీయాలతో జాగ్రత్త..



వేసవిలో ఎండల నుంచి ఉపశమనం కోసం చాలామంది కూల్‌డ్రింక్స్ (శీతల పానీయాలు) తాగుతుంటారు. తాగిన కాసేపు చల్లగా, హాయిగా వున్నా.. ఆ తర్వాత వచ్చే సమస్యలు అనేకం. కొద్ది క్షణాల ఉపశమనం కోసం కూల్‌డ్రింక్స్ తాగితే నోట్లో విషం పోసుకున్నట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. మనం ఏదైనా పండ్ల రసాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో ఉంచితే రెండు, మూడు రోజులు బాగానే ఉంటుంది. ఆ తర్వాత పాడవుతుంది. అదే బయట ఉంచితే ఒక్క రోజులోనే పాడవ్వొచ్చు. కానీ మనకు బయట దొరికే శీతల పానీయాలు మాత్రం దాదాపుగా సంవత్సరం దాకా నిలవ వుంటాయని వాటిపై తేదీని సైతం ముద్రిస్తారు. వీటిలో ఎక్కువ రోజులు నిల్వ వుండేలా హానికరమైన రసాయనాలు వాడతారు. వీటిని తాగేయటం వల్ల మనకు తెలియకుండానే అనారోగ్యం పాలవుతుంటాం.

కూల్‌డ్రింక్స్ వల్ల అనర్థాలివే....

కూల్‌డ్రింక్‌తో ఆస్తమా వ్యాధి, గ్యాస్, అసిసిటీ, కిడ్నీలో రాళ్లు, క్యాన్సర్, శరీరంలో చక్కెర శాతం పెరిగి షుగర్, ఊబకాయం వంటి వ్యాధుల బారిన పడతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

కూల్‌డ్రింక్‌లో ఉండే క్షార లక్షణం వల్ల మన దంతాలు కూడా పాడవుతాయి.

అన్ని రకాల కూల్‌డ్రింకుల్లోనూ ప్రమాదకరస్థాయిలో క్రిమిసంహారక మందుల అవశేషాలు ఉన్నట్లుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) గతంలో వెల్లడించింది.

కాబట్టి దాహార్తి తీరటానికి మజ్జిగ, చెరకు రసం, కొబ్బరిబోండాం లాంటి వాటిని తీసుకుంటే ఉత్తమం.

పండ్ల రసాలు, నిమ్మకాయ షర్బత్, మజ్జిగ, పుచ్చకాయ, కొబ్బరి నీరు వంటి వాటిని తీసుకుంటే ఆరోగ్యం వందశాతం బాగుంటుందని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. ■

దశాబ్దకాలంలో దిగజారాయ్..

(మొదటిపేజి తరువాయి)

అలఖ్ ఎస్ శర్మ తెలిపారు. మూడేండ్లను ప్రామాణికంగా తీసుకుని సాధారణ వేతనం (దీర్ఘకాలం కార్మికులుగా కొనసాగే వారు పొందే వేతనం), రోజువారీ కూలీ, స్వయం ఉపాధి పొందే కార్మికుల వేతనాలను వివరించారు. ఈ సమాచారాన్ని ద్రవ్యోల్బణాన్ని అనుసరించి సవరించారు.

సాధారణ వేతనం 2012లో నెలవారీ సగటు వేతనం రూ.12,100గా ఉండగా, 2019 నాటికి రూ.11,155కి పడిపోయింది. 2022 నాటికి రూ. 10,925కి తగ్గాయి. వార్షిక వద్ధి రేటు (సీఏజీఆర్) మైనస్ 1కి క్షీణించింది.

అదే సమయంలో రోజువారీ కూలీల నెలవారీ సగటు వేతనాల పట్టికను పరిశీలిస్తే.. 2012లో రూ.3,701 ఉండగా, 2019లో రూ.4,464కి చేరగా, 2022 నాటికి రూ.4,712కి చేరింది. వార్షిక వద్ధి రేటు (సీఏజీఆర్) 2 శాతానికి చేరింది.

స్వయం ఉపాధి కార్మికులను పరిశీలిస్తే 2012లో వివరాలు అందుబాటులో లేవు. 2019లో రూ.7,017కి ఉండగా, 2022 నాటికి రూ.6,843కి క్షీణించింది.

గార్డ్స్, ఇంటిపనివారు వంటి తక్కువ నైపుణ్యం కలిగిన సాధారణ కార్మికులకు వారి యజమానులు దామాషా ప్రకారం వేతనాలను పెంచకపోవడంతో వారి నిజ వేతనంలో స్తబ్దతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరో అంశం ఏమిటంటే పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రయివేట్ రంగంలో వద్ధి కార్మికులకు వేతనాలను అందించలేదు. దీనిలో యజమానులు లాభపడినట్లు సమాచారం.

నివేదికను అనుసరించి సాధారణ కార్మికుల్లో సుమారు 39 శాతం మంది 2022లో నిజవేతనం రూ.5,001 నుంచి రూ.10,000 వరకు పొందారు. సుమారు 23 శాతం మంది రూ.2,001 నుంచి రూ.5,000 వరకు పొందారు. కేవలం 14.9 శాతం మంది మాత్రమే 2012లో 17.1 శాతం నుంచి 2022లో రూ.20,000కు పైగా వేతనాన్ని పొందారు.

స్వయం ఉపాధి కింద ఉపాధి హామీ (ఎస్ఆర్ఈజీఎ) కార్మికులు సహా వత్తి నిపుణులు (ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు), పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. కోవిడ్ మహమ్మారి వీరిని కోలుకోలేనంతగా దెబ్బతీసింది. పట్టణప్రాంతాల్లో లాక్‌డౌన్‌తో వత్తి నిపుణుల ఆదాయం తీవ్రంగా ప్రభావం చూపిందని అలఖ్ ఎస్ శర్మ వివరించారు.

యోగా బాబా ఒప్పుకున్నాడు

న్యూఢిల్లీ : ప్రముఖ కార్పొరేట్ వ్యాపారస్తుడు, యోగా గురువు తన తప్పుడు ప్రకటనలపై సుప్రీంకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. చేసిన తప్పులను మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు అంగీకరించారు. పతంజలి ఆయుర్వేద కో-ఫౌండర్ బాబా రాందేవ్, ఆ కంపెనీ సీఈవో ఆచార్య బాలకృష్ణను సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనలపై కేంద్రం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకుందని న్యాయమూర్తులు హిమాకోహ్లీ, అసనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బాబా రాందేవ్ గతంలో.. ' కోవిడ్-19 వ్యాక్సిన్ వేసుకున్న కొందరు మరణిస్తున్నారు. అల్లోపతి వైద్య విధానం 100 శాతం పనిచేయలేదనడానికి ఇదే నిదర్శనం ' అంటూ చేసిన వ్యాఖ్యలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) గతేడాది సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీం పలుమార్లు విచారణ జరిపింది.

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజి తరువాయి)

ఇప్పటి వరకూ జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 41 మంది మావోయిస్టులు హతమయ్యారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాజా ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ లోక్‌సభ స్థానానికి ఈ నెల 19న తొలి దశలోనే పోలింగ్ జరగనుంది. గత నెల నుండే మావోయిస్టులు తమ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. సాధారణంగా మార్చి-జూన్ మధ్యకాలంలో భద్రతాదళాలపై ఎక్కువ దాడులు జరుగుతుంటాయి. గత నెలలో బీజపూర్‌లోని బసగుడా ప్రాంతంలో భద్రతాదళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు.

పదేండ్ల పాలన.. వందేండ్ల విధ్వంసం

(మొదటిపేజి తరువాయి)



ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో వందేండ్ల విధ్వంసం చేశారని ఆరోపించారు. సూర్యాపేటలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి ఖండించారు. కేసీఆర్ ఇప్పటికైనా పొలం బాట పేరుతో పదేండ్ల తరువాత రైతుల వద్దకు రావడం సంతోషంగా ఉందన్నారు. అధికారం పోకుండా ఉండి ఉంటే కిందపడి గాయం కాకుండా ఉంటే, కూతురు జైలుకు వెళ్లకపోయి ఉంటే, ఆయన ఎవరికీ దొరికే వారు కాదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని కేసీఆర్ అంటుండు.. ఎండాకాలంలో వర్షాలు పడతయా అని ప్రశ్నించారు. గత వర్షాకాలంలో వానలు పడలేదని, కేసీఆర్ పాపాలకు వరుణ దేవుడు కూడా భయపడి పారిపోయాడనీ చమత్కరించారు. కేసీఆర్ చేసిన పాపాలను తమపై రుద్దాలని చూడొద్దని హెచ్చరించారు. 64,75,581 మంది రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం రైతు బంధు వేసిందని, మిగిలిన నాలుగు లక్షల మంది ఖాతాల్లో ఎన్నికల కోడ్ ముగియగానే వేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ సూర్యాపేట పర్యటనలో ఒక్క సెకన్ కూడా కరెంట్ పోలేదన్నారు. కేసీఆర్ ప్రెస్‌మీట్‌లో జనరేటర్ సరిగ్గా లేకుంటే తమకేమీ సంబంధమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయని, అందులో నుంచి రూ.వంద కోట్లు రైతులకు ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. రాష్ట్రంలో 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ చెప్తుతున్నారని, వారి వివరాలు ప్రభుత్వానికి ఇస్తే ఆదుకుంటామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కేసీఆర్ నక్కజిత్తుల వేషాలు వేసుకొని జనాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల కండ్లలో సంతోషం చూసి కేసీఆర్ నిప్పులు పోసుకుంటున్నారన్నారు.

కేసీఆర్ పర్యటన చూస్తోంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్లుందన్నారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల నోటు లాంటి వారని ఎద్దేవా చేశారు. 'ప్రతి వారం కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత నేరవేర్చాలి..' అని రేవంత్ చురకలు అట్టించారు. ఈ నెల 6న నిర్వహించే జాన జాతర సభకు రాష్ట్రంలోని నలుమూలాల నుంచి పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజాపాలన : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు, ఆత్మ గౌరవ పతాకను ఎగురవేసేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన త్యాగాన్ని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని మంగళవారం గుర్తు చేసుకున్నారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన నుంచి విముక్తి పొంది ప్రజా పాలన ఏర్పడేందుకు కొమరయ్య ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన ఆయన త్యాగం చిర స్మరణీయమనీ, ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందనీ, ఈ క్రమంలోనే పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాలకు విలువనిస్తూ, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించామనీ, మంత్రివర్గం మొదలు అన్ని నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

పంటలు ఎండనివ్వం.. ప్రతి గింజా కొంటాం

(మొదటిపేజి తరువాయి)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు, పినపాక, డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, భద్రాచలం ఎంఎల్‌ఏలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, రామచంద్ర నాయక్, దొంతి మాధవరెడ్డి, మురళీనాయక్, తెల్లం వెంకటరావు, పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

ఇన్సూరెన్స్ పథకం ద్వారా వైపరీత్యాలు వచ్చిన సందర్భాల్లో పరిహారాలు అందుతాయన్నారు. ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేస్తుందన్నారు. పంటలు ఎండిపోకుండా బోర్లు ఇతర మార్గాల ద్వారా నీరందించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రబీ సీజన్‌లో ప్రతి గింజా కొంటామన్నారు. రాష్ట్రంలో 7,145 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులకు 92.36 శాతం రైతు బంధు బ్యాంక్ అకౌంట్‌లో జమైందని తెలిపారు. మిగతావి త్వరలో జమకానున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల తొలి బహిరంగ సభ హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈనెల 6న భారీ ఎత్తున జరగనుందని తెలిపారు. రాజీవ్‌గాంధీ సభా ప్రాంగణంలో జరిగే సభలోనే జాతీయ స్థాయి ఎన్నికల మ్యానిఫెస్టో ఆవిష్కరించనున్నట్టు చెప్పారు. ఈ సభకు ముఖ్యతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, జాతీయ నాయకులు రాహుల్, ప్రియాంక గాంధీ రానున్నారని తెలిపారు.

కేసీఆర్‌వి అబద్ధాలు...

మాజీ సీఎం కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని మంత్రి తుమ్మల అన్నారు. ఇప్పటికీ అబద్ధాలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టడం వల్ల ఆయన స్థాయి తగ్గించుకున్నారన్నారు. ఉన్న గౌరవాన్ని నిలుపుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని 9 ఏండ్లు పాలించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయకుండా భ్రష్టుపట్టించారని విమర్శించారు. విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు, ఆర్థిక వనరులు అన్ని నాశనం చేశారని తెలిపారు. వర్షాకాలంలో నీరివ్వనోళ్ళు మండుతున్న ఎండకాలంలో నీళ్ళేవి అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయినప్పటికీ వారు చేసిన తప్పులన్నీ తమపై రుద్దాలని చూస్తున్నారని ఇది తగదని అన్నారు. వారి పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని, తాము అధికారంలో ఉన్నా ఎన్ని ఇబ్బందులు ఏర్పడినా ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని స్పష్టంచేశారు.

బీజేపీలో చేరకుంటే నాతో పాటు నలుగురు అరెస్టు

(మొదటిపేజి తరువాయి)

ఒక్కటవడాన్ని చూసి వారు భయపడ్డారు. త్వరలోనే మాకు సమన్లు? జారీ చేస్తారు. ఆపై జైల్లో పెడతారు. అయినా మేము బీజేపీకి భయపడటం లేదు. మా చివరి శ్వాస వరకు కేజ్రీవాల్‌తోనే పోరాడతాం. అందరినీ జైలులో పెట్టండి. అక్కడి నుంచే మా ఉద్యమాన్ని కొనసాగిస్తాం" అని అతిషి అన్నారు.

గోస వినేదెవరు..?

(మొదటిపేజి తరువాయి)

పదజాలాన్ని వాడుతుండటంతో ఎమ్మెల్యేలు సైతం వారినే అనుసరిస్తున్నారు. రానున్న కాషాయ ప్రమాదాన్ని పక్కన పెట్టి ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్నప్పటికీ విభజన హామీలు పూర్తిగా అమలు కాలేదు. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాలు, ప్రాజెక్టులకు జాతీయ హెూదా, వివిధ పథకాల కేటాయింపులకు కేంద్రం మొండి చేయి చూపించింది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధుల వరదను పారిస్తున్న మోడీ సర్కార్ ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల వివక్షతను ప్రదర్శిస్తోంది. వీటిని జన బాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో ఇరు పార్టీలు ఘోర వైఫల్యం చెందాయి. పార్లమెంట్ ఎన్నికలు లౌకిక, ప్రజాస్వామికవాదులకు పెను సవాల్ విసరనున్నాయి. గతం కంటే ఎక్కువ ఓటింగ్ శాతంతో పాటు సీట్లను సాధించాలనే పట్టుదలతో బీజేపీ పావులు కదుపుతోంది.

రాష్ట్రానికి ప్రమాదకం

బీజేపీ బలపడితే రాష్ట్రానికి ప్రమాదకరమని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకునే వాతావరణం కూడా హరించుకుపోతుందనే భయం వినిపిస్తోంది. ప్రశ్నించే గొంతుకలపై పోలీసులను అయుధంగా వాడుకుని ప్రజా ఉద్యమాలను అణచివేస్తారు. అలాంటి తరుణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య నడుస్తున్న యుద్ధం బీజేపీకి లబ్ది చేకూరుతుందనే భయం వెంటాడుతోంది. మత ఘర్షణలు రెచ్చగొట్టి, హిందూ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుంటోంది. అదిలాబాద్ లాంటి మారుమూల గిరిజన గ్రామాల్లో సైతం మతం పేరిట ప్రజలను విభజిస్తోంది. ఈ వాతావరణం తెలంగాణ భవిష్యత్‌కు ప్రమాదకరంగా మారనుందన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న కీలక తరుణంలో ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు బీజేపీ ఫాసిస్టు అనుకూల శక్తులు బలపడకుండా అడ్డుకోవాలని మేధావులు పిలుపు నిస్తుండటం గమనార్హం.

బియ్యం సేకరణకు కేంద్రం కోత

(మొదటిపేజి తరువాయి)

సేకరించినట్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) తెలిపింది. గతేడాది కంటే ఈ ఏడాది బియ్యం సేకరణ 7.3 శాతం తగ్గింది. గతేడాది 4 కోట్లా 90 లక్షల టన్నులు సేకరిస్తే ఈ ఏడాది టాప్‌గా 454 లక్షల టన్నులను మాత్రమే సేకరించినట్టు ఎఫ్‌సీఐ తెలిపింది. అయితే ప్రభుత్వం 52.5 మెట్రిక్ టన్నుల లక్ష్యంగా ఉంది.

గతేడాది 587 లక్షల టన్నులు సేకరించిన ఛత్తీస్‌గఢ్ ఈ ఏడాది తన లక్ష్యాన్ని మించి 782 లక్షల టన్నులు సేకరించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని బియ్యం కొనుగోళ్లను పరిశీలిస్తే.. పశ్చిమ బెంగాల్ బియ్యం ఉత్పత్తి గల ప్రధాన రాష్ట్రంగా ఉంటుంది. కాగా, గతేడాది 2 కోట్ల టన్నులు సేకరణ అయితే, ఈ ఏడాది కేవలం పది లక్షల లోనికి టన్నులకు పడిపోయింది.

2022-23 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఖరీఫ్, రబీ, జైద్ సీజన్లలో కలిపి 56.87 మిలియన్ టన్నులను కొనుగోలు చేసింది. వ్యవసాయ ఆరోగ్యమంత్రిత్వశాఖ అంచనా ప్రకారం.. ఖరీఫ్, రబీ సీజన్లతో కలిపి గతేడాది కంటే ఈ ఏడాది ఒక శాతం తగ్గిందని అంచనా వేసింది. 2022-23లో 125.52 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగా 2023-24 (జూలై- జూన్) నాటికి 123.82 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. జైద్ (దాల్వా) సీజన్‌లో వచ్చే పంట ఉత్పత్తిని అంచనా వేయలేదు. 2022-23వ సంవత్సరంలో జైద్ సీజన్లో సుమారు 10.24 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయింది.





మళ్లీ ఛాంపియన్స్ లీగ్?!

బీసీసీఐ, ఈసీబీ, సీఏ చర్చలు


మెల్‌బోర్న్ : ప్రపంచ అత్యుత్తమ టీ20 గ్లోబల్ ఫ్రాంఛైజీలు పోటీపడే టోర్నమెంట్ చాంపియన్స్ లీగ్. ఏడాదికి ఓసారి జరిగే ఈ టోర్నీ వరుసగా ఆరేండ్లు పాటు విజయవంతంగా సాగింది. 2014 తర్వాత చాంపియన్స్ లీగ్ మరుగునపడింది. గ్లోబల్ టీ20 లీగ్‌లు ఉజ్వల స్థితికి చేరుకున్న దశలో మరోసారి చాంపియన్స్ లీగ్‌పై చర్చ మొదలైంది. ప్రతిష్టాత్మక ఈ గ్లోబల్ టీ20 లీగ్‌ను మళ్లీ నిర్వహించాలనే ఆలోచన పురుడుపోసుకుంది. ఇందుకోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ), క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) చురుగ్గా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ముంబయిలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విక్టోరియా క్రికెట్ సీఈవో నిక్ కమిన్స్ ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

'నాకు తెలిసి చాంపియన్స్ లీగ్ కాలానికి ముందే అభిమానుల ముందుకొచ్చింది. ఆ సమయంలో టీ20 క్రికెట్‌లో ఆశించిన పరిణితి చెందలేదు. ఈ రోజు టీ20 లీగ్ స్థాయి వేరు. బీసీసీఐ, ఈసీబీ, సీఏ క్రికెట్ బోర్డులు చాంపియన్స్ లీగ్ కోసం అనువైన విండో కోసం అన్వేషణ జరుపుతున్నాయి. ఈ మేరకు ఈ మూడు క్రికెట్ దేశాల బోర్డులు చర్చలు జరుపుతున్నాయి. ఏడాది పొడవునా టీ20 లీగ్‌లతో పాటు ఐసీసీ టోర్నమెంట్లు ఉన్నాయి. చాంపియన్స్ లీగ్ ఈసారి తొలుత మహిళల క్రికెట్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూపీఎల్, ది హండ్రెడ్, డబ్ల్యూబీబీఎల్ జట్లు మహిళల చాంపియన్స్ లీగ్‌లో పోటీపడే అవకాశం ఉంది' అని నిక్ కమిన్స్ అన్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవోతో తరచుగా జరిగే చర్చల్లో చాంపియన్స్ లీగ్‌పై ప్రస్తావన రాగా ఈ విషయాలు తెలిశాయని కమిన్స్ వెల్లడించాడు.చాంపియన్స్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ డిఫెండింగ్ చాంపియన్. చాంపియన్స్ లీగ్‌లో భారత్ నుంచి మూడు జట్లు.. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా నుంచి రెండు జట్లు.. పాకిస్థాన్, వెస్టిండీస్, న్యూజిలాండ్ నుంచి ఒక్కో జట్టు చాంపియన్స్ లీగ్‌లో పోటీపడేవి. చెన్నై సూపర్‌కింగ్స్,ముంబయి ఇండియన్స్‌లు చాంపియన్స్ లీగ్‌ను రెండు సార్లు గెల్చుకోగా.. సిడ్నీ సిక్సర్స్, న్యూ సౌత్‌వేల్స్‌లు ఓసారి చాంపియన్‌గా నిలిచాయి. నాణ్యమైన క్రికెటర్లు ఒకే వేదికపై పోటీపడే అవకాశం అరుదుగా వస్తున్న ఆధునిక క్రికెట్‌లో చాంపియన్స్ లీగ్ పునప్రారంభంతో ఐపీఎల్, పీఎస్ఎల్, ఎస్ఏ20, ది హండ్రెడ్, బిగ్‌బాష్ లీగ్ విజేతలు అల్టీమేట్‌గా చాంపియన్స్ లీగ్‌లో పోటీపడితే ఆధునిక టీ20 క్రికెట్ మరోస్థాయికి చేరుకునే అవకాశం లేకపోలేదు.

బెంగళూర్‌కు భంగపాటు

- సొంతగడ్డపై రెండో ఓటమి
- ఆర్సీబీపై సూపర్‌జెయింట్స్ గెలుపు

- లక్నో 181/5, బెంగళూర్ 153/10



నవతెలంగాణ-బెంగళూర్

చిన్నస్వామిలో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు చుక్కెదురు. ఐపీఎల్ 17లో అన్ని జట్లు సొంతగడ్డపై విజయాలు సాధిస్తుండగా ఆర్సీబీ వరుసగా రెండో ఓటమి చవిచూసింది. మంగళవారం చిన్నస్వామిలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ 28 పరుగుల తేడాతో గెలుపొందింది. 182 పరుగుల ఛేదనలో ఆర్సీబీ చేతులెత్తేసింది. మహిపాల్ లామ్రోర్ (33, 13 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), రజత్ పాటిదార్ (29, 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (22, 16 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మరో బ్యాటర్ 20 ప్లస్ పరుగులు చేయలేదు. 19.4 ఓవర్లలో 153 పరుగులకే ఆర్సీబీ కుప్పకూలింది. అంతకుముందు, క్వింటన్ డికాక్ (81, 56 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లు), నికోలస్ పూరన్ (40 నాటౌట్, 21 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్స్‌లు) రాణించటంతో లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 181 పరుగులు చేసింది.

డికాక్ దంచికొట్టాడు

సొంతగడ్డపై టాస్ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. చిన్న బౌండరీల చిన్నస్వామి మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. క్వింటన్ డికాక్ (81), కెఎల్ రాహుల్ (20) తొలి వికెట్‌కు 5.3 ఓవర్లలోనే 53 పరుగులు అందించారు. ఓపెనర్ల మెరుపులతో లక్నో సూపర్‌జెయింట్స్ భారీ స్కోరు దిశగా సాగింది. రెండు సిక్సర్లతో మెప్పించిన కెప్టెన్ రాహుల్.. ఆ జోరు కొనసాగించటంలో విఫలమయ్యాడు. మాక్స్‌వెల్ మాయజాలం ముంగిట వికెట్ కోల్పోయాడు. మరో ఎండ్‌లో క్వింటన్ డికాక్ ఫామ్ కొనసాగించాడు. ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 36 బంతుల్లోనే అర్థ సెంచరీ అందుకున్నాడు. యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (6) మరో అవకాశం వృథా చేసుకున్నాడు. 11 బంతుల్లో ఆరు పరుగులే చేసి డగౌట్‌కు చేరుకున్నాడు. మార్కస్ స్టోయినిస్ (24)తో కలిసి డికాక్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. స్టోయినిస్ రెండు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో జోరందుకున్నట్టే కనిపించాడు. కానీ మార్కస్ జోరుకు సైతం మాక్స్‌వెల్ కళ్లెం వేశాడు. డికాక్‌తో జతకలిసిన నికోలస్ పూరన్ (40 నాటౌట్) ఇన్నింగ్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. డెత్ ఓవర్లలో దంచికొట్టిన పూరన్ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఐదు సిక్సర్లు, ఓ ఫోర్‌తో దండయాత్ర చేశాడు. ఆయుశ్ బదాని (0) విఫలం కాగా..కృనాల్ పాండ్య (0 నాటౌట్)కు స్ట్రయిక్ అవకాశం రాలేదు. నికోలస్ పూరన్ మెరుపులతో లక్నో సూపర్‌జెయింట్స్ 181 పరుగులు చేసింది.

క్యాపిటల్స్ జోరు సాగేనా?

- నేడు కోల్‌కతతో ఢిల్లీ పోరు
- పంత్, పృథ్వీ షాలపై ఫోకస్



నవతెలంగాణ-విశాఖపట్నం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌లో అజేయంగా నిలిచిన జట్లు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత నైట్‌రైడర్స్. ఇక ఈ సీజన్లో ప్రత్యర్థి గడ్డపై విజయ ఢంకా మోగించిన జట్లు సైతం ఈ రెండే. కోల్‌కత నైట్‌రైడర్స్ తొలి రెండు మ్యాచుల్లో విజయాలతో జోరుమీదుండగా.. తొలి రెండు మ్యాచుల్లో నిరాశపరిచినా బలమైన చెన్నై సూపర్‌కింగ్స్‌పై అదిరే విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ప్రత్యామ్నాయ సొంతగడ్డ విశాఖపట్నంలో చివరి మ్యాచ్ ఆడనున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఇక్కడ అజేయ రికార్డుతో ఫిరోజ్ షా కోట్లకు చేరుకోవాలని రిషబ్ పంత్ సేన తపిస్తోంది. కోల్‌కత నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ నేడు రాత్రి 7.30 గంటలకు ఆరంభం కానుంది.

ఆ ఇద్దరిపై ఫోకస్ :

రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి రిషబ్ పంత్ పునరాగమనంలో సూపర్‌కింగ్స్‌పై మెరుపు అర్థ సెంచరీతో కదం తొక్కాడు. యువ బ్యాటర్ పృథ్వీ షా సైతం డెవిడ్ వార్నర్ జతగా దంచి కొట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో రిషబ్ పంత్, పృథ్వీ షా కీలక పాత్ర పోషించారు. తొలి రెండు మ్యాచుల్లో పృథ్వీ షా బెంచ్‌కు పరిమితం అయ్యాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మాయజాలం తో నైట్‌రైడర్స్‌ను కట్టడి చేస్తారనే నమ్మకం క్యాపిటల్స్ శిబిరంలో ఉంది. కానీ కోల్‌కత డ్రెస్సింగ్‌రూమ్‌లోఅంద్రీ రసెల్ ఉన్నాడనే నమ్మకం ఎక్కువగా కనిపిస్తోంది. వెంకటేశ్ అయ్యర్, ఫిల్ సాల్ట్‌లకు తోడు సునీల్ నరైన్, శ్రేయస్ అయ్యర్ సైతం ఫామ్ అందుకోవటం కోల్‌కత నైట్‌రైడర్స్‌కు శుభ పరిణామం. ఇక వేలంలో రికార్డు ధర దక్కించుకున్న మిచెల్ స్టార్క్ వరుస మ్యాచుల్లో విఫలమయ్యాడు. రూ.24 కోట్ల పేసర్ నుంచి కోల్‌కత మెరుగైన ప్రదర్శన ఆశిస్తోంది. డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్‌లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు.. రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తిలు కోల్‌కత నైట్‌రైడర్స్‌కు కీలకం కానున్నారు.

ఐపీఎల్ షెడ్యూల్‌లో మార్పులు

రెండు మ్యాచులను రీ షెడ్యూల్ చేసిన బీసీసీఐ




ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ విజయవంతంగా కొనసాగుతుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ 17 షెడ్యూల్‌ను నిర్వాహకులు రెండు విడతలుగా విడుదల చేశారు. ఏప్రిల్ 17న శ్రీరామనవమి సందర్భంగా కోల్‌కతలో పండుగ సంబురాలు తారాస్థాయిలో ఉండనున్నాయి. అదే రోజు కోల్‌కత నైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ఈడెన్‌గార్డెన్స్‌లో తలపడాల్సి ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌కు, పండుగ వేడుకలకు భద్రత కల్పించటంపై కోల్‌కత పోలీసులు అసక్తతను వ్యక్తం చేశారు. దీంతో ఐపీఎల్ నిర్వాహకులు షెడ్యూల్‌లో మార్పులు చేశారు. ఏప్రిల్ 17న ఈడెన్‌గార్డెన్స్‌లో జరగాల్సిన నైట్‌రైడర్స్, రాయల్స్ మ్యాచ్‌ను ఓ రోజు ముందుకు జరిపారు. దీంతో కోల్‌కత నైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ఏప్రిల్ 16న ఈడెన్ గార్డెన్స్‌లో పోటీపడనున్నాయి. ఏప్రిల్ 16న అహ్మదాబాద్ వేదికగా జరగాల్సిన గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌ను ఏప్రిల్ 17న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు మంగళవారం రీ షెడ్యూల్‌లో విడుదల చేశారు. నిరుడు 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ సమయంలోనూ పండుగ సంబురా లకు భద్రత ఏర్పాట్ల దృష్ట్యా ప్రపంచ కప్ షెడ్యూల్‌లోనూ మార్పులు చేసిన సంగతి తెలిసిందే.నవరాత్రి ఉత్సవాల తొలి రోజునే ఈడెన్‌గార్డెన్స్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరగాలి.కానీ భద్రతా కారణాలతో మెగా మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలించిన సంగతి తెలిసిందే.

ఇంగ్లాండ్‌కు ఎదురుదెబ్బ!

టీ20 ప్రపంచకప్‌కు బెన్ స్టోక్స్ దూరం



లండన్ (ఇంగ్లాండ్) : 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ హీరో, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ ఈ ఏడాది ఇంగ్లాండ్ టైటిల్ డిఫెన్స్‌కు అందుబాటులో ఉండటం లేదు. ఇటీవల మోకాలి గాయానికి శస్త్రచికిత్స అనంతరం భారత్‌తో ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో పోటీపడిన బెన్ స్టోక్స్.. ఫిట్‌నెస్‌పై దృష్టి సారించేందుకు రానున్న టీ20 ప్రపంచకప్ ఇంగ్లాండ్ జట్టు సెలక్షన్‌కు అందు బాటులో ఉండలేనని తేల్చిచెప్పాడు. ఈ మేరకు ఇంగ్లాండ్ క్రికెట్ మేనేజ్ మెంట్‌కు బెన్ స్టోక్స్ సమాచారం అందించాడు. 'అన్ని ఫార్మాట్లలో ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు ఫిట్‌నెస్,బౌలింగ్ ఫిట్‌నెస్‌పై కష్టపడుతున్నాను. ఐపీఎల్, టీ20 ప్రపంచకప్‌కు దూరంగా ఉంటున్నాను. భవిష్యత్‌లో నాకు ఇష్టమైన ఆల్‌రౌండర్‌గా ఆటలో కొనసాగేందుకే ఈ త్యాగం. ఇటీవల భారత్‌తో టెస్టు సిరీస్‌లో నేను బౌలింగ్ ఫిట్‌నెస్‌లో ఎంత వెనుకబడి ఉన్నానో తెలిసింది. కౌంటీ చాంపియన్‌షిప్‌లో డర్హమ్ తరఫున బరిలోకి దిగుతున్నాను. టీ20 ప్రపంచకప్‌లో విజయం సాధించేందుకు బట్లర్, మాథ్యూ మాట్, జట్టుకు నా శుభాకాంక్షలు' అని ఈసీబీ విడుదల చేసిన ప్రకటనలో బెన్ స్టోక్స్ తెలిపాడు.



చిరంజీవి

కీలక యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం

చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ కథానాయిక. ఇటీవలే కొన్ని టాకీ పార్ట్‌లు, ఒక పాట, ఒక యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరించి షెడ్యూల్‌ను ముగించిన మేకర్స్, హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఫైట్ మాస్టర్స్ ద్వయం రామ్-లక్ష్మణ్ పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని అల్యూమియం ఫ్యాక్టరీలో చిరంజీవి, కొంతమంది ఫైటర్స్‌పై ప్రస్తుతం హై-ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌ను గ్రాండ్ స్కేల్‌లో రూపొందిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్ రిచ్ ప్రొడక్షన్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో అద్భుతంగా ఉండబోతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి10న ఈ సినిమా విడుదల కానుంది.

ప్రముఖ రచయిత శ్రీరామకృష్ణ కన్నుమూత



శ్రీ రామకృష్ణ

ప్రముఖ సినీ రచయిత శ్రీరామకృష్ణ (74) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ఆస్పత్రిలో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లాలోని తెనాలి. తమిళంలో అగ్రదర్శకులైన మణిరత్నం, శంకర్ తెరకెక్కించిన చాలా సినిమాలకు తెలుగులో శ్రీ రామకృష్ణ మాటలు అందించారు. రజనీకాంత్, కమల్‌హాసన్ వంటి అగ్ర కథానాయకులు నటించిన చిత్రాలతో పాటు దాదాపు 300చిత్రాలకుపైగా ఆయన తెలుగులో సంభాషణలను సమకూర్చారు. సూటిగా సుత్తిలేకుండా ఉండే ఆయన సంభాషణల ఫలితమే తమిళ సినిమాలు సైతం తెలుగులో అనువాదమై తెలుగు ప్రేక్షకుల్ని విశేషంగా అలరించాయి. దీంతో ఆయా సినిమాలు తమిళంలోనే కాకుండా తమిళ:లోనూ సంచలన విజయాలు సాధించాయి. చివరిగా ఆయన రజనీకాంత్ నటించిన 'దర్బార్' చిత్రానికి డైలాగ్స్ రాశారు.

సరికొత్త అనుభూతినిచ్చే సినిమా



పాయర్ సరాఫ్

సూర్య తేజ హీరోగా పరిచయం అవుతూ నటించిన చిత్రం 'భరతనాట్యం'. 'దొరసాని' ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక.

వేసవి కానుకగా ఈనెల 5న ఈ సినిమా విడుదలకానున్న నేపథ్యంలో నిర్మాత పాయల్ సరాఫ్ మీడియాతో ముచ్చటించారు.

'నాకు చిన్నప్పటి నుంచే గ్లామర్ ఇండస్ట్రీలో ఏదైనా చేయాలనే ఆసక్తి ఉండేది. అయితే నిర్మాత అవుతానని అనుకోలేదు. అనుకోకుండా ఇలాంటి మంచి అవకాశం వచ్చింది. చాలా మంచి కథ. ఇలాంటి మంచి కథతో నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నాను. పిఆర్ ఫిలింస్ బ్యానర్ పై మా మొదటి సినిమాగా 'భరతనాట్యం' నిర్మించాం. ఇందులో చాలా మంది అద్భుతమైన నటీనటులు ఉన్నారు. వైవా హర్ష, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్, సలీమ్ ఫేకు .. వీళ్ళంతా గత చిత్రాలకు భిన్నమైన పాత్రలలో కనిపిస్తారు. ఇది నాకు చాలా నచ్చింది. ఇందులో కంటెంట్, క్యారెక్టర్స్ రొటీన్‌కి భిన్నంగా ఉంటాయి. దర్శకుడు కావాలని ప్రయయత్నించే ఓ కుర్రాడు.. ఆర్థికంగా ఫ్యామిలీ, లవ్ లైఫ్ నుంచి సమస్యలు ఎదుర్కొంటూ అనుకోకుండా క్రైమ్ వరల్డ్‌లో పడి, అక్కడి నుంచి ఎలా బయటపడ్డాడనేది లైను. దర్శకుడు మహేంద్ర అమేజింగ్ పర్సన్. ఆయన ఈ సినిమా కోసం వందశాతం ఎఫెర్ట్ పెట్టారు. సినిమాని అద్భుతంగా తీశారు. నా మొదటి సినిమాకి మహేంద్ర లాంటి దర్శకుడు దొరకడం నా అదృష్టం. కథ రాస్తున్నప్పుడే ఈ సినిమాకి మహేంద్ర దర్శకుడిగా అయితే బావుంటుందని సూర్య అనుకున్నారు. నిజానికి ఇది హీరో బేస్డ్ కథలా ఉండదు. నటీనటులంతా కథలో భాగం అవుతారు. అలాగే వివేక్ సాగర్ అందించిన సంగీతం సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది'.

నవచిత్రం

బర్త్‌డే కానుకగా టీజర్ రిలీజ్



దేశ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రం 'పుష్ప-2 ది రూల్'. తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్‌డేట్‌తో అటు అల్లు అర్జున్ అభిమానులు, ఇటు పుష్ప ప్రేమికులు సంబరాల్లో ఉన్నారు. ఈనెల 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్.

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'పుష్ప-2 ద రూల్' చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్.

భలే.. వెడ్డింగ్ సాంగ్



జీవీ ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర పై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు.

తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఈనెల 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఈనెల 12న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి 'భలే వెడ్డింగ్' పాటని విడుదల చేశారు. ఈ చిత్రానికి మ్యూజిక్ కూడా అందిస్తున్న జీవీ ప్రకాష్ కుమార్ ఈ పాటని ఫుట్ ట్యాపింగ్ వెడ్డింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి లిరిక్స్ అందించిన ఈ పాటని నారాయణన్ రవిశంకర్, సిందూరి విశాల్ గ్రేస్ ఫుల్‌గా ఆలపించారు. ఈ పాటలో జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా ఉంది. ఈ వెడ్డింగ్ నెంబర్‌లో వారి డ్యాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.

యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్



హర్షివ్ కార్తీక్

హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో నటించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం 'బహుముఖం'. గుడ్, బ్యాడ్ అండ్ ది యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్. ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్ జార్జియా, యుఎస్ఏ పరిసర ప్రాంతాల్లోని అనేక అద్భుతమైన ప్రదేశాలలో చిత్రీకరించారు. ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 5న రిలీజ్‌కి రెడీ అవుతోంది.

ఈ నేపథ్యంలో హర్షివ్ కార్తీక్ మీడియాతో మాట్లాడుతూ, 'మానసిక అనారోగ్యం ఉన్న ఓ వ్యక్తి ఆడిషన్‌కు వెళ్తే, అక్కడ అతనికి అవమానం జరిగితే తర్వాత అతను ఎంతవరకూ వెళ్తాడనే అనేది లైన్. కథ రాస్తున్నపుడు స్పాన్ పెరిగింది. ఇలాంటి కథ మన దగ్గర ఇప్పటివరకూ రాలేదనే నమ్మకం కుదిరిన తర్వాత దీనిని ఫీచర్ ఫిల్మ్ లెంత్ చేశాం. ప్రస్తుతం సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ప్రేక్షకులు ఎక్కువగా చూస్తున్నారు. నటుడిగా, దర్శకుడిగా ఓ యూనిక్ ప్రాజెక్ట్‌తో రావాలని ఈ ప్రాజెక్ట్ చేశాను. ఇందులో దాదాపు నలభై మంది కొత్త నటీనటులు కనిపిస్తారు. మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఉండేలా సినిమాని రూపొందించాను. సస్పెన్స్ సైకలాజికల్ థ్రిల్లర్స్‌ని ఇష్టపడే ఆడియన్స్ చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. సినిమా అంతా చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఫణి కళ్యాణ్ ఇచ్చిన పాటలు ఆద్యంతం అద్భుతం. ఈ సినిమా కోసం చాలా మంచి పాటలని స్వరపరిచారు. నేపథ్య సంగీత కోసం శ్రీచరణ్ పాకాలని సంప్రదించాను. నెక్స్ ప్రాజెక్ట్‌గా ఒక యాక్షన్ డ్రామా రాసుకున్నాను' అని తెలిపారు.

వైవిధ్యమైన ప్రేమకథ



పంఖురి గిద్వానీ, నవదీప్

నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్ గా 2.0గా కనిపించబోతున్న చిత్రం 'లవ్ మౌళి'. విభిన్నమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులకు, టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్‌కి అడ్డాగా మారిన సి స్పేస్ బాధ్యతలు తీసుకుంది. తాజాగా ఈ చిత్రాన్ని ఈనెల 19న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది చిత్రయూనిట్.

ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో చాలా డిఫరెంట్‌గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.0గా అభిమానులంతా ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఉంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్‌గా విడుదలైన పాటలను చూస్తుంటే వీరి అంచనాలను మరింత పెంచే విధంగా ఉంది. నా లైఫ్‌లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్‌లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్‌లో సో మెనీ వేరియేషన్స్ ఉన్నాయి. నా స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ. ఈ నెల 19న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. విభిన్న ప్రేమకథలు కోరుకునే ప్రేక్షకులందరికి మా లవ్, మౌళి మనసులకు హత్తుకుంటుంది' అని అన్నారు.

నవదీప్, పంఖురి గిద్వానీ, భావన సాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన - దర్శకత్వం- సినిమాటోగ్రఫీ -ఎడిటింగ్ : అవనీంద్ర, సంగీత దర్శకులు: గోవింద్ వసంత, పాటల రచన : అనంత శ్రీరామ్, ఆర్ట్ : కిరణ్ మామిడి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

పెరిగిన సన్ ఫ్లవర్ చమురు దిగుమతులు

- తగ్గిన పామ్ అయిల్ సరఫరా



న్యూఢిల్లీ : భారత్‌కు పామాయిల్ దిగుమతులు పడిపోవడంతో.. సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయా వంట నూనెల దిగుమతులు పెరిగాయి. సన్‌ఫ్లవర్ వంట నూనె దిగుమతులు ఫిబ్రవరితో పోల్చితే గడిచిన మార్చిలో 51 శాతం పెరిగాయని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంత గరిష్ట స్థాయిలో పెరగడం రెండవ సారి. ప్రత్యర్థి పామాయిల్ కొనుగోలును తగ్గించడంతో పాటు తక్కువ ధరలో ఇతర వంట నూనెల కొనుగోళ్లను పెంచడానికి దారి తీసిందని.. మలేషియాను ఉద్దేశించి ఐదుగురు డీలర్లు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద కూరగాయల నూనెల దిగుమతిదారుగా ఉన్న భారత్ పామాయిల్ కొనుగోళ్లను తగ్గించడంతో అత్యధికంగా ట్రేడ్ అవుతున్న మలేషియా పామాయిల్ ఫ్యూచర్స్‌లో ర్యాలీని పరిమితం చేయగలదని నిపుణులు భావిస్తున్నారు. డీలర్ల అంచనాల ప్రకారం.. గడిచిన మార్చిలో సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు నెలవారీగా 51 శాతం పెరిగి 4,48,000 మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయి. పామాయిల్ దిగుమతులు 3.3 శాతం తగ్గి 4,81,000 టన్నులకు పరిమితమయ్యాయి. ఇది మే 2023 నాటి అతి కనిష్ట స్థాయి.

"పామాయిల్ స్థానంలో పొద్దు తిరుగుడు నూనె దిగుమతులు పెరుగుతున్నాయి. అయినప్పటికీ ఉత్పత్తి సమస్యలు పామాయిల్ ధరలను ధృడంగా ఉంచుతున్నాయి. కొనుగోలుదారులు సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు మారేలా చేస్తున్నాయి". అని వెజిటేబుల్ ఆయిల్ బ్రోకరేజీ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా పేర్కొన్నారు. సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు చాలా పోటీగా ఉన్నాయని, ఏప్రిల్, మే నెలల్లో కూడా అధిక దిగుమతులు ఉండొచ్చని ఎడిబుల్ ఆయిల్ ట్రేడర్, బ్రోకర్ జిజిఎ రీసెర్చ్ మేనేజింగ్ భాగస్వామి రాజేష్ పటేల్ తెలిపారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుండి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. మరోవైపు అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుండి సోయా, పొద్దుతిరుగుడు నూనెను దిగుమతి చేసుకుంటుంది.

జొమాటోకు రూ.184 కోట్ల పన్ను నోటీసులు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ వేదిక జొమాటోకు రూ.184 కోట్ల పన్ను నోటీసులు జారీ అయ్యాయి. సర్వీస్ ట్యాక్స్, జరిమానా కలిపి చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ నుంచి తమకు ట్యాక్స్ డిమాండ్ నోటీసు అందిందని జొమాటో రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. విదేశీ అనుబంధ సంస్థలు, దేశం వెలుపల ఉన్న శాఖల్లో 2014 అక్టోబర్ నుంచి 2017 జూన్ మధ్య జరిగిన విక్రయాలపై సర్వీస్ ట్యాక్స్ చెల్లించలేదని ఢిల్లీ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ ఏప్రిల్ 1న డిమాండ్ నోటీసు పంపించినట్లు జొమాటో తెలిపింది. కాగా.. దీనిపై అప్పీల్‌కు వెళతామని జొమాటో పేర్కొంది. ఇంతక్రితం పంపించిన షోకాజ్ నోటీసుపై తాము ఆధారాలతో సహా వివరణ ఇచ్చామని.. తాజా నోటీసులు ఇచ్చే ముందు సంబంధిత అధికారులు దీన్ని పరిగణనలోకి తీసుకోలేదని జొమాటో పేర్కొంది.

ఉద్యోగుల పట్ల మెకెన్సీ ఉదారత

- తొలగించిన సిబ్బందికి 9 నెలలు అవకాశం



లండన్ : గ్లోబల్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ మెకెన్సీ తమ ఉద్యోగుల తొలగింపుల పట్ల అత్యంత ఉదారతను ప్రదర్శించింది. బ్రిటన్‌లో 3000 మంది ఉద్యోగులను తొలగించడానికి గత ఫిబ్రవరి నోటీసులు ఇచ్చింది. అలా ఉద్వాసనకు గురైన వారికి తొమ్మిది నెలల వేతన పరిహార ప్యాకేజీ, తదుపరి ఉద్యోగాలకు కెరీర్ శిక్షణ అందిస్తామని తెలిపింది. ఇతర కంపెనీల్లో వారు ఉద్యోగం పొందేందుకు తొమ్మిది నెలల గడువు ప్రకటించింది. ఈ సమయంలో కెరీర్ కోచింగ్ కోర్సులు, ఇతర వనరులు ఉచితంగా వాడుకోవచ్చునని పేర్కొంది. ఆ తర్వాత కూడా ఉద్యోగం పొందలేకపోతే తమ సంస్థను వీడాల్సిందేనని స్పష్టం చేసింది.

ఏషియా సొసైటీ బోర్డు కొత్త చెయిర్‌గా సంగీత జిందాల్



ముంబయి : ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ బోర్డు తమ బోర్డు కొత్త చెయిర్‌గా సంగీతా జిందాల్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించింది. 2024 ఏప్రిల్ 1 నుంచి ఆమె నియామకం అమల్లోకి వస్తుందని పేర్కొంది. "సంగీత జిందాల్ ఎన్నికవడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము. దక్షిణాసియాలో మా కృషికి ఆమె ఎనలేని తోడ్పాటు అందిస్తున్నారు." అని అని ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ సిఇఒ ఐనాక్షి సోబ్తి తెలిపారు.

హిండ్‌వేర్ నుంచి ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్

న్యూఢిల్లీ : ప్రముఖ బాత్‌వేర్ బ్రాండ్ అయిన హిండ్‌వేర్ 'ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇందులో మూడు అధునాతన స్ప్రే మోడ్ నాజిల్‌లను ఆవిష్కరించినట్లు పేర్కొంది. వీటితో 98 శాతం వరకు నీటిని పొదుపు చేయడానికి వీలుందని పేర్కొంది. ఈ వినూత్న పరిష్కారాలను మరింత మందికి సరసమైన ధరకు అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని హిండ్‌వేర్ లిమిటెడ్ బాత్ అండ్ టైల్స్ సిఇఒ సుధాంశుపోఖ్రియాల్ పేర్కొన్నారు.

ఒక్క రోజులో ఆన్‌లైన్‌లో 709 కార్ల బుకింగ్స్

- స్కోడ ఇండియా వెల్లడి

ముంబయి : భారత్‌లో 24 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా తొలిసారిగా నిర్వహించిన 24 గంటల ఆన్‌లైన్ సేల్స్ ప్రోగ్రామ్‌లో 709 కార్ల బుకింగ్‌లను సాధించినట్లు స్కోడా ఆటో ఇండియా తెలిపింది. దేశంలో డిజిటలైజేషన్ వ్యూహాన్ని మరింతగా విస్తరించనున్నట్లు పేర్కొంది. 'నేమ్ యువర్ స్కోడా' క్యాంపెయిన్ లో భాగంగా డిజిటల్ క్యాంపెయిన్‌తో రాబోయే కాంపాక్ట్ ఎస్‌యువి కోసం ఇప్పటి వరకు 1.50 లక్షల పేరు సూచనలను పొందినట్లు తెలిపింది. తమ అన్ని షోరూంలను డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించింది.

విస్తారాకు పైలట్ల కొరత దెబ్బ

- భారీగా విమానాల రద్దు

న్యూఢిల్లీ : ప్రముఖ విమానయాన సంస్థ విస్తారాను పైలట్ల కొరత తీవ్రంగా వేదిస్తోంది. సిబ్బంది లేమితో సోమవారం 50 విమానాలను రద్దు చేసిన సంస్థ.. మంగళవారం మరో 38 విమానాలను రద్దు చేసింది. ఉదయం వివిధ ప్రధాన నగరాల నుంచి బయల్దేరాల్సిన విమానాలను నిలిపివేశారు. ఇందులో ముంబయి, ఢిల్లీ, బెంగళూరు నుంచి బయల్దేరాల్సిన విమానాలు ఉన్నాయి. అనేక విమానాలు ఆలస్యంగా నడిచాయి. దీనిపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్ధంతరంగా విమానాల రద్దునపై విస్తారాను డిజిసిఎ వివరణ కోరింది.

కాంగ్రెస్ నేతలవి నిరాధార ఆరోపణలు

- క్షమాపణ చెప్పకపోతే పరువు నష్టం దావాలు :కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక మంత్రి, ఆ పార్టీ నేతలు తనపై చేసిన ఆరోపణలు నిరాధారం, మతిలేనివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే లీగల్ నోటీసులు, పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా ఇలాంటి చెత్త వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు లీగల్ నోటీసులను పంపిస్తామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర రాజకీయాలను ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కుదిపేస్తోంది. ఈ అంశంలో ప్రధానంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఏపీలో ఒక ఐజీ ముగ్గురు ఐఏఎస్‌లు ఐదుగురు ఎస్పీలపై ఈసీ వేటు

తక్షణమే బాధ్యతల నుండి వైదొలగాలి • ముగ్గురు సభ్యుల ప్యానెల్ లిస్ట్ పంపాలని ఆదేశం

అమరావతి : కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగానూ పలువురు ఉన్నతాధికారులపై బదిలీ వేటు వేసింది. తమ తరువాత స్థాయి అధికారులకు తక్షణమే బాధ్యతలను అప్పగించి వీరు విధుల నుండి తప్పుకోవాలని ఆదేశించింది. ఎన్నికల విధులకు వీరందరిని దూరంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం జారీ చేసిన ఈ ఆదేశాలు కలకలం రేపాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నతాధికారులపై ఇసి చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి. సిఇసి చర్యలు తీసుకున్న వారిలో గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు కూడా ఉన్నారు. ఎస్‌పిలు పరమేశ్వరరెడ్డి (ఒంగోలు), వై.రవి శంకర్‌రెడ్డి (పల్నాడు), పి.జాషువా (చిత్తూరు), ఎస్‌పి కెకె అన్బురాజన్ (అనంతపురం) కె.తిరుమలేశ్వర్ (నెల్లూరు) వేటు పడిన వారి జాబితాలో ఉన్నారు. ప్రధాని సభలో భద్రతా వైఫల్యానికి సంబంధించి కూడా వీరిలో కొందరిపై ఇసి చర్యలు తీసుకుంది. మొత్తంమీద ఆరుగురు ఐపిఎస్ అధికారులపై ఇసి వేటు వేసింది. ఓటర్ల జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగానూ జిల్లా ఎన్నికల అధికారులుగా ఉన్న ముగ్గురు కలెక్టర్లపై కూడా ఎన్నికల కమిషన్ వేటు వేసింది. కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు, అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఈ జాబితాలో ఉన్నారు. ఈ చర్యలను తక్షణమే తీసుకోవాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇసి అత్యవసర నోటీసు పంపింది.

వీరి స్థానాలో ప్రత్యామ్నాయ అధికారుల నియమాకం కోసం ముగ్గురు పేర్లతో మంగళవారం నాడే ప్యానల్ లిస్టును పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వేటుకు గురైన అధికారులను ఎన్నికల తో సంబంధం లేని పోస్టుల్లోకి బదిలీ చేయాలని రాష్ట్ర సిఇఓకు ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను సిఎస్, డిజిపికి సిఇఓ పంపారు.



గౌతమి (అనంతపురం కలెక్టర్)



రాజబాబు(కృష్ణా కలెక్టర్)



లక్ష్మీషా (తిరుపతి కలెక్టర్)



పాలరాజు (ఐజి)



పరమేశ్వర్‌రెడ్డి(ఒంగోలు)



అన్బురాజన్ (అనంతపురం)



జాషువా(చిత్తూరు ఎస్పి)



తిరుమలేశ్వర్(నెల్లూరు)



రవిశంకర్ (పల్నాడు)

వేటు ఎందుకు...?

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వీటిని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంది. సంబంధిత ఎస్‌పిలను సిఇఓ ముఖేష్‌కుమార్ నేరుగా పిలిపించి వివరణ తీసుకున్నారు.

ప్రధాన మంత్రి సభలో సెక్యూరిటీ లోపాలపై గుంటూరు రేంజ్ ఐజి జి.పాలరాజు పల్నాడు ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిలపై ఇసి వేటు వేసింది. ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యంపై అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమి, జిల్లా ఎస్‌పి అన్బురాజన్ అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో పాటు, ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినా పట్టించుకోలేదంటూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఒక రాజకీయ హత్యకు సంబంధించి అక్కడి ఎస్‌పిపై చర్య తీసుకున్నట్లు సమాచారం.నెల్లూరు, చిత్తూరు ఎస్‌పిలు కూడా విధి నిర్వహణలోనిర్లక్ష్యంగానూ, ఏకపక్షంగానూ వ్యవహరించినట్లు ఇసికి ఫిర్యాదులు అందాయి.

1,000 మందిపై చర్యలు : ముఖేష్‌కుమార్ మీనా

ఎన్నికలనిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ రాష్ట్రంలో ఇప్పటివరకు వెయ్యి మందిపై చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. తనన కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ చర్యలు తీసుకున్న వారిలో 556 మంది వాలంటీర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నియమావళికి భిన్నంగా ఒక పార్టీకి ప్రచారం చేస్తున్నందుకుగానూ వీరిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ షాపులు నిర్వహణ తదితర ప్రభుత్వ అనుబంధ కార్యక్రమాల్లో ఉన్న మరో 61 మంది రాజకీయ ప్రచారాలు, ప్రదర్శనల్లో పాల్గొన్నట్లు తేలడంతో వారిపై కూడా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో ఉద్యోగాలు చేస్తున్న 140 మందిని విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. 96 మంది రెగ్యులర్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, వీరిలో కొందరిని సస్పెండ్ చేసినట్లు సిఇఓ తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

అసలే సమ్మర్..ఆపై ఎన్నికల 'హీట్'

- తాగునీరే హాట్‌టాపిక్
- భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

అసలే ఎండా కాలం..ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకే అదిరిపోయే ఎండలు దంచుతున్నాయి. ఆపైన పార్లమెంటు ఎన్నికల కాక రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత పెరగడానికి తోడవుతున్నది. వేసవి నేపథ్యంలో రాష్ట్రంలో అక్కడక్కడా చోటుచేసుకుంటున్న తాగునీటి ఇబ్బందులు ఎన్నికల్లో హాట్‌టాపిక్ మారుతున్నది. ఎండకాలానికి తోడు లోక్‌సభల ఎన్నికల వేడి సైతం ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ 700 నుంచి 1000 గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తుతున్నది. రూ. 38,500 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ ప్రాజెక్టు ప్రజలకు శాశ్వత మంచినీటి పరిష్కారాన్ని చూపలేకపోయిందనే రాజకీయ వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుపై కూడా విజిలెన్స్ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. నివేదికను సైతం సర్కారుకు సంబంధిత శాఖ పంపింది. కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్ఎస్ సర్కారు భగీరథ సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో 2045 సంవత్సరం తాగునీటి అవసరాలరీత్యా నిర్మిస్తున్నట్టు పేర్కొన్నది. ఈ పథకం ప్రారంభం నుంచే అనేక బాలారిష్టాలను ఎదుర్కొంటున్నది. ఇంకా ఆ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల నేపథ్యంలో తాగునీటి ఎద్దడి ఎన్నికల ఎజెండాగా మారిపోయింది. ఇటీవల సూర్యాపేటలో జరిగిన ఎన్నికల సభలో కేసీఆర్ మాట్లాడుతూ ప్రజలకు మంచినీరు సైతం కాంగ్రెస్ సర్కారు అందించలేకపోతున్నదని విమర్శించిన సంగతి తెలిసిందే. ఇందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ కేసీఆర్ విమర్శలు అర్థరహితమని కొట్టిపారేశారు. భగీరథ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయనీ, అందుకే నీటిసరఫరాలో సమస్యలు వస్తున్నాయని చెప్పారు. అయినా



యుద్ధప్రాతిపదికన లోపాలను సవరిస్తున్నామని అన్నారు. కాగా బీఆర్ఎస్ పైపులైన్ల నిర్మాణం కోసం చేసిన డిజైన్లల్లో లోపాలు ఉన్నట్టు ఇటీవల కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన విషయం విదితమే. ఈ తరహా పరిస్థితి ఆదిలాబాద్ జిల్లా కెరిమెరి ప్రాంతంలో ఉత్పన్నమైనట్టు సమాచారం. వెంటనే రూ. 60 కోట్లు మంజూరు చేసి పైపులైన్ల నిర్మాణం జరిగిన లోపాలను సవరించే పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లు, అన్నారం, సుందిళ్లలో చోటుచేసుకున్న లోపాల మూలం గా అక్కడున్న నీటినంతా కిందకు వదిలేయాల్సి వచ్చింది. తద్వారా రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లపై ప్రభావం పడింది. దీంతో భూగర్భజలాలు అడుగంటాయి. తద్వారా తాగునీటి సమస్య తలెత్తుతున్నట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. అలాగే ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరుగుతున్నాయి. ఎండల వేడి ఇప్పటికే 39 డిగ్రీలకు చేరింది. ఆదిలాబాద్ ప్రాంతంలో ఇది మరింత అధికంగా 40 డిగ్రీలకుపైగా ఉన్నట్టు సమాచారం.

ఉపాధ్యాయ సంఘ నేతలపై అక్రమ కేసులను త్తేయాలి

- యూఎస్‌పీసీ, జాక్టో డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘ నేతలపై గత ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసును ఎత్తేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. పీఆర్సీ అమలు చేయాలనీ, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ 2020, డిసెంబర్ 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో యూఎస్‌పీసీ, జాక్టో ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించిన సందర్భంగా యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, టి లింగారెడ్డి, జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్‌పై పోలీసులు అక్రమంగా క్రిమినల్ కేసును నమోదు చేశారు. ఆ కేసును ఎత్తేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసుల ముందస్తు అనుమతితో శాంతియుతంగా ధర్నా జరిగినప్పటికీ అనుమతించిన సంఖ్యకు మించి ఉపాధ్యాయులు ఎక్కువ హాజరయ్యారనే అక్కసుతో నాయకులపై ఆనాటి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకున్నదని తెలిపారు. ప్రతినెలా రెండు రోజులు కోర్టు వాయిదాలకు తిరగాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. ఆ కేసును ఎత్తేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు యూఎస్‌పీసీ, జాక్టో పక్షాన వినతిపత్రాలను సమర్పించినా ఇంకా చర్యతీసుకోలేదని తెలిపారు. అక్రమంగా బనాయించిన ఆ కేసును వెంటనే ఎత్తేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమస్యలను పరిష్కరించండి

- మంత్రి దామోదరకు జూడాల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరింది. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ నాయకులు హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫిబ్రవరికి సంబంధించిన ఉపకారవేతనాన్ని వెంటనే విడుదల చేయడానికి మంత్రి హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా సమస్యలపై దామోదర రాజనర్సింహతో సమగ్రంగా చర్చించినట్టు చెప్పారు.

వంద శాతం సామాజిక తనిఖీలు పూర్తి

ఎస్ఎస్ఏఏటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అమలవుతున్న గ్రామపంచాయతీలలో వంద శాతం సామాజిక తనిఖీలు పూర్తి చేసినట్టు సామాజిక తనిఖీ సంస్థ (ఎస్ఎస్ఏఏటీ) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ సామాజిక తనిఖీ సంస్థ రాష్ట్రంలో 540 మండలాల అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో భాగంగా చేపట్టిన పనులను మొత్తం 12,769 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు జరిగాయని తెలిపారు. ఈ తనిఖీల్లో 2022-23 ఏడాదిలో చేపట్టిన అన్ని పనులను, గత ఏడాదిలో చివరలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో పూర్తిగా పరిశీలించినట్టు తెలిపింది. ఈ తనిఖీ ప్రక్రియలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో చేపట్టిన ఉపాధిహామీ పనుల్లో పాల్గొన్న కూలీలకు చెల్లించిన వేతనాలు, లబ్ది పొందిన ప్రతి జాబు కార్డు దారుని సామాజిక తనిఖీ బృందం ఇంటింటి సందర్శనలో భాగంగా స్వయంగా కలిసి పథకంద్వారా వారు పొందిన లబ్దిని తెలుసుకోవటంతో పాటు చేపట్టిన పనులను కూడా పరిశీలన చేసినట్టు తెలిపింది. ప్రతి మండలంలో ఇట్టి ప్రక్రియకు కనీసం 10 నుంచి 15 రోజుల పాటు కూలీలు, ప్రజలందరి సహకారంతో గ్రామ సభల్లో సామాజిక తనిఖీ నివేదికతో పాటు అవగాహన కల్పించి ఆ పై మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహించి పూర్తి చేసినట్టు పేర్కొన్నది. కోవిడ్-19 తరువాత ఎదురైన వివిధ రకాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సామాజిక తనిఖీ ప్రక్రియకు ఆటంకం లేకుండా అమలు సంస్థలైన గ్రామపంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు ఇతర అనుబంధ సంస్థల సహకారంతో వంద శాతం గ్రామాల్లో సామాజిక తనిఖి ప్రక్రియను పూర్తి చేసినట్టు తెలిపింది.

తరతరాలకు స్ఫూర్తి సర్వాయి పాపన్న

- బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయదేవి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తరతరాలకు స్ఫూర్తి సర్వాయి పాపన్న అని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయదేవి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమభవన్‌లో పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజల నుంచి నాయకుడిగా ఎదిగిన సర్వాయి పాపన్న చరిత్ర ఎంతో గొప్పదని ఆమె కొనియాడారు. తెలంగాణ నాయకుడైన పాపన్న చరిత్ర దేశవిదేశాల్లో అక్షరీకరించారన్నారు. విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో సర్దార్ పాపన్న శాశ్వత శిలావిగ్రహం ఏర్పాటు చేయడం ఆయన ప్రజల కోసం చేసిన పోరాటానికి నిదర్శనమని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి బి. సైదులు, ఎంబీసీ సీఇవో అలోక్ కుమార్ , బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు బీజేపీ ఆధ్వర్యంలో ఐటీ ఉద్యోగుల కృషి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ మహానగరంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ సంస్థ (ఎఫ్ఐటీఈ) కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారంనాడిక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు.

నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోని ఐటీ కంపెనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, నివాస సముదాయాల్లోని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర శర్మ, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు చుట్టారి వినోద్‌కుమార్, నాయకులు బాతూరి శ్రీరామ్, అవినీకాంత్ పాండే, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది పొడుగునా 'ఎన్నికల కోడ్'

- అభివృద్ధి, సంక్షేమంపై ప్రభావం
- ఇప్పటికే రాజ్యసభ పూర్తి
- లోక్‌సభకు పోటాపోటీ
- ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలకు కూడా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఈ సంవత్సరం అత్యధిక కాలం కొనసాగనుంది. పలు రకాల ఎన్నికలే ఇందుకు దోహదం చేస్తున్నాయి. లోక్‌సభ, రాజ్యసభ, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీపీ, జెడ్పీటీసీలకు ఈ ఏడాదిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం విదితమే. కాంగ్రెస్ రెండు, బీఆర్ఎస్ ఒక స్థానాన్ని ఎమ్మెల్యేల కోటాలో గెలుచుకున్న సంగతి తెలిసిందే. సంతోష్‌కుమార్, వి.రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్ స్థానంలో రవిచంద్ర తిరిగి ఎన్నిక కాగా, కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ కొత్తగా ఎన్నికయ్యారు. అలాగే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎన్నిక సైతం జరిగింది. ఫలితం ఇంకా ప్రకటించలేదు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మే 13న జరగనుంది. ఆ తర్వాత ఈ స్థానం ఫలితాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది. అక్కడా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. దీనిపై కూడా ఎన్నికల కోడ్ ప్రభావం పడింది. ఈనేపథ్యంలో 2024 సంవత్సరంలో ఎన్నికల కోడ్ అత్యధిక కాలం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దాదాపు ఆరు నెలలకుపైగానే ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుందని రాష్ట్ర ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఇదిలావుండగా మే 13న పార్లమెంటు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోడ్ జూన్ ఆరు వరకు అమల్లో ఉండనుంది. అలాగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్న సంగతీ తెలిసిందే. అక్కడ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా చేసి జనగామ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో అక్కడ ఉప ఎన్నిక అవసరమైంది. ఎమ్మెల్యేల కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు చేపట్టారు. ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ ఎన్నికయ్యారు. హైకోర్టులో కేసు పడటంతో ఆ ఎన్నికల ఫలితాలను ఇంకా ప్రకటించలేదు. ఇకపోతే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సైతం కీలకం కానుంది. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు(జెడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపీటీసీ)కు జూన్ ఆరుతో పదవీకాలం ముగియనుంది. వాటికీ ఎన్నికలు చేపట్టాలి. ఇప్పటికే ఫిబ్రవరిలో పదవీకాలం ముగిసిన సర్పంచుల స్థానాల్లో ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి వచ్చిన విషయం విదితమే. 2019, జనవరిలో పంచాయతీలకు, 2019 మే లో జిల్లా పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. 2018లో తొలిసారిగా ఏర్పాటైన 4000 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించిన విషయం విదితమే.మొత్తంగా 12,751 పంచాయతీలు, 538 జెడ్పీటీసీలు, 5817 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించాలి. ఈమేరకు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ఈఎన్నికల నిర్వహణ కోసం సన్నాహాలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు వీటి నిర్వహణ కోసం శిక్షణ కార్యక్రమాలు సైతం ఇప్పటికే ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్న తరుణంలో రాజకీయపార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈనెల 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సంగతి తెలిసిందే. వరుస ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎన్నికల కోడ్ ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

సాగు, తాగునీటిపై ముఖాముఖి చర్చకు రావాలి

- పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాగు, తాగునీటిపై కాంగ్రెస్ నేతలు ముఖాముఖి చర్చకు రావాలని బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య సవాల్ చేశారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పర్యటనకు వెళ్లొచ్చేలోపు గాయత్రి పంప్ హౌజ్ నుంచి నీళ్లను వదిలారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో 48 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ కేసీఆర్ సింహం లెక్కన కదిలారరని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారం శాశ్వతంకాదనీ, ఆరు నెలల్లో పరిస్థితి అటు, ఇటు కావచ్చని తెలిపారు. రేవంత్‌కు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో అప్పటి డీజీపీ మహేందర్ రెడ్డి, హోమ్ సెక్రెటరీని విచారణ చేయాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి.. తాటాకు చప్పుడుకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ప్రభుత్వానిదా? లేక ప్రయివేటుదా? తేల్చాలని డిమాండ్ చేశారు. మాజీ డీజీపీలను ఎందుకు విచారించడం లేదని కిషోర్ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ మూడు సార్లు వరసగా ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని అనుకున్నా... వంద రోజుల్లోనే కాంగ్రెస్ ఫెయిల్యూర్ ప్రభుత్వంగా నిలిచిందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో యాసంగి సీజన్‌లో 20 లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.